
16వ పేజీలో...

## భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి చర్యలు

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

కూసుమంచి మండలంలో ఇంటిగ్రేటెడ్!!

భూ భారతి పోర్టల్ అమలు

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

శుక్రవారం 03, ఏప్రిల్ 2026 16 పేజీలు



# ఇరిగేషన్‌లో.. ఇసుక మాఫియా!

ఇంజనీర్లే బరితెగించి ఎస్టిమేట్లు

ఇలాంటివారిని "దొంగలని" వర్గీకరించిన చట్టం

అనుమతుల్లేని వాగుల్నుంచి అధికారిక లీడ్‌లు

కేంద్రపర్యావరణ నిబంధనలకు ఉప్పుపాతర

యదేచ్ఛగా చెలరేగిపోతున్న ఇంజనీరింగ్ విభాగం

పంచాయతీరాజ్..ఆర్అండ్‌బి లదీ ఇదే దారి

ఐపిసిసెక్షన్ 378 ద్వారా వీళ్ళని ప్రాసిక్యూట్ చేసేవీలుంది

ఎన్విరాన్‌మెంట్ క్లియరెన్స్ అంటే ఏంటో తెలుసా

ప్రభుత్వ నిర్మాణాలైనా అప్రూవ్డ్ రీచ్ అనివార్యం

సుప్రీం తీర్పులను గౌరవించాల్సిందే కదా

ఎన్‌జిటిలో ఫిర్యాదుకు రంగం సిద్ధం

2వ పేజీలో...

**అశ్వారావుపేట/ప్రభాతవార్త :** ఇరిగేషన్ ఇంజనీర్లు ఘోర తప్పిదాలు చేస్తున్నారు. మారుమూల ప్రాంతాల్లో మంజూరైన అనేక సివిల్ వర్కుల ఎస్టిమేషన్లలో యదేచ్ఛగా కేంద్ర పర్యావరణ అటవీ నిబంధనలను ఉల్లంఘిచడం ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నది. ఇంజనీరింగ్ చదివి ప్రభుత్వ సర్వీసుల్లో సుదీర్ఘ అనుభవమున్నవారు ఇంతిలా తెగిస్తారా..అనే సందేహాలు సహజంగా అందరికీ కలగొచ్చుగానీ.., సూర్యుడు తూర్పునే ఉదయిస్తాడనేది ఎంత నిజమో..ఇదీ అంతే. ఉదాహరణకు అశ్వారావుపేట మండలంలోని రూ.2కోట్ల చెక్‌డ్యాం పనుల కోసం వీళ్లు తయారుచేసిన ఓ "ఎస్టిమేట్ కాపి" ప్రభాతవార్త చేతిలో ఉన్నది.

అందులో "డిస్క్రిప్షన్ ఆఫ్ మెటీరియల్" సీరియల్ నెంబర్1 లోనే ఇసుకకి సంబంధించిన లీడ్ ని ఇదే మండలంలోని ఒక "వాగు" పేరుతో అప్రూవ్ చేశారు. ఇదెంత నేరమో ఆ ఇంజనీర్లకు తెలుసో లేదో లేక తెలిస్తే మాత్రం తమను ఎవరు ఏం చేస్తారులే అనుకున్నారో గానీ., కేవలం ఈ ఒక్క ఆధారంతో ఇందుకు బాధ్యులైనవారిని ఉన్నఫళాన ప్రాసిక్యూట్ చేసేలా కఠిన చట్టాలు రూపొందించబడ్డాయి. అవేంటో చర్చిద్దాం.

**ప్రభుత్వ పథకాలకైనా అక్రమ ఇసుక వాడరాదు**

ప్రభుత్వ ఇంజనీరింగ్ శాఖలు అవేవైనా సరే.., ప్రజాహిత సివిల్ పనులకు సయితం అక్రమంగా



# జిల్లాలో విజయవంతంగా గ్రామ, వార్డు సభల నిర్వహణ

2వ పేజీలో...

జిల్లాలో 571 గ్రామ పంచాయతీల్లో గ్రామ సభలు

జిల్లాలోని ఒక మున్సిపల్ కార్పొరేషన్, (5) మున్సిపాలిటీల్లో కలిపి 177 వార్డుల్లో సభల నిర్వహణ

ప్రభుత్వం నిర్దేశించిన అజెండా అంశాలు అమలు

ప్రజల భాగస్వామ్యంతో పారదర్శకంగా నిర్వహించిన గ్రామ సభలు

**ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త**

జిల్లా వ్యాప్తంగా 571 గ్రామ పంచాయతీల్లో గ్రామసభలు, 177 మునిసిపల్ వార్డుల్లో వార్డ్ సభలు విజయవంతంగా జరిగాయి. జిల్లాలో మొత్తం 571 గ్రామ పంచాయతీల్లో గ్రామ సభలు నిర్వహించగా, పట్టణ ప్రాంతాల్లో ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్‌లో 60, వైరా మున్సిపాలిటీలో 20, కల్లూరులో 20, మధిరలో 22, సత్తుపల్లిలో 23, ఏదులాపురం మున్సిపాలిటీలో 32 వార్డుల్లో సభలు సజావుగా నిర్వహించారు. ప్రభుత్వం నిర్దేశించిన విధంగా సభలను రాష్ట్ర గీతంతో ప్రారంభించి, ముఖ్యమంత్రి వీడియో సందేశం ప్రదర్శన, వివిధ శాఖల పురోగతి వివరాలను ప్రజలకు తెలియజేయడం జరిగింది. అలాగే, ప్రభుత్వ పథకాల క్రింద లబ్ధిదారుల

మండుతున్న ఎండలు..

# పెరుగుతున్న డీహైడ్రేషన్



2వ పేజీలో...

డైయేరియా,ఫంగస్ ఇన్ఫెక్షన్లతో పిల్లలు జాగ్రత్త...

ప్రిక్లీ హిట్ ఎలా నివారించాలి...

ప్రముఖ చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ కూరపాటి

**ఖమ్మం వైద్య విభాగం,(ప్రభాతవార్త)**

తెలంగాణ రాష్ట్రంలో రోజురోజుకు పెరుగుతున్న ఎండ తీవ్రతతో చిన్న పిల్లల నుండి పెద్దల వరకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఉదయం 8 గంటల నుండి భానుడి భగభగతో ఇంట్లో నుండి బయటకు

# నిండు ప్రాణంకు ఖరీదు..!!

విద్యుత్ శాఖ నిర్లక్ష్యం.. ఒకరి బలి

రోడ్డు మీద పడ్డ కార్మికుడి కుటుంబం

విద్యుత్ శాఖ, కాంట్రాక్టర్ పై చర్యలు ఉండేనా..?

రాజీ చేసేందుకు రంగంలోకి దిగిన పలువురు

**ఇల్లందు, ఏప్రిల్2, ప్రభాతవార్త**

మానవత్వం మంట కలిసిపోతుంది.. ప్రాణంకు ఖరీదు కట్టేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది..




2వ పేజీలో...

# ఇరిగేషన్‌లో "ఇసుక మాఫియా" !!

## మొదటి పేజీ తరువాయి..

సమీకరించబడే ఇసుకని వాడరాదని.,మైనింగ్ మినరల్ డెవలప్‌మెంట్ అండ్ రెగ్యులేషన్(ఎంఎండిఆర్) ఏక్ట్ 1957 లో స్పష్టం చేయడం జరిగింది. ఈ చట్టంలోని సెక్షన్ 21 కింద ఐపిసి సెక్షన్ : 378 ద్వారా ఇలాంటి పనులకు తెగబడిన వారిపై క్రిమినల్ కేసులు పెట్టి ప్రాసిక్యూట్ చేయాలని ప్రొవిజన్ ఇచ్చారు. అనుమతి లేని ఇసుక రీచ్‌నుంచి శాండ్ సేకరించి వినియోగిస్తే అలాటి వారిని "దొంగలని" నిర్దేశిస్తూ ఇది ఖచ్చితంగా "థెఫ్ట్" కిందకే వస్తుందని చాలా స్పష్టంగా హెచ్చరించారు. స్టేట్‌ఎన్విరాన్‌మెంట్ ఇంపాక్ట్ ఎసెస్‌మెంట్ అథారిటీ (ఎస్‌ఈఐఏఏ) పర్యవేక్షణలో డిస్ట్రిక్ట్ ఎన్విరాన్‌మెంట్ ఇంపాక్ట్ ఎసెస్‌మెంట్ అథారిటీ (డిఐఏఏ) లు ఆయా జిల్లాల్లో అధికారిక ఇసుకరీచ్‌ల ఎంపిక ప్రక్రియని చేపడతాయి. దీనికోసం "ఫైనల్ డిస్ట్రిక్ట్ సర్వే రిపోర్ట్(డిఎస్ఆర్)" ప్రామాణికంగా నిలబడుతుంది. అంటే ఆయా ప్రాంతాల్లో ఎక్కడెక్కడ పర్యావరణానికి విఘాతం కలుగని ఇసుక తవ్వకాలకు వీలుందో.,అక్కడ ఎంత క్వాంటిటీ అందుబాటులో ఉన్నదో.,ఎంతకాలం ఇసుక సేకరణ చేయవచ్చో..,ఈ కీలక అంశాలను శాస్త్రీయ అధ్యయనం ద్వారా రూపొందించి.,అధికారిక రీచ్‌లకు జిల్లా కలెక్టర్ ఉత్తర్వులిస్తారు. అదిగో.,ఆ చోటునుంచి మాత్రమే ప్రభుత్వ సివిల్ పనులకు సయితం ఇసుకని తెచ్చుకోవాలి తప్పా..,అశ్వారావుపేట ఇరిగేషన్ వారు తమ ఎస్టిమేషన్లో రాసేసుకున్నట్లు ఎట్టిపరిస్థితుల్లోనూ వీలు లేదు.

### సుప్రీంకోర్టు తీర్పుల్లో ఏముంది ?


ఇలాంటి అనధికారిక ఇసుక సేకరణ..వినియోగం వంటి వ్యవహారాల్లో భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్ట్ గతంలో అనేక తీర్పులిచ్చింది. ఉదాహరణకు చూస్తే "2025 ఐఎన్ఎస్‌సి 650/2025ఎస్‌డబ్ల్యు ఎల్ఆర్ 5(2)96)" కేసులో గౌరవ జస్టిస్ పిఎస్ నరసింహన్, జస్టిస్ జె మనోజ్‌మిశ్రా ల ద్విసభ్య ధర్మాసనం.,08.05.2025 తేదీన చక్కని తీర్పు ఇచ్చింది. శాస్త్రీయ అధ్యయనం ద్వారా కేటాయింపబడని ఇసుక తవ్వకాల వల్ల ఓ నియంత్రణలేక.,భూపైపొరలు ధ్వంసం కాబడి పెకిసుదనం తేలి(ప్రాగిలిటీస్) ఉపరితల విధ్వంసమే కాకుండా ఎకోసెన్సిటివిటీ దెబ్బతింటుందని అందువల్ల అనధికారిక ఇసుక తవ్వకాలను ఎట్టిపరిస్థితుల్లోనూ అనుమతించరాదని షరతు విధించారు. డిఎస్ఆర్ విభాగాలు విధిగా ప్రతీ ఐదేళ్ళకోసారి శాస్త్రీయ అధ్యయనం ద్వారా నిబద్ధతతో "శాండ్ ఫీజిబిలిటీ రిపోర్ట్" లను సంబంధిత అధికారులకు నివేదిస్తూ..,క్రమ పద్ధతిలో చట్టాల పరిధిలో ఇసుక రీచ్ లకు అనుమతులివ్వాల్సిందేనని ఈ తీర్పులో స్పష్టం చేయడం గమనార్హం. బజిలీలిసాలాల్ హోల్డర్స్ వెల్ఫేర్ సొసైటీ వర్సెస్ స్టేటాఫ్ రాజస్థాన్ పేరిటగల మరో కేసులోనూ అత్యున్నత న్యాయస్థానం మరిన్ని విశేషాలను జోడించింది. ఎవరైనా అక్రమ ఇసుక తవ్వకాలకు బాధ్యులని రుజువైతే ఆ వ్యక్తికి రూ.5లక్షల జరిమానా విధించమని ఆదేశించడం కొసమెరుపు. అబ్బో ఇలాంటి తీర్పులు కోకొల్లలు. చెప్పుకుంటూ పోతే తెల్లారుతుంది.

### పంచాయతీరాజ్..ఆర్అండ్‌బి లదీ ఇదేదారి

ముఖ్యంగా పంచాయతీరాజ్ ఆధ్వర్యంలో కోటానుకోట్ల విలువైన సిమెంట్ రోడ్లు వేస్తున్నారు. ఇన్ని వేల టన్నుల ఇసుక వీళ్ళకి ఎక్కడినుంచి వస్తున్నదని అడిగితే గుడ్లుతేలేస్తారు. మొత్తం చుట్టుపక్కల వాగుల్లోంచే. ఈ పనులకు సంబంధించి ఇంజనీర్లు తయారుచేసే ఎంబి ల్లో వీటివివరాలు ఇంచక్కా దొరికిపోతాయి. ఎందుకంటే.,అధికారిక రీచ్ ల నుంచి ఇసుకని తెచ్చిఉంటే పక్కాగా బిల్లులుంటాయి. లేదా ముందు జాగ్రత్తకోసం నకిలీవి తెచ్చినా ఆశ్చర్యపోవక్కర్లేదు. ఏదిఏమైనా వీళ్ళు ఎలాంటి సర్దుబాట్లు చేసుకున్నా.,కేంద్ర పర్యావరణ అటవీ నిబంధనలకైతే పోటు పొడిచినట్లే. ఇదేవిధంగా ఆర్అండ్‌బి. వీరైతే కొన్ని పనులకు రిజర్వ్‌ఫారెస్ట్ ఇసుకనే వాడేశారు. ఉదాహరణకు పూసుగుంట దారిలో జరిగిన కాంక్రీట్ వర్కులకు ఇసుకని ఎక్కడినుంచి తెచ్చారని వీళ్ళని అడిగితే.,రికార్డుల్లో ఏరాశారో తెలియదు గానీ సమాధానం చెప్పడానికి ఖచ్చితంగా వెదుక్కోవాలి. ఈ వ్యవహారంమీద పర్యావరణ ప్రేమికులు కొందరు నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ చెన్నయ్ బెంచ్ మీద ఫిర్యాదు చేసేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నారు. తొలుత ఇరిగేషన్ వారి రూ.2కోట్ల ఎస్టిమేషన్లో పొందుపరచిన వాగు ఇసుక లీడ్ మీదనే పోరాటానికి తొలి అడుగు పడబోతున్నట్లు తెలుస్తున్నది.

# నిండు ప్రాణంకు ఖరీదు..!!

## మొదటి పేజీ తరువాయి..




నిండు ప్రాణం పోయి నిండు ప్రాణం పోయి కుటుంబం రోడ్డున పడితే వట్టించుకునే నాథుడే లేడు.. విద్యుత్ శాఖ నిర్లక్ష్యంతో ఓ కాంట్రాక్టు కార్మికుడు బుధవారం తనువు చాలించిన విషయం తెలిసిందే. ఇల్లెందు పట్టణంలోని ప్రధాన రహదారి పక్కనే విద్యుత్ శాఖ లైన్లను సరి చేసే క్రమంలో ఆ పనికి మండలంలోని మర్రిగూడెం గ్రామానికి చెందిన ఉదయ్ అని కాంటాక్ట్ కార్మికుడు కాంట్రాక్టర్ ఆదేశాలతో పనిచేస్తున్నాడు. పనిచేస్తున్న క్రమంలో విద్యుత్ అధికారులు విద్యుత్ సరఫరాను నిలిపివేసి అనంతరం పనులు చేయాల్సి ఉంటుంది. కానీ అభం శుభం తెలియని కాంట్రాక్ట్ కార్మికుడు ఉదయ్ విద్యుత్ సరఫరా లేదని తెలుసుకొని స్తంభం ఎక్కి వైర్లను సర్దుబాటు చేస్తున్న క్రమంలో ఒక్కసారిగా విద్యుత్ షాక్ తో కిందపడి నెత్తురు కక్కుకొని మృతి చెందాడు. దీంతో ఒక్కసారిగా ఉలిక్కిపడ్డ విద్యుత్ అధికారులు సిబ్బంది సంబంధిత కాంట్రాక్టర్ సంఘటన స్థలానికి చేరుకున్నారు. తప్పు విద్యుత్ శాఖ ది అయినప్పటికీ దానిని కప్పిపుచ్చుకునే ప్రయత్నాలు సాగుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. సదరు మృతుడు ఉదయ్ కుటుంబం ఈ విషాద విషయాలను తెలుసుకుని నిస్సహాయత స్థితిలోకి వెళ్లారు. సంఘటనకు సంబంధించి విద్యుత్ శాఖ అధికారులు సదర్ కాంట్రాక్టర్ విషయం బయటకు పొక్కకుండా అనేక ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. అంతేకాదు ఈ విషయం పై బాడీని పోస్టుమార్టం సైతం చేయకుండా గురువారం సాయంత్రం వరకు నిలుపుదల చేసినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

### మృతుడి కుటుంబానికి న్యాయం జరిగేనా..?

విద్యుత్ శాఖ నిర్లక్ష్యంతో మృతి చెందిన ఉదయ్ కుటుంబానికి న్యాయం చేయాలని ప్రతి ఒక్కరు డిమాండ్ చేస్తున్నారు. రాజకీయ పార్టీల తో పాటు కార్మిక సంఘాలు సైతం మృతుడు ఉదయ కుటుంబానికి అండగా ఉండి విద్యుత్ శాఖ నుంచి నష్టపరిహారం తో పాటు సదరు కాంట్రాక్టర్ నుంచి సైతం ఆర్థిక సహాయం అందేలా చూడాలని డిమాండ్లు వ్యక్తం అవుతున్నాయి. అంతేకాకుండా ఉదయ్ కుటుంబ సభ్యులకు ఒకరికి విద్యుత్ శాఖలో ఉద్యోగం కల్పించాలని కుటుంబాన్ని ఆదుకోవాలని కోరుతున్నారు. విద్యుత్ శాఖ ఈ విషయంపై స్పందించాలని సంబంధిత అధికారులు మాట్లాడాలని డిమాండ్ చేస్తున్నారు.

# జిల్లాలో విజయవంతంగా గ్రామ, వార్డు సభల నిర్వహణ

## మొదటి పేజీ తరువాయి..

పేర్లను చదివి వినిపించడం, వారి అభిప్రాయాలను స్వీకరించడం, ప్రజా ప్రతినిధుల సందేశాలు వినిపించడం వంటి అన్ని అజెండా అంశాలను క్రమబద్ధంగా అమలు చేయడం జరిగింది.జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన గ్రామ, వార్డు సభల్లో ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. మొత్తం 5,201 మంది ప్రజా ప్రతినిధులు, 4,585 మంది అధికారులు, 62,943 మంది ఇతరులు పాల్గొనగా, మొత్తం 72,814 మంది సభలకు హాజరైనారు.సత్తుపల్లి నియోజక వర్గ ఎమ్మెల్యే మట్టా రాగమయి సత్తుపల్లి మున్సిపాలిటీ 2వ, 3వ వార్డుల్లో నిర్వహించిన వార్డు సభల్లో పాల్గొన్నారు. అలాగే తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు ముదిగొండ మండలం వెంకటాపురం గ్రామ పంచాయతీ లో నిర్వహించిన గ్రామసభలో పాల్గొన్నారు.గ్రామ, వార్డు సభలు ప్రజలు, ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యంతో పారదర్శకంగా నిర్వహించ బడినట్లు, ప్రజల నుండి మంచి స్పందన లభించిందని, గ్రామస్థుల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకునే దిశగా ఈ సభలు సమర్థ వేదికగా నిలుస్తాయని పలువురు నాయకులు పేర్కొన్నారు.

# మండుతున్న ఎండలు.. పెరుగుతున్న డీహైడ్రేషన్

## మొదటి పేజీ తరువాయి..



వెళ్లేందుకు యువకులు వృద్ధులు చిన్న పిల్లలు జంకుతున్నారు. తీవ్రమైన ఎండలతో కుటుంబ సభ్యులతో ఎక్కడికైనా వెళ్లేందుకు నిరాకరిస్తున్నారు. ముఖ్యంగా ఎండ తీవ్రతతో చిన్న పిల్లలు వృద్ధుల్లో డిహైడ్రేషన్ కి లోనై గ్లూకోజ్ శాతం రక్తంలో తగ్గి ఆస్వస్థతకు గురవుతున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏప్రిల్ మే నెలలో ఎండ తీవ్రత పై వాతావరణ శాఖ ఇచ్చిన సమాచారం మేరకు వైద్య ఆరోగ్య శాఖకు పలు సూచనలను సూచించారు. పట్టణాలతోపాటు గ్రామీణ ప్రాంతాల్లో సైతం వేసవి తీవ్రతకు చిన్నపిల్లలు పై ఆరోగ్యపరంగా దృష్టి సారించేందుకు ప్రత్యేక క్యాంపులను ఏర్పాటు చేసే విధంగా ప్రభుత్వ అధికారులకు ఆదేశాలను జారిచేశారు.పెరుగుతున్న ఎండలు ముఖ్యంగా చిన్న పిల్లలపై ప్రభావం ఎక్కువగా కనబడుతుంది. ఇక వేసవిలో చిన్న పిల్లలకు ఆరోగ్య సమస్యలు, డీహైడ్రేషన్, డైయేరియా, ఫంగస్ ఇన్ఫెక్షన్లు, ప్రిక్లీ హీట్ వాటిని ఎలా నివారించుకోవాలో ప్రముఖ చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్ తో ప్రభాతవార్త ఇంటర్వ్యూ.1. డిహైడ్రేషన్ అంటే ఏమిటి? పిల్లలలో డీహైడ్రేషన్ అనేది వేసవి ఆరోగ్య సమస్య, సాధారణంగా వారు నీరు తాగడం మర్చిపోతారు! వారు మామూలు కంటే ఎక్కువగా తాగుతున్నట్లు కనిపిస్తారు, కాని వేడి వాతావరణంలో వారి శరీరానికి అవసరమైన దానికంటే ఇది తక్కువగా ఉంటుంది. వారు క్రమం తప్పకుండా ఆరుబయట ఆడితే ప్రమాదం పెరుగుతుంది.

### డిహైడ్రేషన్ సంకేతాలు:?

తీవ్రమైన దాహం, అలసట మరియు చాలా తక్కువ మూత్రవిసర్జన ఉన్నాయి. అటువంటి పరిస్థితులలో, వారికి నీరు, ఓరాల్ రీహైడ్రేషన్ ద్రావణం లేదా కొబ్బరి నీళ్లు ఇవ్వండి ఇవి చెమట ద్వారా కోల్పోయిన ఖనిజాలు మరియు లవణాలను పునరుద్ధరించడానికి సహాయపడతాయి.

### 2.హీట్ స్ట్రోక్ ఎలా వస్తుంది..?

హీట్ స్ట్రోకులు సన్ బర్న్స్ యొక్క తదుపరి స్థాయి,చాలా తీవ్రమైనవి.ఇది ఒక క్లిష్టమైన పరిస్థితి, వెంటనే వైద్యుడిని సంప్రదించాలి.మీ పిల్లలు ఎక్కువసేపు మండుతున్న ఎండలో ఆరుబయట ఉంటే అది సాధ్యమే. హీట్ స్ట్రోక్ లేదా సన్ స్ట్రోక్ .. లక్షణాలు: అధిక ఉష్ణోగ్రత, మైకము, ఆయాసం మరియు పెరిగిన హృదయ స్పందన రేటు .వేసవి కాలంలో తెల్లవారుజాము మరియు సాయంత్రం గంటల వరకు బహిరంగ క్రీడలను పరిమితం చేయడం మంచిది.3.ఫంగల్ ఇన్ఫెక్షన్ ఎలా నివారించాలి? భారతీయ వేసవికాలం అధిక తేమతో ప్రసిద్ధి చెందింది,కాబట్టి చెమట ఎక్కువ.దురదృష్టవశాత్తు, ఫంగల్ ఇన్ఫెక్షన్లకు ఇది సరైన వాతా వరణం.సాధారణ మచ్చలు అండర్ ఆర్మ్స్,గజ్జ, కాలి మధ్య మరియు శరీర మడతలలో ఎక్కువ గాలి లభించవు.ఇది సాధారణంగా దురద మరియు ఎరుపుగా కనిపిస్తుంది. మంచి పరిశుభ్రత పాటించడం మరియు శుభ్రమైన, పొడి బట్టలు అన్ని వేళలా ధరించడం చాలా ముఖ్యం. ఆరుబయట ఆడిన తర్వాత లేదా ఈత కొట్టిన తర్వాత ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. పిల్లలతో అనుసరించడానికి కొన్ని ఉపయోగకరమైన చిట్కాలు ఆడిన తర్వాత ఎప్పుడూ చేతులు, కాళ్లు కడుక్కోవాలి. ఒక రోజులో చెమట తడిసిన బట్టలను తరచుగా మార్చండి. చొక్కాలు, బూట్లు మొదలైన దుస్తులు పంచుకోవడానికి పిల్లలను అనుమతించవద్దు. పిల్లలను విచ్చలవిడి జంతువులకు దూరంగా ఉంచండి.

4.ప్రిక్లీ హీట్ ప్రిక్లీ హీట్ అనేది భారతదేశంలో పిల్లలకు అత్యంత సాధారణ వేసవి ఆరోగ్య సమస్యలలో ఒకటి మరియు అధిక చెమట కారణంగా ఇది సంభవిస్తుంది, ఇది చెమట గ్రంథులను అడ్డుకుంటుంది. చిన్నపిల్లలు ముఖ్యంగా అభివృద్ధి చెందని చెమట గ్రంథుల కారణంగా మురికి వేడికి గురవుతారు. ఇది సాధారణంగా వెనుక, ఉదరం లేదా చేతులు వంటి శరీర ఉపరితలంపై చిన్న పెరిగిన మచ్చలుగా కనిపిస్తుంది. ఇది దురద మరియు కొన్ని సందర్భాల్లో, తేలికపాటి ఎరుపు కొనసాగుతుంది. తీవ్రంగా లేనప్పటికీ, ఇది చాలా అసౌకర్యంగా ఉంటుంది మరియు పిల్లల సురక్షితమైన ప్రిక్లీ హీట్ పౌడర్ వాడకం ఉపశమనం ఇస్తుంది. పిల్లలను చల్లని వాతావరణంలో ఉంచడం ద్వారా దీన్ని నిరోధించడం మంచిది.5. పిల్లలలో ప్రిక్లీ వేడిని ఎలా నివారించాలి? పిల్లవాడిని మృదువైన తేలికపాటి కాటన్ దుస్తులలో ధరించండి. మీ బిడ్డకు మురికి వేడి ఉంటే, అతన్ని గోరువెచ్చని నీటిలో కడగాలి. అలాగే అతను బాగా హైడ్రేట్ అయ్యేలా చూసుకోండి. 6. డయేరియా ఎలా నివారించాలి..? ఆహారం లేదా నీటి వలన కలిగే వ్యాధుల కారణంగా వేసవిలో అతిసారం కనిపిస్తుంది. పెద్ద పిల్లలకు చాలా తీవ్రమైనది కానప్పటికీ, ఇది శిశువులకు ప్రాణహాని.వేసవి అంటే నీటి కొరత, అంటే మీరు బయటి నుండి తినే ఆహారాన్ని కడగని ప్లేట్స్ పై వడ్డించవచ్చు. అపరిశుభ్రమైన నీటితో తయారయ్యే రసాలను త్రాగడం ప్రమాదకరం.వేసవికాలంలో పిల్లల ఆహారం మీద కఠినంగా ఉండండి మరియు వీలైనంతవరకు ఇంటి ఆహారం తినడానికి ప్రయత్నించండి. వేడి, ఉడికించిన ఆహారం మరియు బాటిల్ వాటర్ అలవాటు చేసుకోవాలి. సమస్య తీవ్రంతరం కాకముందే వైద్యుని సంప్రదించడం మంచిది.

# సైబర్ క్రైమ్ కేసులో పోలీసులకు చిక్కిన ముగ్గురు రిమాండ్...

### రూ549 కోట్ల సైబర్ క్రైమ్ లో వెలుగు చూస్తున్న నిజాలు..

### ఏసిపి వసుంధర యాదవ్ ఐపిఎస్...

*సత్తుపల్లి ఏప్రిల్ 2 ప్రభాత వార్త*

సత్తుపల్లి చుట్టుపక్కల ప్రాంతాలకు చెందిన కొందరు యువ విద్యావేత్తలు ఈజీగా డబ్బు సంపాదించాలని ఓ ముఠాగా ఏర్పడి అంతర్జాతీయ సైబర్ క్రైమ్ నేరస్తులతో చేతులు కలిపి పల్లె ,పట్టణ, వాసుల నుండి కోట్లాది రూపాయలు కొల్లగొట్టి తమ ఖాతాల్లోబ్యాంకుల్లోకి మార్పిడి చేసి దాదాపు 549 కోట్ల రూపాయలు ఆర్థిక నేరాలకు పాల్పడిన సంఘటన ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేకెత్తించింది. ఈ కేసు విషయంలో సత్తుపల్లి చుట్టుపక్కల ప్రాంతాలకు చెందిన ఓ వ్యక్తి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఈ సైబర్ క్రైమ్ పోలీసుల విచారణలో వెలుగు చూసింది. గత నెల 24వ తారీఖున కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్ ఆధ్వర్యంలో పోలీసులు దమ్మపేట మండలం ముష్టి బండ గ్రామానికి చెందిన అడప రామ్ వెంకటచరణ్ చౌదరి అదుపులోకి తీసుకొని విచారించగా ఉడతనేని వికాస్ చౌదరి అతని భార్య బొప్పన నాగ ప్రియ లు 2020 నుండి హైదరాబాదులో కేంద్రంగా ఏర్పాటు చేసుకొని విదేశాల్లోనే కొంతమంది వ్యక్తులతో సంబంధాలు ఏర్పాటు చేసుకొని ఆన్లైన్ బెట్టింగులు, కాల్ సెంటర్లో ఏర్పాటు చేసుకొని మన దేశంలో పౌరులకు ఫోన్లు చేసి అధిక లాభాలు వస్తాయని మోసపూరితమైన మాటలు చెప్పి క్యూఆర్ కోడ్ ద్వారాకోట్లాది రూపాయలు కా చేశారని చరణ్ చౌదరి ద్వారా విచారణలో పోలీసులకు తెలిసింది. ఈ కేసు విషయంలో వీరికి బ్యాంక్ అధికారులు సైతం సహకరించి అకౌంట్లు ఓపెన్ చేశారని, ఆనాడు 22 మంది మీద కేసులు నమోదు కాగా తొలుత 12 మంది, తర్వాత ఆరుగురు, మరలా గురువారం మరో ముగ్గురిని కల్లూరు ఏసిపి వసుంధర యాదవ్అరెస్టు చేసినట్లు సీఐ తుమ్మలపల్లి శ్రీహరి పత్రికలకు తెలిపారు. సైబర్ క్రైమ్ లో ప్రధాన నిందితులైన ఉడతనేని వికాస్ చౌదరి, అతని భార్య బొప్పన నాగ ప్రియకు చంద్రుగొండ సి ఎస్ బి బ్యాంకు మేనేజర్ అఖిల్ అబ్దుల్ కు సహకరించి ఆ బ్యాంకులో ఉద్యోగాలు చేసిన ఓర్సు కృప, బెండలపాడు గ్రామం, మంద శ్రీహరిబాబు బయ్యనగూడెం, జుంజునూరి రాధాకృష్ణ మద్దుకూరు చెందిన వారిని అరెస్టు చేసి రిమాండ్కు పంపినట్లు సిఐ తుమ్మలపల్లి శ్రీహరి తెలిపారు. ఇట్టి కేసులో పరారులో ఉన్న నిందితుల కోసం ప్రత్యేక టీం ఏర్పాటు చేసినట్లు ఏసిపి వసుంధర యాదవ ఐపీఎస్ తెలిపారు. పక్కన ఎస్సై అశోక్ కుమార్ ఉన్నారు.



# గంటల్లో ఛేదించిన కిడ్నాప్ కేసు -

### సిల్వరాజు అపహరణ వెనుక భూ తగాదాలు

### సుపారీతో హత్య యత్నం భగ్నం..

### పది మంది నిందితుల అరెస్ట్, రిమాండ్ కు తరలింపు

*ముదిగొండ ప్రభాతవార్త, ఏప్రిల్ 2:*

పండ్రెగుపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, ప్రస్తుత సర్పంచ్ భర్త పాము సిల్వరాజు కిడ్నాప్ కేసును ముదిగొండ పోలీసులు వేగంగా ఛేదించి పది మంది నిందితులను అరెస్ట్ చేశారు.మార్చి 25న తెల్లవారుజామున సుమారు 5.30 గంటల సమయంలో సిల్వరాజు వాకింగ్కు వెళ్లిన సమయంలో గ్రామ శివారులోని బాబాసాహెబ్ మొక్కజొన్న పొలం వద్ద అశోక్ లేలాండ్ వాహనంలో వచ్చిన వ్యక్తులు బలవంతంగా ఎక్కించుకుని కిడ్నాప్ చేశారు. ఈ మేరకు బాధితుడి భార్య పాము స్వర్ణలత ఇచ్చిన ఫిర్యాదుతో ముదిగొండ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేశారు.ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతి రెడ్డి ఆదేశాల మేరకు, ఇన్స్పెక్టర్ మురళి సారథ్యంలో ఎస్సై అశోక్తో పాటు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి దర్యాప్తు చేపట్టారు. సాంకేతిక ఆధారాలతో నిందితుల కదలికలను గుర్తించి సిల్వరాజును గంటల వ్యవధిలోనే సురక్షి తంగా గుర్తించారు.పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం, పండ్రెగుపల్లి గ్రామానికి చెందిన అన్నదమ్ములు షేక్ ఇబ్రాహీం, షేక్ ఫక్రుద్దీన్ మధ్య భూమి పంపకాలపై తగాదా కొనసాగుతోంది. ఈ విషయంలో షేక్ ఇబ్రాహీంకు సిల్వరాజు మద్దతు ఇవ్వడంతో, షేక్ ఫక్రుద్దీన్ తన కుమారులు ముస్తఫా (బోదల్ సాహెబ్), షేక్ ఖాసిం సాహెబ్లతో కలిసి కక్ష పెంచుకుని కిడ్నాప్కు పాల్పడ్డారు. సిల్వరాజును హత్య చేయాలనే ఉద్దేశంతో హైదరాబాద్కు చెందిన కిరాయి వ్యక్తులతో రూ.15 లక్షల సుపారీ కుదుర్చుకుని, ముందస్తుగా రూ.5 లక్షలు చెల్లించినట్లు పోలీసులు తెలిపారు. మార్చి 24న రాత్రి నిందితులు అశోక్ లేలాండ్ ట్రక్, స్విఫ్ట్ డిజైర్ కారులో ఆయుధాలతో బయలుదేరి, మరుసటి రోజు ఉదయం సిల్వరాజును కిడ్నాప్ చేసి హైదరాబాద్కు తరలించారు.కిడ్నాప్ అనంతరం బాధితుడిని బెదిరిస్తూ వీడియోలు తీసి ప్రధాన నిందితులకు పంపినట్లు వెల్లడించారు. పోలీసులు వెంబడిస్తున్నట్టు గుర్తించిన నిందితులు సిల్వరాజును హైదరాబాద్లోని ఎల్బీ నగర్ ప్రాంతంలో వదిలి పరారయ్యారు.తర్వాత నిందితులు హైదరాబాద్ నుండి విశాఖపట్నం వైపు పారిపోతుండగా, వారి కదలికలను పసిగట్టిన పోలీసులు తెలదారుపల్లి టోల్ ప్లాజా వద్ద అదుపులోకి తీసుకున్నారు.నిందితుల వద్ద నుంచి ఒక అశోక్ లేలాండ్ ట్రక్, ఒక స్విఫ్ట్ డిజైర్ కారు, రూ.1,05,000 నగదు, ఎనిమిది మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.నిందితులు (ఏ1-ఏ10):ఏ1 ముస్తఫా అలియాస్ బోదల్ సాహెబ్, ఏ2 షేక్ ఫక్రుద్దీన్, ఏ3 షేక్ ఖాసిం సాహెబ్, ఏ4 సయ్యద్ మహమ్మద్ అలియాస్ బాబా, ఏ5 మయిర్బాన్ సింగ్, ఏ6 కుల్జీత్ సింగ్, ఏ7 ఆజాద్ సింగ్, ఏ8 సయ్యద్ ఇస్మాయిల్, ఏ9 రొక్కం కోమల, ఏ10 వరికుప్పల తరుణ్.ఈ కేసులో నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్కు పంపినట్లు సీఐ మురళి తెలిపారు.




# సివిల్ సప్లై ఆర్ఐపై దాడి

### నలుగురు వ్యక్తులపై కేసు నమోదు

*జూలూరుపాడు, ప్రభాతవార్త, ఏప్రిల్ 2 :*

ప్రభుత్వ విధులకు ఆటంకం కలిగిస్తూ, విధి నిర్వహణలో ఉన్న సివిల్ సప్లై ఆర్ఐపై దాడి చేసిన నలుగురు వ్యక్తులపై గురువారం పోలీస్ స్టేషన్లో కేసు నమోదయింది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం సుజాతనగర్ మండలానికి చెందిన అజ్మీర లక్ష్మణ్, అజ్మీర రాజ్ కుమార్, బండి భాస్కర్, ఆదినారాయణ నలుగురు వ్యక్తులు జూలూరుపాడు మండలం కొమ్ముగూడెం గ్రామంలోని లబ్ధిదారుల నుండి ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పంపిణీ చేయబడుతున్న రేషన్ బియ్యాన్ని తక్కువ రేటుకు కొనుగోలు చేసి, ట్రాలీఆటోలో గురువారం తెల్లవారుజామున కొత్తగూడెం వైపు అక్రమంగా తరలిస్తున్నారు. సమాచారం మేరకు సివిల్ సప్లై రెవెన్యూ ఇన్స్పెక్టర్ నెక్కిలి వెంకటేశ్వర్లు కొమ్ముగూడెం గ్రామంలోని పెద్దమ్మతల్లి దేవాలయం వద్ద ట్రాలీ ఆటోను ఆపి తనిఖీ చేయగా, అందులో సుమారు 20 సూపర్ సంచుల్లో బియ్యం ఉన్నట్లు గుర్తించారు. బియ్యం ఎక్కడివని ప్రశ్నిస్తూ, ఫోటోలు తీస్తుండగా అతనిపై దాడి చేసి బియ్యంతో ఉన్న ట్రాలీ ఆటోతో పారిపోయారు. అంతేగాక మరో మారు తమ జోలికి వస్తే చంపుతామని ఆర్ఐని బెదిరించి, భయభ్రాంతులకు గురిచేశారు. ఆర్ఐ ఫిర్యాదు మేరకు దాడికి పాల్పడిన నలుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ వెంకట సుబ్బారావు తెలిపారు.




# ప్రజాపాలన గ్రామ సభలు విజయవంతం

*తల్లాడ, ఏప్రిల్ 02, ప్రభాతవార్త*

తల్లాడ మండలంలో గురువారం నిర్వహించిన గ్రామసభలు విజయవంతమయ్యాయి. మండలంలోని 27 గ్రామపంచాయితీల్లో గ్రామ సభలు



నిర్వహించగా తల్లాడలో ఎంపిడిఓ శ్రీధర్రాజు, తహశీల్దార్ టి. కరుణాకర్రెడ్డిలు ప్రారంభించగా మల్లారంలో డిఎల్పిఓ విజయలక్ష్మి ప్రారంభించగా ఆయా గ్రామాల్లో సర్పంచ్ల అధ్యక్షతన గ్రామసభల్లో ప్రజల నుండి ఆర్జీలు స్వీకరించారు. తల్లాడలో గ్రామసభకు సంబంధించి పోస్టర్ ఆవిష్కరించారు. సర్పంచ్లు పెరిక నాగేశ్వరరావు, కటికి కిరణ్కుమార్, గుర్రం శ్రీనివాసరావు మర్సకట్ల ఇందిర, గొడ్ల ప్రభాకర్, దీవెల వెంకటేశ్వరరావు, ఎనిక కృష్ణవేణి గ్రామసభలు నిర్వహించగా ఎంపిఓ సురేష్బాబు, డాక్టర్ కె. ప్రత్యూష, ఎన్యుఎంవి కృష్ణారావు, హౌసింగ్ డీఓ, ఎఈ రాయల ప్రసాద్, ఎస్కె. సిద్దిఖ్ మియా తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది

*తల్లాడ, ఏప్రిల్ 02, ప్రభాతవార్త*

మండల పరిధిలోని పినపాక గ్రామపంచాయితీలో చేపడుతున్న పనులను డిసిసి అధ్యక్షుడు నూతి సత్యనారాయణ సర్పంచ్ గుర్రం శ్రీనివాసరావును



అడిగి తెలుసుకున్నారు. పంచాయతీ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, పంచాయితీల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే మూడు దఫాలుగా నిధులు మంజూరు చేసిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కాపా సుధాకర్, మర్సకట్ల బాబూరావు, జక్కంపూడి కిషోర్, షేక్ జమాల్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన జాయింట్ కలెక్టర్

*తల్లాడ, ఏప్రిల్ 02, ప్రభాతవార్త*

మండల పరిధిలోని అన్నారుగూడెంకు చెందిన తోట శ్రీనివాసరావు కుమార్తె డిఎస్ఓ చందన్కుమార్ కుమారుడు వివాహ వేడుకల్లో నూతన వధూవరులను జాయింట్ కలెక్టర్ శ్రీనివాసరెడ్డి, తహశీల్దార్ టి.కరుణాకరరెడ్డి, సివిల్ సప్లై ఆర్ఐ కిరణ్, మాజీ ఎంపిపి దొడ్డా శ్రీనివాసరావు, కొమ్మినేని వెంకటేశ్వర్లు, ఎండి. బహదూర్ తదితరులు హాజరై ఆశీర్వదించారు.



# పాల్వంచ బస్టాండ్లో 'కంచె' వివాదం:

### ప్రయాణికుల నరకయాతన

*పాల్వంచ టౌన్, ఏప్రిల్ 02(ప్రభాత వార్త ):*

పాల్వంచ బస్టాండ్ ఆవరణలో ఏర్పాటు చేసిన కంచె స్థానిక ప్రజలకు, ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోంది. విశాలమైన ఖాళీ స్థలం ఉన్నప్పటికీ, బస్సులు తిరిగే సీసీ రోడ్డుకు ఆనుకొని ఇనుప స్తంభాలతో కంచె ఏర్పాటు చేయడం పట్ల పట్టణ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఈ కంచె కారణంగా బస్టాండ్లో రాకపోకలు తీవ్రంగా అంతరాయం కలుగుతున్నాయి.ఒక బస్సు లోపలికి వస్తే,మరో బస్సు బయటకు వెళ్లడానికి కూడా ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ముఖ్యంగా మలుపుల వద్ద కంచె అడ్డుగా ఉండటంతో డ్రైవర్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ప్రయాణికులను దించేందుకు వచ్చే ఆటోలు, ద్విచక్ర వాహనాలకు కూడా తగిన స్థలం లేకపోవడంతో గందరగోళ పరిస్థితి నెలకొంది. అత్యవసర పరిస్థితుల్లో వాహనాలు పక్కకు తప్పుకునే అవకాశమే లేకుండా పోయిందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.సాధారణంగా బస్టాండ్ ఆవరణలో ప్రయాణికుల సౌకర్యార్థం మార్పులు చేయాల్సి ఉండగా, ఇక్కడ మాత్రం అందుకు విరుద్ధంగా ఇబ్బందులు కలిగించేలా కంచె ఏర్పాటు చేయడం ఎందుకని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.ఈ కంచె ఏర్పాటు వెనుక ఎవరి స్వార్థ ప్రయోజనాలు ఉన్నాయో అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.ఈ సమస్యపై కొత్తగూడెం రీజినల్ మేనేజర్ (ఆర్ఎం)కు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ స్పందన లేకపోవడంతో స్థానికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యంపై ప్రజలు మండిపడుతున్నారు.ఈ నేపథ్యంలో కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు వెంటనే జోక్యం చేసుకుని సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.బస్టాండ్ను స్వయంగా పరిశీలించి, కంచెను తొలగించి ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని పాల్వంచ పట్టణ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## కుంభ సంప్రోక్షణతో బ్రహ్మోత్సవాలు ముగింపు

దుమ్ముగూడెం ప్రభాతవార్త:





దుమ్ముగూడెం మండల పరిధిలోని పర్ణశాలలో వెలసియున్న శ్రీ సీతారామ చంద్ర స్వామి వారి దేవాలయంలో బ్రహ్మోత్స వాలు చివరి రోజు గురువారం వైభవంగా ముగిశాయి శ్రీరామనవమి బ్రహ్మోత్స వాల సందర్భంగా గురువారం మహా పూర్ణాహుతి ద్వాదశరాధన ద్వాదశ భరణము శ్రీ పుష్ప యాగము దేవతో ద్వాసనము కుంభ సంప్రోక్షణ తదితర కార్యక్రమాలను వేద పండితులు శాస్త్ర యుక్తంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో పలువురు భక్తులు ఆలయ అధికారులు ఆలయ వేద పండితులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా చూడాలి

**- ప్రజా పాలనలో ప్రజలకు సంక్షేమ పథకాలు చేరువయ్యేలా గ్రామసభల నిర్వహణ**

**- జిల్లా పంచాయతీ అధికారి సుధీర్**

బూర్గంపహాడ్, ప్రభాతవార్త:



ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అర్హులకు చేరువ అయ్యేలా చూడాలని జిల్లా పంచాయతీ శాఖ అధికారి సుధీర్ అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గురువారం బూర్గంపహాడ్ మండల పరిధిలోని మొరంపల్లి బంజర గ్రామపంచాయతీలో స్థానిక సర్పంచ్ బొర్రా సుభద్ర అధ్యక్షతన నిర్వహించిన గ్రామసభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అయినా ఉచిత బస్ ప్రయాణం, ఉచిత గృహ విద్యుత్, సన్న ఓడ్లకు బోనస్, ఉచితంగా సన్న బియ్యం పంపిణీ, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇప్పటికే మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో అర్హులైన లబ్ధిదారులకు అందాయని ఆయన అన్నారు. మండలంలోని ఇంకా అర్హులు ఎవరైనా ఉంటే సంబంధిత గ్రామపంచాయతీలలో గ్రామాలలో గ్రామపంచాయతీ ప్రజా ప్రతినిధులు అధికారులు సమన్వయంతో అర్హులైన పేదలను గుర్తించి ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి గడపకు చేరే విధంగా కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ జమలారెడ్డి, ఉప సర్పంచ్ రవి, పంచాయతీ కార్యదర్శి భవాని, వివిధ శాఖల అధికారులు, పంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు. మండల వ్యాప్తంగా ఉన్న 18 గ్రామ పంచాయతీలలో స్థానిక సర్పంచుల అధ్యక్షతన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అర్హులకు అందేలా చూసే విధంగా గురువారం గ్రామసభలు నిర్వహించారు. ఈ గ్రామ సభలలో స్థానిక సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని ఆయా గ్రామసభలలోని ప్రత్యేక అధికారులు, సర్పంచులు పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల అమలులో ప్రతి గడపకు సంక్షేమ పథకం అందే విధంగా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ కేఆర్ కే ప్రసాద్, ఉప సర్పంచ్ లు, పాలకవర్గ సభ్యులు, ప్రత్యేక అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.




## సేంద్రియ ఎరువుల ఉత్పత్తులను భద్రగిరి మార్ట్‌లో గిట్టుబాటు ధర పొందాలి

**- భద్రాచలం ఐటీడీఏ పీవో బి.రాల్**



భద్రాచలం, ప్రభాతవార్త: సేంద్రియ వ్యవసాయం చేస్తున్న గిరిజన రైతులు తాము పండించిన వ్యవసాయ ఉత్పత్తులు ఆసక్తి గిరిజన రైతులు ఐటిడిఏ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన భద్రగిరి మార్ట్ కు అందించి గిట్టుబాటు ధర పొందగలరని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ గురువారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. సేంద్రీయ పంటలు పండిస్తున్న గిరిజన రైతులు ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మీరు పండించిన వ్యవసాయ ఉత్పత్తులు ఎంత మోతాదులో సరఫరా చేయగలగుతారో ఆలోచించుకొని మధ్య దళారులను ఎవరిని ఆశ్రయించకుండా నేరుగా ఐటిడిఏ కార్యాలయంలోని సంప్రదించాలని కోరారు. అసిస్టెంట్ ప్రాజెక్టు అధికారి (వ్యవసాయ విభాగం) ఉదయ్ కుమార్ ఫోన్ నెంబర్ 9581810020 కు ఫోన్ ద్వారా లేదా భద్రాచలంలోని భద్రగిరి మార్ట్ ను సందర్శించి మీ యొక్క వివరాలు అందించాలని ఆయన అన్నారు. ఆసక్తిగల గిరిజన రైతులు మీరు పండించిన సేంద్రియ ఉత్పత్తులను భద్రగిరి మార్ట్ కు అందించి ఆర్థికంగా లబ్ధి పొందగలరని ఆయన కోరారు.

## బంగారం చోరి పై కేసు నమోదు...

**భద్రాచలం, టౌన్ ప్రభాతవార్త:** భద్రాచలంలో గత నెల 27న జరిగిన శ్రీరామనవమి వేడుకను కనులారా వీక్షి ంచేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కర్నూలుకి చెందిన చాకలి లక్ష్మీ ్మ అనే మహిళ వచ్చి ముందుగా గోదావరి నదిలో స్నానం చేసి ఆనంతరం రామల వారి కల్యాణికి వెళ్లింది, ఈ క్రమంలో తన మెడలో ఉండాల్సి న సుమారు 37 గ్రాముల బంగారపు చైన్ మాయమైనట్లుగా గమనించి ఆ పరిసర ప్రాంతాల్లో వెతికినప్పటికీ ఎటువంటి లాభం లేకపోవడంతో సదరు మహిళ గురువారం భద్రాచలం టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా ఎస్ఐ శ్యాంప్రసాద్ కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లుగా పోలీసులు తెలిపారు.


## ప్రజా పాలన గ్రామసభల్లో ప్రభుత్వ పథకాలపై అవగాహన

**దుమ్ముగూడెం ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న పలు



సంక్షేమ అభివృద్ధి పథకాలపై ప్రజాపాలన గ్రామసభల్లో అధికారులు ప్రజలకు వివరించారు దుమ్ముగూడెం మండలంలోని 37 గ్రామపంచాయతీలలో ప్రజా పాలన గ్రామసభలు గురువారం నిర్వహించారు తొలుత తెలంగాణ రాష్ట్ర గీతాన్ని గ్రామసభలో ప్రారంభం లో వినిపించారు ఈ సందర్భంగా ప్రభుత్వం చేపడుతున్న వివిధ సంక్షేమ పథకాలను అధికారులు వివరించారు అర్హులకు పూర్తిస్థాయిలో పథకాలు అందేలా చర్యలు చేపడుతున్నట్లు దుమ్ముగూడెం తహసిల్దార్ మామిడి అశోక్ కుమార్ ఎంపీడీవో వివేక్ రామ్ ప్రజలకు తెలిపారు అలాగే ప్రజలు పలు సమస్యలను అధికారులు సర్పంచుల దృష్టికి తీసుకువెళ్లారు త్రాగునీరు శానిటేషన్ పనులను ముమ్మరంగా చేపట్టాలని అధికారులు ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకువెళ్లారు వేసవి కాలంలో త్రాగునీటి సమస్యలు లేకుండా తగు చర్యలు చేపట్టనున్నట్లు మండల పరిషత్ అధికారులు ప్రజలకు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపీఓ వీరారెడ్డి సిఐ వెంకటప్పయ్య దుమ్ముగూడెం వైద్యాధికారి రుక్మాకర్ రెడ్డి సెర్ప్ ఏపీఓ పలువురు సర్పంచులు కార్యదర్శులు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.






## భద్రాచలం బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం

నభద్రాచలం, టౌన్ ప్రభాతవార్త:



గురువారం భద్రాచలం జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ శివ నాయక్, దుర్గా భవాని సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు. బార్ అధ్యక్షుడుగా కొడాలి శ్రీనివాసన్, ఉపాధ్యక్షుడుగా సున్నం రమేష్, ప్రధాన కార్యదర్శిగా పూసల శ్రీనివాసచారి, జాయింట్ కార్యదర్శిగా తాత లలిత, గేమ్ సెక్రెటరీగా బండి రాంప్రసాద్, లైబ్రరీ సెక్రెటరీగా పగడాల కవిత, లేడీస్ రిప్రజెంట్ పి తరుణి, కల్చర్ సెక్రటరీగా కొర్చ కృష్ణార్జున్, కోశాధికారిగా దన్నాన రాము ప్రమాణ స్వీకారం చేశారు సీనియర్ న్యాయవాదులు రమణారావు ఎం పలివెల నరసింహారావు, గొడవర్తి నాగరాజు, పోకల కృష్ణమోహన్, సురేష్ కుమార్, రేపాక కృష్ణకుమారి , అవులూరి సత్యనారాయణ లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఆదర్శ వివాహాలకు ప్రభుత్వం ప్రోత్సాహకం పెంచాలి

**- సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బి నర్సారెడ్డి**



భద్రాచలం, టౌన్ ప్రభాతవార్త:

కులాంతర వివాహాలను చేసుకుని ఆదర్శవంతంగా జీవించాలి అనుకునే వారికి కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు కార్యాలయాలు దేవాలయాలని కులాంతర వివాహాలను ప్రోత్స హించాల్సి న బాధ్యత ప్రభుత్వంపై ఉందని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బి నర్సారెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక చందర్రావు భవనంలో యటపాక మండలానికి చెందిన గొల్ల నవీన్, మేడిపల్లి కేశవి ల ఆదర్శ వివాహానికి నర్సారెడ్డి ఆచార్యులుగా వ్యవహరించి వివాహ వేడుకలను జరిపించారు. ఈ సందర్భంగా ఎంబి నర్సారెడ్డి మాట్లాడుతూ ఆదర్శ వివాహం చేసుకున్న జంటలకు ప్రభుత్వం అందించే ప్రోత్సాహకం వెంటనే విడుదల చేయడంతో పాటు ఆ మొత్తాన్ని సైతం పెంచాలని కోరారు. కుల రహిత సమాజ స్థాపన కోసం ఆదర్శ వివాహాలను ప్రోత్స హించాల్సి న బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. సిపిఐ ఎం కార్యాలయంలో ఎన్నో ఏళ్లగా కులాంతర ఆదర్శ వివాహాలు నిర్వహిస్తున్నామని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఇరువురి కుటుంబ పెద్దలతో మాట్లాడి వారిని ఒప్పించి ఈ వివాహ వేడుకలను నిర్వహిస్తున్నామని నర్సారెడ్డి స్పష్టం చేశారు. ఈ వివాహ వేడుక సైతం మూడ విశ్వాసాలకు భిన్నంగా ఒకరిపై ఒకరికి నమ్మకం విశ్వాసం పెంపొందించే విధంగా శాస్త్రీయ పద్ధతిలో నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ వివాహ కార్యక్రమానికి ఐద్వా పట్టణ కార్యదర్శి డి సీత లక్షి ్మ అధ్యక్షత వహించగా నాదెండ్ల లీలావతి, ఉస్తెల జ్యోతి, ఎం.సుబ్బలక్షి ్మ, వై.పూర్ణిమ, సత్యవతి, నాగలక్షి ్మ, అంజిబాబు, ఎంవిఎస్ నారాయణ, నాగరాజు, అజయ్‌కుమార్ పాల్గొన్నారు.

# నిండు "ప్రాణం"కు ఖరీదు..!!

**- విద్యుత్ శాఖ నిర్లక్ష్యం ఒకరి బలి**

**- రోడ్డు మీద పడ్డ కార్మికుడి కుటుంబం**

**- విద్యుత్ శాఖ, కాంట్రాక్టర్ పై చర్యలు ఉండేనా..??**

**- రాజీ చేసేందుకు రంగంలోకి దిగిన పలువురు**

**ఇల్లందు, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:**

మానవత్వం మంట కలిసిపోతుంది.. ప్రాణం కు ఖరీదు కట్టేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది.. నిండు ప్రాణం పోయి నిండు ప్రాణం పోయి కుటుంబం రోడ్డున పడితే పట్టించుకునే నాధుడే లేడు.. విద్యుత్ శాఖ నిరక్ష్యంతో ఓ కాంట్రాక్టు కార్మికుడు బుధవారం తనువు చాలించిన విషయం తెలిసిందే. ఇల్లెందు పట్టణంలోని ప్రధాన రహదారి పక్కనే విద్యుత్ శాఖ లైన్లను సరి చేసే క్రమంలో ఆ పనికి మండలంలోని మర్రిగూడెం గ్రామానికి చెందిన ఉదయ్ అని కాంటాక్ట్ కార్మికుడు కాంట్రాక్టర్ ఆదేశాలతో పనిచేస్తున్నాడు. పనిచేస్తున్న క్రమంలో విద్యుత్ అధికారులు విద్యుత్ సరఫరాను నిలిపివేసి అనంతరం పనులు చేయాల్సి ఉంటుంది. కానీ అభం శుభం తెలియని కాంట్రాక్ట్ కార్మికుడు ఉదయ్ విద్యుత్ సరఫరా లేదని తెలుసుకొని స్తంభం ఎక్కి వైర్లను సర్దుబాటు చేస్తున్న క్రమంలో ఒక్కసారిగా విద్యుత్ షాక్ తో కిందపడి నెత్తురు కక్కుకొని మృతి చెందాడు. దీంతో ఒక్కసారిగా ఉలిక్కిపడ్డ విద్యుత్ అధికారులు సిబ్బంది సంబంధిత కాంట్రాక్టర్ సంఘటన స్థలానికి చేరుకున్నారు. తప్పు విద్యుత్ శాఖ ది అయినప్పటికీ దానిని కప్పిపుచ్చుకునే ప్రయత్నాలు సాగుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. సదరు మృతుడు ఉదయ్ కుటుంబం ఈ విషాద విషయాలను తెలుసుకుని నిస్సహాయత స్థితిలోకి వెళ్లారు. సంఘటనకు సంబంధించి విద్యుత్ శాఖ అధికారులు సదర్ కాంట్రాక్టర్ విషయం బయటకు పొక్కకుండా అనేక ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. అంతేకాదు ఈ విషయం పై బాడీని పోస్టుమార్టం సైతం చేయకుండా గురువారం సాయంత్రం వరకు నిలుపుదల చేసినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

**- మృతుడి కుటుంబానికి న్యాయం జరిగేనా..?**

విద్యుత్ శాఖ నిరక్ష ్యంతో మృతి చెందిన ఉదయ్ కుటుంబానికి న్యాయం చేయాలని ప్రతి ఒక్కరు డిమాండ్ చేస్తున్నారు. రాజకీయ పార్టీల తో పాటు కార్మిక సంఘాలు సైతం మృతుడు ఉదయ కుటుంబానికి అండగా ఉండి విద్యుత్ శాఖ నుంచి నష్టపరిహారం తో పాటు సదరు కాంట్రాక్టర్ నుంచి సైతం ఆర్థిక సహాయం అందేలా చూడాలని డిమాండ్లు వ్యక్తం అవుతున్నాయి. అంతేకాకుండా ఉదయ్ కుటుంబ సభ్యులకు ఒకరికి విద్యుత్ శాఖలో ఉద్యోగం కల్పించాలని కుటుంబాన్ని ఆదుకోవాలని కోరుతున్నారు. విద్యుత్ శాఖ ఈ విషయంపై స్పందించాలని సంబంధిత అధికారులు మాట్లాడాలని డిమాండ్ చేస్తున్నారు.

# అమరావతికి చట్టబద్ధత తెలుగు మహిళలలు సంబరాలు....

**సత్తుపల్లి ఏప్రిల్ 2 ప్రభాతవార్త :**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతికి దేశంలోనే అత్యున్నత మైన లోక్ సభ, రాజ్యసభ సభల్లో చట్టబద్ధత కల్పిస్తూ గురువారం బిల్లు ఆమోదించటంతో తెలంగాణలోని తెలుగు మహిళల్లో ఆనందోత్స వాలతో వెల్లు విరిసాయి . రాష్ట్ర రాజధాని కోసం రైతులు మహిళలు గత 12 సంవత్సరాలుగా చేసిన నిరసన దీక్షల నిరీక్షణ ఎట్టకేలకు తెలుగుదేశం అధినేత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో దేశ ప్రధాని మోడీ సానుకూలంగా స్పందించడంతో తెలుగు మహిళలు రైతుల కోరిక నేటితో నెరవేరినట్టు ఏంసూరు మండల తెలుగు మహిళ అధ్యక్షురాలు బొంతు విజయలక్ష్మి ్మ భాస్కర్ హర్షం వ్యక్తం చేస్తూ మిఠాయిలు పంచిపెట్టారు. గత వైఎస్ఆర్ ప్రభుత్వంలో అమరావతికోసం మహిళలు చేసిన పోరాటాలలో లాఠీ దెబ్బలు పోలీసు బూట్లు ఎన్నో అవమానాలకు తట్టుకొని నిలబడిన మహిళ ల ఆశయం నెరవేరిందని, ఆశయంలో ధర్మం, పోరాటంలో నిజాయితీ ఉంటేఎంతటి దుర్మార్గుడైన తలవంచాల్సిందేనని దానికి నిదర్శనం నేటి ఆంధ్ర రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పించడమే నిదర్శమని విజయలక్ష్మి ్మ అన్నారు . లోక్ సభ రాజ్యసభ, అత్యున్నత సభల్లో దేశంలోని 40 రాజకీయ పార్టీలు అమరావతి బిల్లుకు మద్దతు తెలపడం ఇది రెండుతెలుగు రాష్ట్రాలమహిళలు సాధించిన గణతేనని బొంతు విజయలక్ష్మి ్మ అన్నారు.

# ఓబుల్ రావు బంజర, తాళ్లూరు వెంకటాపురం గ్రామాలలో గ్రామసభలు



**కల్లూరు, ఏప్రిల్ 02, ప్రభాతవార్త:** ప్రజా పాలన పల్లె ప్రగతి లో భాగంగా 99 రోజుల కార్యాచరణ గ్రామ సభ లు కల్లూరు మండలంలో ప్రారంభమయ్యాయి. ఓబుల్ రావు బంజర గ్రామాలో ఆ గ్రామ సర్పంచ్ మాలోత్ అనురాధ ఆధ్యర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలొ వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు. అలాగే తాళ్లూరు వెంకటాపురం గ్రామంలో జరిగిన గ్రామ సభలో సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల మీద మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని పథకం పేరు మార్చటానికి వీలులేదని పాతదాన్ని కొనసాగించాలని అధికారులకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

# పెనుబల్లి మండలంలో ప్రారంభమైన గ్రామ సభలు

**పెనుబల్లి, ఏప్రిల్ 02, ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామాలలో 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా పెనుబల్లి మండలంలోని 33 గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ఈ గ్రామసభల ద్వారా ప్రజలకు వివరించారు. అన్ని శాఖలలో పథకాలు వాటి ప్రాముఖ్యతను ప్రజలకు అవగాహన కల్పించారు. పథకాలు వాటి అమలపై ప్రజల్లో ఉన్న అనుమానాలు, వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ప్రజా సమస్యల గ్రామ సభలలో అధికారులకు వినతి పత్రాలు అందజేశారు. కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ విఎం బంజర గ్రామంలోని గ్రామసభలో పాల్గొన్నారు. ప్రజల అవసరాలు, అభ్యంతరాలు, అనుమానాలను నివృత్తి చేయాలని అధికారులకు సూచించారు. అలాగే తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ అభివృద్ధి పథకాల గురించి అర్థమయ్యేలా ప్రజలకు తెలియజేసి వారి అభిప్రాయాలను ఈ గ్రామ సభలో అడిగి తెలుసుకోవాలని అధికారులకు సూచించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఈ గ్రామసభల ద్వారా పంచాయతీ పాలకవర్గం, ఆయా శాఖల అధికారులు ప్రజలకు వివరించారు.

# వైభవంగా అంకమ్మ, మహాలక్ష్మి అమ్మవార్ల విగ్రహ ప్రతిష్ట

**- వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ప్రత్యేక పూజలు**

**జూలూరుపాడు, ప్రభాతవార్త, ఏప్రిల్ 2:**

మండల పరిధిలోని జడలచింత గ్రామంలో అంకమ్మ మరియు మహాలక్ష్మి ్మ అమ్మవార్ల విగ్రహ ప్రతిష్టా మహోత్సవ కార్యక్రమం గురువారం అత్యంత వైభవంగా జరిగింది. దైవ కార్యక్రమానికి జడలచింత గ్రామంతో పాటు పాపకొల్లు, కొత్తూరు, అన్నారుపాడు, జూలూరుపాడు పరిసర గ్రామాల నుంచి ప్రజలు అధిక సంఖ్యలో హాజరయ్యారు. వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ దైవ కార్యక్రమానికి హాజరై ప్రత్యేక హోమ పూజల్లో పాల్గొన్నారు. భక్తుల కోసం ఏర్పాటు చేసిన మహా అన్నప్రసాద కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో పలువురు ప్రజాప్రతినిధులు, పలు రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు లేళ్ళ వెంకటరెడ్డి, పోలుదాసు కృష్ణమూర్తి, రామిశెట్టి రాంబాబు, నున్నా కృష్ణయ్య, అల్లాడి నరసింహారావు, రోకటి రంగారావు, వేల్పుల నరసింహారావు, దుద్దుకూరు మధుసూదన్ రావు, గుమ్మడిదల శ్రీనివాసరావు, కాన్షిరాం, లచ్చు నాయక్, గోపు రామకృష్ణ, లేళ్ల గోపాలరెడ్డి, నవీన్ రాథోడ్, రాంబాబు, జగన్, మెంతుల కృష్ణ, చలమల నరసింహారావు పలువురు పాల్గొన్నారు.

# ప్రజా పాలన గ్రామసభల్లో ప్రజల నుంచి సమస్యల వెల్లువ

- ప్రజాపాలనలో దరఖాస్తు చేసిన పథకాలు అందటం లేదని ఆవేదన
- అందరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చూస్తాం
- మండల స్పెషల్ ఆఫీసర్ సంజీవరావు

**చంద్రుగొండ ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా




చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా గురువారం మండల పరిధిలో ఉన్న 14 గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో గ్రామసభలు ఏర్పాటు చేశారు. ఈ గ్రామ సభలకు ఆయా గ్రామాల ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని తమ సమస్యలను అధికారులు దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా గృహలక్ష్మి ్మ పథకం ద్వారా మంజూరు అవుతున్న ఉచిత కరెంటు, రూ 500 కే గ్యాస్ సిలిండర్, గ్రామాల్లో ఉన్న విద్యుత్ స్తంభాల సమస్యలు, గ్రామాల్లో మోలిక వసతులపై గ్రామస్తులు అధికారులకు వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ.... ప్రజా పాలన సమయంలో దరఖాస్తు తెలిసి తెలియక నింపడం వల్ల తమకు ప్రభుత్వ పథకాలు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మరి కొంతమంది దరఖాస్తు ఫామ్ సరిగ్గా నింపిన కూడా ఆన్లైన్ సమయంలో సిబ్బంది తప్పిదాల వల్ల ప్రభుత్వ పథకాలు అందడం లేదన్నారు. ఆఫీసులు చుట్టూ ఎన్నిసార్లు తిరిగిన పరిష్కారం మా దగ్గర లేదంటూ సమాధానం చెబుతున్నారని. మరి మా సమస్యలు ఎవరూ పరిష్కరిస్తారని గ్రామసభ సాక్షి గా అధికారులను ప్రశ్నించారు. అలాగే ఎన్నో ఏళ్లుగా గ్రామాల్లో విద్యుత్ స్తంభాలు వేయడం లేదని. అలాగే శిథిలావస్థకు చేరిన విద్యుత్ స్తంభాలు, ప్రమాద భరితంగా మారాయన్నారు. అయినా కూడా అధికారులు ఎవరూ పట్టించుకోవడంలేదని ఏదైనా ప్రమాదం జరిగితే దానికి బాధ్యులు ఎవరని ప్రశ్నించారు. అలాగే కొన్ని ప్రాంతాల్లో 200 మీటర్ల లోపు స్తంభాలు లేవని దీంతో రాత్రి సమయంలో వేలాడుతున్న వైర్లు తగిలి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.

# గ్యాస్ అక్రమ వినియోగలకు పాల్పడుతున్న ముగ్గురుపై కేసు నమోదు, ఒకరు అరెస్ట్

**- ఖానాపురం హవెళి ఇన్స్పెక్టర్ భానుప్రకాష్**

**ఖమ్మం అర్బన్,ఏప్రిల్ 2(ప్రభాతవార్త):**

గృహ వినియోగ సిలిండర్ నుండి కిలో నుండి రెండు కిలోల గ్యాస్ వాణిజ్య సిలిండర్లోకి మారుస్తూ... అక్రమాలకు పాల్పడుతున్న ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసి ఒకరిని అరెస్ట్ చేసినట్లు ఖమ్మం అర్బన్ ఇన్స్పెక్టర్ భానుప్రకాష్ తెలిపారు. గురువారం అర్బన్ పోలీసులు,టాస్క్ ఫోర్స్ బృందం ఖానాపురం హవేలీ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎస్.ఆర్. జూనియర్ కళాశాల సమీపంలో ఉన్న ఒక ఇంటిపై దాడి చేయడం జరిగిందని పేర్కొన్నారు. గురు దత్త ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ డెలివరీ కార్మికులు గృహ వినియోగ సిలిండర్ల నుండి వాణిజ్య సిలిండర్లకు మరియు గృహ వినియోగ సిలిండర్ల నుండి గృహ వినియోగ సిలిండర్లకు అక్రమంగా గ్యాస్ నింపుతుండగా, 160 ఇండేన్ గ్యాస్ సిలిండర్లు, ,5 ట్రాలీ, ఆటోలు, 2 తూకం యంత్రాలు, ఒక ఇనుప రాడ్ను స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. అదే పరిసరాలలో14 హెచ్ పి గ్యాస్ సిలెండర్లు, అశోక్ లేలాండ్ లారీ 1 గుర్తించి స్వాధీనం చేసుకున్నారని తెలిపారు.



## ప్రగతి ప్రణాళికతో సమస్యలకు పరిష్కారం చూపడమే లక్ష్యం...

- సమిష్టి కృషితోనే గ్రామాల సమగ్ర అభివృద్ధి సాధ్యం
- వేసవిలో తాగునీటి ఎద్దడి రాకుండా ముందస్తు చర్యలు
- అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందాలి
- ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు




**చుంచుపల్లి, ఏప్రిల్ 2 ప్రభాతవార్త:**

99 రోజుల ప్రగతి ప్రణాళికతో ప్రజా సమస్యల పరిష్కారమే పరమావధిగా ప్రభుత్వం ముందుకు సాగుతుందని, దీనికి అధికారులు, పాలకవర్గాలు సహకారం అయిందించాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. గురువారం చుంచుపల్లి మండలం విద్యానగర్ గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో సర్పంచ్ భూక్యా శాంతి శ్రీ అధ్యక్షతన జరిగిన ˆ99 రోజుల ప్రజాపాలనప్రగతి ప్రణాళిక్త సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అందరం కలిసి గ్రామాన్ని సమిష్టిగా అభివృద్ధి చేసుకుందామని, ఇప్పటికే పంచాయతీలో సిసి రోడ్లు, డ్రైనేజీ పనులను దాదాపుగా పూర్తి చేశామని తెలిపారు. రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రజలకు ఎక్కడా మంచినీటి సమస్య తలెత్తకుండా పక్కా ప్రణాళికతో చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గ్రామ అభివృద్ధికి తన వంతుగా పూర్తి స్థాయి సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని పేర్కొన్నారు. ప్రతి గడపకూ సంక్షేమ పథకాలు అందాలని, పారదర్శకమైన పాలనతోనే ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని ఆయన స్పష్టం చేశారు. సభలో ఉప సర్పంచ్ వాసిరెడ్డి మురళి , మండల స్పెషల్ ఆఫీసర్ డిఐఈఓ వెంకటేశ్వరరావు , ఇన్చార్జి తాసిల్దార్ నాగరాజు , ఎంపీడీవో సుభాషిని , పంచాయతీ ఈవో వెంకటేశ్వర్లు , జూనియర్ అసిస్టెంట్ రవికుమార్ , పంచాయతీ గుమస్తా రామకృష్ణ , బిల్ కలెక్టర్లు అమర్ నాథ్, సురేష్, కిషోర్, బోస్, శానిటేషన్ సూపర్వైజర్ దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

## ఏరియాలో రైల్వే అధికారుల పర్యటన...

**రుద్రంపూర్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త:**





దక్షి ణ మధ్య రైల్వే సికింద్రాబాద్ డివిజన్‌కు చెందిన ఐఆర్‌టీఎస్ డివిజనల్ ఆపరేషన్స్ మేనేజర్ నిఖిల్ రావు సింగరేణి సంస్థకు చెందిన కొత్తగూడెం ఏరియాలోని పీవీకే నం.5 ఇంక్లైన్ అండర్‌గ్రౌండ్ గని, వీకేసీఎం ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టులను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పీవీకే నం.5 ఇంక్లైన్ అండర్‌గ్రౌండ్ గనిలో అమలవుతున్న భద్రతా చర్యలు, నాణ్యత ప్రమాణాలు, ఉత్పత్తి విధానాలు మరియు సాంకేతిక సదుపాయాలను సమగ్రంగా పరిశీలించి సంబంధిత అధికారులతో చర్చలు జరిపారు. కార్మికుల భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ చేపడుతున్న చర్యలను ప్రశంసించిన ఆయన, భద్రతా ప్రమాణాలను మరింత మెరుగుపరచాలని సూచించారు. ఈ సందర్శన గనుల అభివృద్ధికి తోడ్పడటమే కాకుండా, పరస్పర అవగాహనను పెంపొందించడంలో ఉపయోగకరంగా నిలుస్తుందని అధికారులు తెలిపారు. ఈ సందర్శన సందర్భంగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ షాలేం రాజు అతిథిని సాదరంగా స్వాగతించారు. ఎస్ఓ టు జి ఎం. కోటి రెడ్డి, పీవీకే నం.5 ఇంక్లైన్ మైన్ ఏజెంట్ రాంభరోస్ మహతో, మైన్ మేనేజర్ శ్యామ్ ప్రసాద్, ఇతర అధికారులు హాజరయ్యారు.

## వార్డ్ సభ విజయవంతం

- ప్రతి సమస్యను ప్రాధాన్యతతో పరిష్కరించేందుకు చర్యలు

**పాల్వంచ, ఏప్రిల్ 2 ప్రభాతవార్త:**



కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 5వ డివిజన్‌లో నిర్వహించిన వార్డ్ సభ ప్రజల విశేష స్పందన మధ్య విజయవంతంగా జరిగింది. ఈ వార్డ్ సభలో స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సమస్యలు, అభివృద్ధి అవసరాలు, ప్రజా సంక్షేమానికి సంబంధించిన అంశాలను తెలియజేశారు. ప్రజల నుండి వచ్చిన ప్రతి సమస్యను ప్రాధాన్యతతో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని 5వ డివిజన్ కార్పొరేటర్ నూకల సరిత హామీ ఇచ్చారు. ముఖ్యంగా డ్రైనేజ్, రోడ్లు, తాగునీరు, వీధి దీపాలు, పారిశుద్ధ్యానికి సంబంధించిన సమస్యలపై చర్చించి సంబంధిత అధికారులకు వెంటనే చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల భాగస్వామ్యంతోనే అభివృద్ధి సాధ్యమని, ప్రజల సేవే తన ప్రధాన లక్ష్యమని కార్పొరేటర్ నూకల సరిత తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ నూకల సరిత మాట్లాడుతూ... వార్డులోని పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లతానని రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీ హామీలన్నీ నెరవేరుస్తుందని, రెవిన్యూ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురామ్ రెడ్డిల సహకారంతో 5వ డివిజన్లో అభివృద్ధి పనులు చేపడుతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ జ్యోత్స్న, వార్డు ఆఫీసర్ దామోదర్ అధికారులు, ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.


## ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా గ్రామ సభ

**పాల్వంచ టౌన్,ఏప్రిల్ 02(ప్రభాతవార్త):**




కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలో ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా 99 రోజుల కార్యాచరణ ప్రణాళికను అమలు చేస్తూ, 44వ డివిజన్ పరిధిలోని గాంధీనగర్-శ్రీనగర్ కాలనీల్లో గ్రామ సభ నిర్వహించారు. ఈ గ్రామ సభలో 44వ డివిజన్ కార్పొరేటర్ వీసం శెట్టి విశ్వేశ్వరరావు (విశ్వం) పాల్గొని ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ఎండాకాలం ప్రారంభమవుతున్న నేపథ్యంలో నీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. ప్రాంతంలో ఎక్కడెక్కడ లీకులు ఉన్నాయో గుర్తించి వాటిని త్వరితగతిన సరిచేస్తున్నామని తెలిపారు. అలాగే మిషన్ భగీరథ నీటిని గాంధీనగర్-శ్రీనగర్ కాలనీలకు అందించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ సందర్భంగా రేషన్ కార్డులు, గృహజ్యోతి పథకం, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలకు పెన్షన్లు, రోడ్లు, డ్రైనేజీలు, వీధి దీపాలు వంటి సమస్యలపై ప్రజలు తమ అభిప్రాయాలు వెల్లడించారు. గ్రామ సభలో వచ్చిన అన్ని సమస్యలను కొత్తగూడెం శాసనసభ్యులు కామ్రేడ్ కూనంనేని సాంబశివరావు, కొత్తగూడెం మేయర్ గణేష్ దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కారం కల్పిస్తామని కార్పొరేటర్ విశ్వం హామీ ఇచ్చారు. అంతేకాకుండా, 44వ డివిజన్ ప్రజలు తమకు ఎలాంటి సమస్యలు ఉన్నా నేరుగా తన దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు.






## కోయగట్టు ఎంపీపీఎస్ పాఠశాల నూతన భవనం ప్రారంభం

**పాల్వంచ టౌన్,ఏప్రిల్ 02(ప్రభాతవార్త):**




భద్రాద్రి జిల్లా పరిధిలోని కోయగట్టు గ్రామంలో ఉన్న ఎంపీపీఎస్ పాఠశాలకు నూతన భవనం నిర్మాణం పూర్తి కాగా, ఘనంగా ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు బిక్షం గారి అధ్యక్షతన, సహాయ కలెక్టర్ చేతుల మీదుగా జరిగింది. ఈ భవన నిర్మాణానికి గతంలో పనిచేసిన జిల్లా కలెక్టర్ గారి ప్రత్యేక చొరవతో గ్రామస్థులు మట్టి ఇటుకలు తయారు చేసి, ఉచితంగా సహకరించడం విశేషం. పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో సుమారు రూ.3 లక్షల వ్యయంతో ఈ భవనం నిర్మించబడింది. గ్రామస్థుల సహకారం వల్ల తక్కువ ఖర్చుతో నాణ్యమైన నిర్మాణం సాధ్యమైందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి శ్రీరామ్ మూర్తి, మండల అభివృద్ధి అధికారి నారాయణ గారు, పంచాయతీ రాజ్ సహాయ ఇంజనీరు శ్రీనివాస్, గృహ నిర్మాణ శాఖ సహాయ ఇంజనీరు హేమంత్, బండ్రుగొండ గ్రామ సర్పంచ్ సురేష్, ఉప సర్పంచ్ వెంకట్రావు, దంతేలబోరా ఉన్నత ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్ , కోయగట్టు ఉపాధ్యాయులు రవికుమార్, పంచాయతీ కార్యదర్శి నారాయణ, గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన అధికారులు, గ్రామస్థుల సహకారంతో అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతంగా అమలు చేయవచ్చని పేర్కొన్నారు. కొత్త భవనం విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణాన్ని అందిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.



## భద్రాద్రి జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడికి ఘన సన్మానం

**పాల్వంచ టౌన్,ఏప్రిల్ 02,ప్రభాతవార్త:**




పాల్వంచ పట్టణంలోని బొల్లోరిగూడెం శ్రీ లలిత కామేశ్వర స్వామి (శివాలయం) ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బార్ అసోసియేషన్ నూతన జిల్లా అధ్యక్షుడు కిరణ్ మొదల్కర్‌కు ఘన సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా ఒక మొక్కను అందజేసి, పండ్లు, స్వీట్లు ఇచ్చి, శాలువాతో సన్మానించారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించి, పాల్వంచకు కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని ఆలయ కమిటీ సభ్యులు ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త శివలెంక అశ్విని కుమార్, కమిటీ సభ్యులు శనగ రామచందర్ రావు, సమ్మిడి జనార్ధన్ రెడ్డి, సంగ్లోత్ రంజిత్, గంధం యాదగిరి, పోసారపు శ్రీను, జర్పుల లింగ్యా నాయక్, ఫారెస్ట్ శంకరన్న తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా శ్రేయస్సు కోసం 99 రోజుల ప్రత్యేక కార్యాచరణ అమలు...

- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ
- పిల్లల సంక్షేమ పర్యవేక్షణకు గ్రామ చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ఏర్పాటు
- ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయాలి
- బోనకల్ మండలం ముష్టికుంట్ల గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభలో పాల్గొన్న అదనపు కలెక్టర్



**బోనకల్, ప్రభాతవార్త :** ప్రజా శ్రేయస్సు కోసం 99 రోజుల ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తున్నామని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తెలిపారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, బోనకల్ మండలం ముష్టికుంట్ల గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన గ్రామ సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ..స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ.. ప్రభుత్వం నుంచి అమలు చేస్తున్న వివిధ పథకాలు, ప్రభుత్వం అమలు చేయబోయే వివిధ పథకాలను వివరించేందుకు గ్రామ సభ ఏర్పాటు చేసుకున్నట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రతి ఇంటికి 5 లక్షల బీమా కల్పించే దిశగా ప్రభుత్వం ఇందిరమ్మ బీమా పథకం ప్రవేశ పెడుతుందని అన్నారు.నూతన రేషన్ కార్డుల పంపిణీ, ఇందిరమ్మ ఇండ్లు, మహిళా సంఘాలకు వడ్డీ లేని బ్యాంకు లింకేజీ రుణాలు వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. వివిధ శాఖల ద్వారా గ్రామంలో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాల గురించి కూడా గ్రామసభలో చర్చ జరుగుతుందని అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం పేరిట ప్రభుత్వం 99 రోజుల ప్రత్యేక కార్యాచరణ తీసుకుందని అన్నారు. వైద్య శాఖ, రోడ్డు భద్రత, మహిళా సంక్షేమం, యువజన క్రీడా శాఖ, త్రాగునీటి సరఫరా, వ్యవసాయం వంటి వివిధ శాఖల ద్వారా జూన్ 12 వరకు వివిధ కార్యక్రమాలు అమలు చేయడం జరుగుతుందని అన్నారు. వైద్య శాఖ ద్వారా నిర్వహించే కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక హెల్త్ క్యాంపు నిర్వహణ, గ్రామాలలో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు పాటించడం వంటి కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. ఏప్రిల్ 13 నుంచి 18 వరకు అరైవ్ అలైవ్ ప్రోగ్రాం ద్వారా రోడ్డు భద్రతా ప్రమాణాలపై అవగాహన కల్పన, ప్రమాదాలు అధికంగా జరిగే బ్లాక్ స్పాట్ గుర్తించి అక్కడ అవసరమైన మరమ్మత్తు పనులు చేపట్టాలని అన్నారు. గ్రామ అభివృద్ధి కోసం ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని, మనకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వచ్చే నిధులు దృష్టిలో ఉంచుకొని రాబోయే 5 సంవత్సరాలలో ఎటువంటి కార్యక్రమాలు చేపట్టాలో ప్రాధాన్యత ప్రకారం ఎంపిక చేసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. సంక్షేమ కార్యక్రమాల అమలులో భాగంగా లబ్దిదారులకు లబ్ది చేకూరే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. గ్రామాలలో ఏఎన్ఎం, ఆశా, తల్లితండ్రులు, సర్పంచ్, ఉపసర్పంచ్, ప్రజా ప్రతినిధులు ఆధ్వర్యంలో గ్రామ చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ఏర్పాటు చేయాలని, బాల్య వివాహాలను అడ్డుకోవడం, పిల్లలందరూ చదువుకునేలా చూడటం, పిల్లలకు మంచి పోషకాహారం అందేలా చూడటం వంటి చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. పాఠశాలల వద్ద కోతుల సమస్య పరిష్కరించడం కోసం దశల వారీగా సోలార్ ఫెన్సింగ్ పంచాయతీ నిధులతో ఏర్పాటు చేయాలని అన్నారు. మన పిల్లల భవిష్యత్తు చాలా కీలకమని, పిల్లలు ఎట్టి పరిస్థితుల్లో డ్రగ్స్ వంటి వాటికి అలవాటు పడవద్దని, బయట ఇచ్చే చాక్లెట్, చిరు తిండ్లను పిల్లలు తినకుండా అవగాహన కల్పించాలని అన్నారు. అనంతరం గ్రామసభలో పంచాయతీ పరిధిలో ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల ద్వారా లబ్ది పొందిన ప్రజల వివరాలు ప్రదర్శించి, లబ్ధిదారుల అభిప్రాయాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో బోనకల్ మండల ఎంపిడివో రమాదేవి, తహసీల్దార్ రమాదేవి, ముష్టికుంట గ్రామ సర్పంచ్ పిల్లలమర్రి నాగేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి ఎస్కె. సైదులు, ఎఇఓ త్రివేణి, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




## విజయవంతమైన గ్రామసభలు

- మున్సిపాలిటీ వార్డులో గ్రామపంచాయతీలలో కొనసాగిన సభలు

మధిర ఏప్రిల్ 2 ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి నివేదిక కార్యక్రమం లో భాగంగా గురువారం గ్రామసభలు కొనసాగాయి. మధిర మున్సిపాలిటీ పరిధిలో వార్డు వార్డు ల స్థాయిలో వార్డ్ ఆఫీసర్లు కౌన్సిలర్లు స్థానిక నాయకులు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. అలాగే గ్రామాలలో గ్రామ సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు వార్డు సభ్యులు గ్రామసభలలో పాల్గొని ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరించారు. మున్సిపాలిటీ పరిధిలో ఇల్లందులపాడు గ్రామంలో నిర్వహించిన గ్రామ సభలో చైర్పర్సన్ సామినేని సుజాత మాట్లాడుతూప్రజలకు ఏ దేశంలో ఏ రాష్ట్రంలో ఏ ప్రభుత్వం ఇవ్వలేనన్ని సంక్షేమ పథకాలు మన దేశంలో మన తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే సంక్షేమ పథకాలు అందిస్తున్నదని అన్నారు. సంక్షేమ పథకాలు అర్హులకు అందించాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ఆమోదం కోసం వార్డు సభ్యులు గ్రామసభలను నిర్వహిస్తున్నదని అన్నారు..పదేళ్ల క్రితం నాడు కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు,రేషన్ కార్డులు అందించిం దని,రాష్ట్రం ఏర్పడిన తర్వాత పదేళ్లు పాలించిన గత పాలకులు తెలంగాణ ప్రజలకు చేసింది ఏమీ లేదన్నారు.మళ్లీ నేడు కాంగ్రెస్ ప్రభుత్వమే కొత్త రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్లు, ఉచిత బస్సు,సన్న బియ్యం,రైతు భరోసా,200 యూనిట్ల ఉచిత కరెంట్,కళ్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్,తదితర సంక్షేమ పథకాలు అందిస్తోందని ఆమె అన్నారు.

**- ప్రతి కుటుంబానికి 5 లక్షల బీమా**

ప్రపంచంలో ఏ దేశానికి ఏ రాష్ట్రానికి సాధ్యం కానీ రీతిలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా అనే మహత్ర పథకానికి కాంగ్రెస్ ప్రభుత్వ బడ్జెట్లో అంకురార్పణం చేసింది అని చైర్ పర్సన్ సామినేని సుజాత తెలిపారు.ఈ పథకం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జూన్ 2న ప్రారంభమవుతుందని రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి పథకం వర్తిస్తుందని అన్నారు.కుటుంబ పెద్ద మరణిస్తే ఆ కుటుంబం వీధిన పడకుండా ఇందిరమ్మ జీవిత బీమా పథకం ద్వారా ఆ కుటుంబానికి 5 లక్షల రూపాయలు బీమా సొమ్ము ప్రభుత్వం చెల్లిస్తుందని తెలిపారు.ఈ పథకం తెలంగాణలో బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఒక వరంగా మారుతుందని,ఇందిరమ్మ కుటుంబ జీవిత పథకం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్ట మరింత పెంచిందని చైర్మన్ సుజాత అన్నారు.అనంతరం వార్డు సభలో ప్రభుత్వ పథకాల జాబితాను అధికారులు చదివి ప్రజలకు వినిపించారు.పేర్లు లేని వారు కొత్తగా దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# వార్త ఎఫెక్ట్

- కదిలిన శిశు సంక్షేమ శాఖ అధికారులు
- ఇటుక బట్టీల వద్ద పిల్లల పరిస్థితిపై ఆరా
- తల్లిదండ్రులకు అవగాహన, యజమానులకు హెచ్చరికలు

ముదిగొండ ప్రభాతవార్త, ఏప్రిల్ 2:







వార్త

ఇటుక బట్టీలలో బాల కార్మికుల వెట్టి చాకిరి

ఇటుక బట్టీలలో బాల కార్మికుల వెట్టి చాకిరి అనే శీర్షికతో ప్రభాతవార్త జాతీయ దినపత్రికలో గురువారం ప్రచురితమైన వార్తకు స్పందించిన శిశు సంక్షేమ శాఖ అధికారులు రంగంలోకి దిగారు. శిశు అభివృద్ధి ప్రాజెక్టు అధికారి (సీడీపీఓ) కమల ప్రియ, సహాయ సీడీపీఓ, అంగన్వాడీ టీచర్లు ఇటుక బట్టీలను సందర్శించి అక్కడ పనిచేస్తున్న కార్మికుల పిల్లల పరిస్థితిని పరిశీలించారు. సంఘటనా స్థలంలోనే బాధిత కుటుంబాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చి ఇటుక బట్టీలలో పనిచేస్తున్న తల్లిదండ్రులకు పిల్లల విద్య, ఆరోగ్యం పై అవగాహన కల్పించారు. "పిల్లలను తప్పనిసరిగా పాఠశాలకు పంపాలి గానీ పనిలో పెట్టకూడదు" అని సూచించారు. బాల కార్మికులను పనిలో పెట్టుకుంటే చట్టపరమైన చర్యలు తీసుకుని క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని యజమానులను హెచ్చరించారు. అక్కడ ఉన్న పిల్లల వివరాలను నమోదు చేసిన అధికారులు, 3 నుండి 6 సంవత్సరాల మధ్య వయస్సు గల ప్రీస్కూల్ పిల్లలు ముగ్గురు, 6 సంవత్సరాల లోపు ఇద్దరు చిన్నారులు ఉన్నట్లు గుర్తించారు. వీరిని అంగన్వాడీ కేంద్రానికి వచ్చి పేర్లు నమోదు చేయాలని తల్లిదండ్రులకు సూచించారు.అదేవిధంగా కిశోర బాలికలను ఏడబ్ల్యూసీ కు పంపిస్తామని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా బాల కార్మికత్వ నిర్మూలనకు అందరూ సహకరించాలని శిశు సంక్షేమ శాఖ అధికారులు పిలుపునిచ్చారు.

# ప్రచార లోపంతో వెలవెలబోయిన గ్రామసభలు

- సామాన్య ప్రజల గైర్హాజరు
- అధికారుల వైఫల్యం, ప్రజాప్రతినిధుల

## నిర్లక్ష్యం

ముదిగొండ ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గ్రామసభలు అనుకున్న ఫలితాలను ఇవ్వలేక వెలవెలబోయాయి. ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహించిన ఈ సమావేశాలు అధికారుల నిరక్ష్యం, ప్రజాప్రతినిధుల అలసత్వంతో నిర్వీర్యమయ్యాయి.మండలంలోని 25 పంచాయతీల్లో నాలుగు ఐదు మినహా మిగతా గ్రామాల్లో గ్రామసభల నిర్వహణపై సరైన సమాచారం ప్రజలకు చేరలేదు. ఫలితంగా గ్రామసభలు జరుగుతున్న విషయం చాలామందికి తెలియకుండానే సమావేశాలు పూర్తయ్యాయి.గ్రామసభలకు సామాన్య ప్రజలు, ప్రభుత్వం నుండి లబ్ధి పొందిన లబ్ధిదారులు హాజరు కాకపోవడంతో సమావేశాలు ఖాళీ కుర్చీల మధ్యనే కొనసాగాయి. అంగన్వాడీ సిబ్బంది, ఆశా వర్కర్లు, డ్వాక్రా మహిళలు, వివిధ శాఖల ఉద్యోగులు, గ్రామ నాయకులు మాత్రమే పాల్గొన్నారు. వీటన్నిటికీ కారణంగ్రామాల్లో టమక వేయడం, లబ్ధిదారులను ప్రత్యక్షంగా ఆహ్వానించడం వంటి ప్రచార చర్యలు చేపట్టాల్సిన అధికారులు, గ్రామపంచాయతీ సిబ్బంది తమ బాధ్యతలను విస్మరించారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. కేవలం సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెట్టడానికే పరిమితమయ్యారని స్థానికులు అంటున్నారు.ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించడం, ప్రభుత్వం నుండి లబ్ధి పొందిన లబ్ధిదారుల అభిప్రాయాలు సేకరించడం, గ్రామ సమస్యలను గుర్తించడం వంటి ముఖ్య లక్ష్యాలు నెరవేరకపోవడంతో కార్యక్రమం అసలు ఉద్దేశం నీరుగారినట్లు అయింది.గ్రామసభల నిర్వహణపై



ఉన్నతాధికారులు సమీక్ష నిర్వహించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలు ప్రజలకు చేరువయ్యేలా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని అభిప్రాయపడుతున్నారు.

# గ్రంథాలయ పబ్లిక్ రీడింగ్ రూమ్ ఏర్పాటు

## - ప్రారంభించిన జిల్లా గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు



కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త:



గ్రంథాలయలు దేవాలయాలని గ్రంథాలయాలు ఉపయోగించుకోవడం వల్ల మనిషి సమాజంలో ఒక మంచి ఆలోచనపరుడుగా మారడానికి గ్రంథాలయాలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు అన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ భద్రాద్రి కొత్తగూడెం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా సుజాతనగర్ మండలం సర్వారం గ్రామంలో గ్రామపంచాయతీలో నూతన గ్రంథాలయం పబ్లిక్ రీడింగ్ రూమ్ ఏర్పాటు చేసారు. అత్యంత చొరవ తీసుకొని పబ్లిక్ రీడింగ్ రూమ్ మంజూరు చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థినీ విద్యార్థులకు భవిష్యత్తు పునాదులు వేసుకోవడానికి మార్గాలు అని సమాజంలో ఒక మనిషి మంచి వ్యక్తిత్వం అలవర్చుకోవాలంటే గ్రంథాలయాలు అందులో ఉండే పుస్తకాలు పాత్ర అతి ముఖ్యమైనది అని పసుపులేటి వీరబాబు అన్నారు. అత్యంత చొరవ తీసుకొని గ్రంథాలయ ఏర్పాట్లు చేశారు. పబ్లిక్ రీడింగ్ రూమ్ ఏర్పాటుకు గ్రంథాలయ కార్యదర్శి కే కరుణ కుమారి సహాయ సహకారాలను అందించారు. సర్వారంలో గ్రంథాలయాలు ఏర్పాటు చేయటం సంతోషంగా ఉంది అని సర్పంచ్ సునీత సంతోషాన్ని వ్యక్తపరిచారు.గ్రంథాల ఏర్పాటు చేయడంతో పని పూర్తి కాలేదని పౌరులు గ్రామ ప్రజలు దాన్ని వినియోగించుకున్నప్పుడే దానికి సార్ధకత ఏర్పడుతుందని అన్నారు, గ్రంథాలయ అభివృద్ధికి దాతలు ముందుకు రావాలని పుస్తకాలు అందించి సమాజ అభివృద్ధి పాటుపడాలని వీరబాబు సూచించారు. టిపిసిసి జనరల్ సెక్రెటరీ నాగ సీతారాములు మాట్లాడుతూ... గ్రంథాలయ అభివృద్ధిలో వీరబాబు చేయుచున్న అభివృద్ధి రాష్ట్రంలోని మంచి పేరు పొందిందని, గ్రంథాలయాలు ఏర్పాటు చేయడం అభినందనీయం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్వారం సర్పంచ్ సునీత, సహకార సొసైటీ మాజీ చైర్మన్ మంద వీర హనుమంతు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాంబాబు, ఆఫీస్ ఇంచార్జ్ నవీన్ కుమార్ గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# గ్రామ సభలతోనే ఐదేళ్ల కాలం వెళ్లదీస్తారా..?

## - ప్రజల నుంచి ఎన్నిసార్లు దరఖాస్తులు స్వీకరిస్తారు

## - మాజీ మునిసిపల్ ఛైర్పర్సన్ కాపు సీతాలక్ష్మి

కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త:



గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీలు, 420 హామీలు అమలు చేయడం మాని గ్రామ సభల పేరుతో కాలయాపన చేస్తోందని కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మి ఫైరయ్యారు. గ్రామ సభలతోనే ఐదేళ్ల కాలం వెళ్లదీసేలా ఉన్నారని ఎద్దేవా చేశారు. ప్రభుత్వం ఏర్పాటైన నాటి నుంచి ఇప్పటికి మూడుసార్లు ప్రజాపాలన పేరుతో దరఖాస్తులు స్వీకరించారని తెలిపారు. స్వీకరించిన దరఖాస్తుల పరిష్కారంలో మాత్రం ప్రభుత్వం విఫలమైందని మండిపడ్డారు. ఈరోజు కొత్తగూడెం నియోజకవర్గ వ్యాప్తంగా జరిగిన గ్రామసభల్లో తిరిగి ప్రజల నుంచి దరఖాస్తులు కోరడం హాస్యాస్పదంగా ఉందన్నారు. గతంలో స్వీకరించిన దరఖాస్తులు ఎక్కడికి వెళ్లాయని ప్రశ్నించారు. ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించిన తర్వాత జవాబుదారీగా ఉండాలని తెలియదా అని అడిగారు. గ్రామసభ నిర్వహించిన ప్రతిసారి పథకం కావాలంటే అప్లై చేసుకోవాలని చెప్పడంతో ఈ ప్రభుత్వంపై ప్రజలు నమ్మకాన్ని కోల్పోయారని స్పష్టం చేశారు. సభలు, సమావేశాలు మాని ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తే అన్ని సమస్యలు పరిష్కారం అయినట్లే అని కాంగ్రెస్ ప్రభుత్వానికి సూచనలు చేశారు.

# 58వ డివిజన్లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక సభ...

కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త:





58 వ డివిజన్ లో జరిగిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్ కార్యాచరణ నిర్వహించారు. ఇందులో భాగంగా గురువారం 58వ డివిజన్ కార్పొరేటర్ మొహమ్మద్ దావూద్ ఆధ్వర్యంలో వినాయక మిత్రమండలి మండపంలో వార్డు సభ నిర్వహించారు. గత రెండు సంవత్సరాల మూడు నెలల కాలంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను సంక్షేమ పథకాలను అభివృద్ధి పనులను, రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన సందేశాన్ని వివరించి స్థానిక ప్రజల నుంచి భిన్న అభిప్రాయాలు డివిజన్ సమస్యలను చర్చించి పలు అంశాలు సేకరించడం జరిగింది. ఇందిరమ్మ ఇల్లులు, కొత్త రేషన్ కార్డు, వృద్ధాప్య పెన్షన్లు, వికలాంగుల పెన్షన్లు, ఇతర అంశాలపై సమాచారం తీసుకోవడం జరిగింది. స్పెషల్ ఆఫీసర్ మిన్హాజ్ అహ్మద్, వార్డు ఇంచార్జ్ ఆఫీసర్ ఈ రాజేశ్వరరావు, మాజీ కౌన్సిలర్ వాస భారతి, ఐఎన్టీయూసీ జనరల్ సెక్రెటరీ పీతాంబరం రావు, సీనియర్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు సయ్యద్ షకీల్, సిపిఎం ఫ్లోర్ లీడర్ సత్యనారాయణ, ఆర్పి తిరుపతమ్మ, అంగన్వాడి టీచర్లు శేష కుమారి, జ్యోతి, షబానా, ఏఎన్ఎం, ఆశా వర్కర్లు, డివిజన్ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి...

## - మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంస్ మాజీ చైర్మన్ కొత్వాల

పాల్వంచ టౌన్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త:



రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టే పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా గురువారం పాత పాల్వంచ 46వ డివిజన్లో కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి అధ్యక్షతన కమ్యూనిటీ హాల్ వద్ద వార్డు సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కొత్వాల మాట్లాడుతూ... గత ఎన్నికల్లో హామీ ఇచ్చిన ఆరు గ్యారంటీలను ఒక్కొక్కటిగా ప్రభుత్వం చేపడుతున్నదన్నారు. ప్రభుత్వం చేపట్టే సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కొత్వాల కోరారు. ఈ కార్యక్రమంలో 46వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి, వార్డు ఆఫీసర్ ఫిట్టర్ శ్రీను, వర్క్ ఇన్స్పెక్టర్ తాళ్ళూరి రామజోగి, ఆర్పీ నాగమణి, అరుణ, పుష్ప, అంగన్వాడీలు రాజ్యలక్ష్మి ్మ, పద్మ, నాగమణి, ఎలక్ట్రికల్ కిరణ్, రమేష్, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా మహా పడిపూజ మహోత్సవం

## - గురుస్వాములు, దాతలను సత్కరించిన కొత్వాల

పాల్వంచ టౌన్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త:



తెలంగాణా రాష్ట్రంలోనే పేరొందిన అయ్యప్పస్వామి దేవాలయంగా కీర్తింపబడుతున్న పాల్వంచ అయ్యప్పస్వామి దేవాలయంలో అయ్యప్పస్వామి జన్మదినం సందర్భంగా బుధవారం మహా పడి పూజ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. దేవాలయం ప్రధాన పూజారి మాధవన్ నంబూద్రి, పూజారులు బృందావనం నర్సింహమూర్తి, నగేష్ ఆచార్యులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, మహాపడి పూజ నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాల్లో దేవస్థానం కమిటీ చైర్మన్, రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, సతీమణి 46వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి దంపతులు పాల్గొని పూజలు చేశారు. ఈ సందర్భంగా గురుస్వాములు, పూజారులను, దాతలను కొత్వాల శాలువాలతో సన్మానించారు. అనంతరం భజనా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో దేవాలయం కమిటీ సభ్యులు కనగాల రాంబాబు, కార్పొరేటర్లు సీరపు సుగుణ, చెరుకు భాగ్యలక్ష్మి ్మ, ఉత్సవ నిర్వాహకులు చావా కిషోర్, మారుతి నాగేశ్వరరావు, కేశబోయిన కోటేశ్వరరావు, రామాచారి, చారి, రాము, బాబూ చారి, మహేష్ కుమార్, మల్లాల నాగేందర్, భట్టు మంజుల, పావని, పుప్పాల వెంకటేశ్వర్లు, రెడ్డిమళ్ల మణికంఠ, రామారావు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# పాలకులం కాదు.. ప్రజా సేవకులం

## - కార్పొరేటర్ జల్లి శ్రీలక్ష్మి

కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త:



ప్రజా ప్రభుత్వం రాష్ట్రంలో బాధ్యతలు స్వీకరించి ఆర్థిక సవాళ్లను అధిగమిస్తూ, గత పాలకుల తప్పిదాలను సరిచేస్తూ సంక్షేమం, అభివృద్ధి విషయంలో రాజీపడకుండా ప్రజలకోసం పని చేస్తోంది అని కార్పొరేటర్ జల్లి శ్రీలక్ష్మీ ్మ అన్నారు. 28వ డివిజన్ గొల్లగూడెం రైల్వే కాలనీలోని వినాయకుడు మండలం గురువారం వార్డు సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... మేం పాలకులం కాదని... సేవకులం అన్న భావనతో ప్రజల ఆకాంక్షలు, అవసరాలే కేంద్ర బిందువుగా నిత్యం శ్రమిస్తున్నాం అన్నారు. ప్రతి నిర్ణయంలో ప్రజల మేలు, సామాజిక బాధ్యత, రాష్ట్ర భవిష్యత్తు దృష్టిలో పెట్టుకుంటున్నాం. మున్సిపల్ ఎన్నికల్లో విజయంతో ప్రజా పాలనకు మీ ఆమోదం, మద్దతు ప్రకటించారని మీరు ఇచ్చిన ఈ ఫలితాలు మా బాధ్యతను మరింత పెంచాయి వెల్లడించారు. ప్రభుత్వ పథకాలు అంటే కాగితాలపై కాదని ప్రజల జీవితాల్లో స్పష్టమైన మార్పు తేవాలన్నది సీఎం రేవంరెడ్డి ప్రభుత్వ సంకల్పం అని స్పష్టం చేశారు. ఆ ఉద్దేశంతోనే "ప్రజాపాలన ప్రగతిప్రణాళిక" పేరుతో కార్యక్రమాన్ని ప్రారంభించామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ స్పెషల్ ఆఫీసర్ సునీల్,యశోద, బస్తీ పెద్ దలు అడ్వకేట్ పలివేల సాంబశివరావు, గురువులు కంచం, నాగయ్య కంచం, మల మల్లికార్జున్, సురేష్ గౌడ్, మేడిపల్లి ప్రభాకర్, ఖాదర్ బాబా, డబ్ల్యూ బిజీ యూత్, పెద్ద ఎత్తున వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# తక్కువ ఖర్చుతో రోబోటిక్ కీలు, తొంటి మార్పిడి శస్త్రచికిత్సలు

**- విలేకరుల సమావేశంలో సోమాజిగూడ యశోద ఆసుపత్రి వైద్యులు**

**ఖమ్మం వైద్య విభాగం,ఏప్రిల్ 2(ప్రభాతవార్త):**

హైదరాబాద్ నగరం సోమాజిగూడ యశోద ఆసుపత్రి లో మోకాళ్ళు లేదా తుంటి నొప్పితో బాధ బాధపడుతున్న వారికి అతి తక్కువ ఖర్చుత రోబోటిక్ కీలు మార్పిడి శస్త్రచికిత్సలు విజవంతం గా నిర్వహించామని ఆసుపత్రి డాక్టర్ డా.అభిషేక్ బర్లీ,డాక్టర్ విక్రమ్ కుమార్,డాక్టర్ శ్రీధర్, తెలిపారు.గురువారం స్థానిక యశోద మెడికల్ సెంటర్ లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.డాక్టర్ అభిషేక్ బర్లీ మాట్లాడుతూ... రోబోటిక్ కీలు మార్పిడి శస్త్రచికిత్సలలో 10 సంవత్సరాలకు పైగా అనుభవం కలిగిన యశోద హాస్పిటల్ హైదరాబాద్ సోమాజిగూడ కి చెందిన ప్రముఖ కీలు మార్పిడి శస్త్రచికిత్స అర్ధరోస్కోపీ, ట్రామా నిపుణులు డా.అభిషేక్ బర్లీ మాట్లాడుతూ ఇటీవలే కాలంలో ఖమ్మం ప్రాంతం నుండి పి సురోచనా,టీ దేవచ్చమ్మ విపరీతమైన మోకాళ్ళ నొప్పితో, బి రాజు తుంటి నొప్పితో బాధపడుతు యశోద హాస్పిటల్ సోమాజిగూడ కి రావడం జరిగిందని వారికి సర్జికల్ ప్రొఫైల్ చేసిన తర్వాత అధునిక సదుపాయలతో అతి తక్కువ ఖర్చుతో వైద్యం అందించమని తెలిపారు . ఒక్కసారి మోకాళ్ళు లేదా తుంటి మార్పిడి చేయించుకుంటే సుమారుగా 30 సంవత్సరాలు వరకు మళ్లీ ఆపరేషన్ తో పని లేకుండా ఉంటుందన్నారు . ఒక నెల వరకు ఫిజియోథెరపీ చేపించుకోవాలని సూచించారు . బాడీ ఫిట్నెస్ ను బట్టి



ఒకేసారి రెండు మోకాళ్ళకు ఒకసారి ఆపరేషన్ చేయొచ్చని పేర్కొన్నారు . చాలామంది ఆపరేషన్ ఫెయిల్ అయిద్దామో దాని వల్లన అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందేమో అని భయపడతారు అలాంటి అపోహాలు ఏమి పడద్దని ఆపరేషన్ చేసిన తర్వాత 24 గంటల్లో లేచి నడవచ్చని అన్నారు . ఆపరేషన్ చేయించుకున్న వారు కన్సల్టేషన్ డాక్టర్ కొరకు హైదరాబాద్ కు వెళ్లాల్సిన అవసరం లేకుండా ఖమ్మం చుట్టుపక్క పరిసరాల ప్రాంత వాసులకు ప్రతి నెల మొదటి గురువారం ఎమ్మెస్ (ఆర్థో) డాక్టర్ అందుబాటులో ఉంటారని కావున సద్వినియోగం చేసుకోవాలని కోరారు . ఈ కార్యక్రమంలో డ్పీ. జి విక్రమ్ కుమార్ , శ్రీధర్ రావు , బాల కృష్ణ , నవీన్ , నాగార్జున పాల్గొన్నారు .




# ప్రపంచ ఆటిజం అవగాహన దినోత్సవం

**- నగరంలో భారీ ర్యాలీ**

**ఖమ్మం టౌన్, ప్రభాతవార్త ఏప్రిల్ 2:**

ప్రపంచ ఆటిజం అవగాహన దినోత్సవం సందర్భంగా ఖమ్మం సాకార్ నగర్ ప్రాంతంలో గాయత్రి మానసిక దివ్యాంగుల సంస్థ ఆధ్వర్యంలో ఆటిజం అవగాహన ర్యాలీ నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బి ఆర్ ఎస్ నగర అధ్యక్షులు పగడాల నాగరాజు విచ్చేసి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు.ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ, ఆటిజం అవగాహన అంటే కేవలం తెలుసుకోవడం మాత్రమే కాకుండా, వారి ప్రపంచంలోకి ప్రవేశించి వారిని అర్థం చేసుకోవడం మన అందరి బాధ్యత అని అన్నారు. సమాజం ఆటిజం ఉన్న పిల్లలను ప్రేమతో, సహానుభూతితో చూసి వారికి అవసరమైన ప్రోత్సాహం అందించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో గాయత్రి మానసిక దివ్యాంగుల సంస్థ వ్యవస్థాపకులు చట్టు




నందిని లక్ష్మీ మ్రనారాయ మాట్లాడుతూ, ప్రతి ఆటిజం ఉన్న పిల్లలో ఒక ప్రత్యేకమైన ప్రతిభ దాగి ఉంటుందని, దాన్ని గుర్తించి ప్రేమతో ప్రోత్సహించడమే మన అందరి బాధ్యత అని అన్నారు,ఈ కార్యక్రమంలో సంస్థ సిబ్బంది సైదులు, మంజుల, నాగయ్య ,దేవా, షేక్ సత్తార్ మియా, కందాల వీరేందర్ తదితరులు పాల్గొన్నారు,


# ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి

**ఖమ్మం టౌన్, ప్రభాతవార్త, ఏప్రిల్ 2:**

ఖమ్మం నగర బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో లకారం ట్యాంక్ బండ్ పై ఉన్న సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి సందర్భంగా వారికి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.అనంతరం ఖమ్మం నగర పార్టీ అధ్యక్షుడు పగడాల నాగరాజు మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ తెలంగాణ గర్వించదగ్గ మహనీయుడు అని అన్నారు. సామాన్య ప్రజల హక్కుల కోసం, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పోరాడిన గొప్ప యోధుడు పాపన్న గౌడ్ అన్నారు. ఆయన చూపిన ధైర్యం, త్యాగం, నాయకత్వం నేటి యువతకు ఆదర్శమని గుర్తు చేశారు,అలాగే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ మహనీయుల జయంతులను కేవలం ఆచారంగా మాత్రమే నిర్వహిస్తూ, వారి ఆశయాలను అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. సామాన్య ప్రజల సంక్షేమం, బలహీన వర్గాల అభివృద్ధి, యువతకు ఉపాధి వంటి అంశాల్లో ప్రభుత్వం హామీలు ఇచ్చినా అమలు చేయడంలో విఫలమైందని అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాల ప్రకారం ప్రజలకు న్యాయం జరిగే విధంగా పాలన ఉండాలని, ప్రజల సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ ఖమర్,మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, రఘునాథపాలెం మండల పార్టీ అధ్యక్షుడు అజ్మీర వీరు నాయక్, కార్పొరేషన్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ మక్బూల్, మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షులు తాజుద్దీన్, ప్రచార కార్యదర్శి షకీనా, ఖమ్మం త్రీ టౌన్ యూత్ కన్వీనర్ మాటేటి కిరణ్, లింగన్న బోయిన సతీష్, పొదిలి నాగరాజు, ఆరింపుల వీరభద్రం, ఎస్సీ సెల్ ఒకటో పట్టణ ఎస్సీ సెల్ కన్వీనర్ నెమల కిషోర్,ఉబ్బనపల్లి నిరోషా, చిట్టెంశెట్టి పరమేష్, కోడి రెక్కల ఉమాశంకర్, కందాల వీరేందర్, బి ఆర్ టి యు ఆటో యూనియన్ నాయకుడు సత్తార్మియా, ఉస్మాన్,



రఫీ, గోగుల వీరన్న, నన్నే, కోటి, మదర్, తోడేటి లింగరాజు, నాగేశ్వరరావు, పోలే పొంగు వెంకట్, సాజిద్, కర్ణకోటి ఉపేందర్, కూచిపూడి కిషోర్, పిట్టల తిరుమల్ ,మాధవి, ప్రవీణ్, సందీ తదితరులు పాల్గొన్నారు.



# 5 న జరిగే బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను విజయవంతం చేయాలి

**- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**- ఉదయం 9.00 గంటలకు ఎన్టీఆర్ సర్కిల్ బైపాస్ రోడ్ లో గల డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలల అలంకరణ**

**- ఉదయం 10.30 గంటలకు అంబేద్కర్ భవన్‌లో జయంతి కార్యక్రమం**

ఖమ్మం ఏప్రిల్ 02ప్రభాతవార్త:

ఏప్రిల్ 5న జిల్లా కేంద్రంలో నిర్వహించు స్వర్గీయ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలలో ప్రజలు అధిక సంఖ్య లో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఒక ప్రకటనలో తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఏప్రిల్ 5న ఎన్టీఆర్ సర్కిల్ బైపాస్ రోడ్ లో గల డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి ఉదయం 9.00 గంటలకు పూల మాల అలంకరణ, ఉదయం 10.30 గంటలకు ఇల్లందు క్రాస్ రోడ్డు వద్దనున్న అంబేద్కర్ భవన్ లో నిర్వహించు డాక్టర్ బాబు జగ్జీవన్ జయంతి ఉత్సవంలో ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, ఉద్యోగులు, ఎస్సీ, బీసీ, ఎస్టీ సంఘ నాయకులు, అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# రేపు జాబ్ మేళా నిర్వహణ

**- జిల్లా ఉపాధి అధికారిణి మాధవి**

**ఖమ్మం విద్యా విభాగం ఏప్రిల్ 02, ప్రభాతవార్త:**

ఖమ్మం జిల్లాలోని నిరుద్యోగ యువకులకు ప్రైవేట్ రంగం భారత్ ఆటో టెక్ లో ఉద్యోగాలు కల్పించుటకు ఏప్రిల్ 4న (శనివారం) ఉదయం 10.00 గంటలకు ఖమ్మం శ్రీ శ్రీ సర్కిల్ వద్ద ఉన్న భారత్ ఆటో టెక్ నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారిణి ఎన్. మాధవి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.సేల్స్ ఎగ్జిక్యూటివ్ ఉద్యోగానికి ఇంటర్, సేల్స్ టీమ్ లీడర్స్ ఉద్యోగానికి ఏదేని డిగ్రీ, యూజ్డ్ కార్ ఎవల్యూటర్స్ ఉద్యోగానికి మెకానికల్ డిప్లొమా, మెకానికల్ బి టెక్, కంప్యూటర్ ఆపరేటర్స్ ఉద్యోగానికి ఏదేని డిగ్రీ అర్హత గల వారు అర్హులని, ఎంపికైన వారికి వేతనం 12 వేల నుండి 17 వేల వరకు ఉంటుందని తెలిపారు. మొత్తం 26 ఉద్యోగ ఖాళీల భర్తీకి గాను జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు, ఇట్టి ఉద్యోగ ఖాళీలు ఖమ్మం, సత్తుపల్లి, మధిర ప్రాంతాల్లో ఉంటాయని, ఆసక్తి అర్హత గల 20 నుండి 32 సంవత్సరాల వయస్సు గల నిరుద్యోగ యువకులు తమ విద్యార్హతల సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలతో జాబ్ మేళాకు హాజరు కావాలని జిల్లా ఉపాధి అధికారిణి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# పేద కిడ్నీ బాధితులకు ఆర్థిక సహాయం

**- శ్రీ మిత్ర చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు విశ్వాసం రావు**

**ఖమ్మం అర్బన్,ఏప్రిల్ 2(ప్రభాతవార్త):**

వార్షిక ఆదాయం తక్కువ ఉండి కిడ్నీ వ్యాధి తో భాధ పడుతున్న పేద కుటుంబాల వైద్యం కోసం మా మిత్ర చారిటబుల్ ట్రస్ట్ లక్ష వరకు ఆర్థిక సహాయం అందుస్తున్నదని ట్రస్ట్ అధ్యక్షులు విశ్వాసం రావు తెలిపారు.తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం చే రిజిస్ట్రేషన్ అయిన శ్రీ మిత్ర ఛారిటబుల్ ట్రస్టు (ర్జి: తీరీ।జు 80/2025) దీర్ఘకాలం నుండి కిడ్నీ సమస్యతో అనగా డయాలసిస్ తో చేయించుకొనే వారు, పేద కుటుంబాల వారు అనగా అత్యల్ప ఆదాయం అనగా నెలకు కనీసం పదివేల రూపాయల వరకు మాత్రమే సంపాదన పరులైతే అలాంటి వారిని పరిశీలించి వారికి మా ట్రస్టు ద్వారా ఒక లక్ష రూపాయలు దశల వారీగా ట్రస్టు నిధుల లభ్యత మరియు ట్రస్టు విచక్షణా నిర్ణయాధికారానుసారంగా సహాయం అందించాలనే విషయము పరిశీలనలో ఉన్నదన్నారు.ఆసక్తి గల వారు మా ట్రస్టు యొక్క వాట్సాప్ నెంబరుకు (9182737969) డాక్టర్ ప్రిస్క్రిప్షన్ ఆధార కార్డు పంపగలరు. ట్రస్టు పరిశీలనలోకి వచ్చినట్లయితే మీకు తక్షణమే మీరు మాకు పంపిన ఫోన్ నెంబర్కు మెసేజ్ ద్వారా గాని లేదా ఫోన్ ద్వారా గాని తదుపరి వివరాలు తెలియజేస్తామన్నారు.మా పరిశీలనలోకి వచ్చిన వారికి మాత్రమే తగిన సమాచారం అనగా వివరణ పత్రాలు తదితర సమాచారం తెల్పబడునని శ్రీమిత్ర చారిటబుల్ ట్రస్ట్ ఇంఛార్జి చైర్మన్ శ్రీ.విశ్వాస్ రావు,తదితరులు తెలియజేశారు . ఇది కేవలము ట్రస్టు వారి స్వంత సహాయ పథకము.ప్రభుత్వ పథకాలకు మాకు సంబంధము లేదని అన్నారు.కావున నిరుపేదలు వినియోగించుకోవాలని కోరారు . ఈ కార్యక్రమంలో యం వెంకటేశ్వరరావు , జి నాగేశ్వరావు లు పాల్గొన్నారు .




## ప్రజా పాలన ప్రభుత్వంలో ఆనందంగా ప్రజలు

**- అర్హులైన ప్రతి దరఖాస్తుదారునికి ఇందిరమ్మ ఇల్లు**

**- ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం**

**- మణుగూరు మండలంలోని గ్రామసభలో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**







**మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 02:**

ప్రజా పాలన ప్రభుత్వం వచ్చిన తర్వాత అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఆనందంగా ఉన్నారని పి నపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన గురువారం మణుగూరు మండలం సమిసింగారం గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక గ్రామ సభలో పాల్గొని మాట్లాడారు. ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాలు అందుతున్నాయని అన్నారు. అర్హులైన ప్రతి దరఖాస్తుదారునికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వటం జరుగుతుందన్నారు. ఈ నెలలోనే కొత్త ఇండ్లు ఇవ్వటం జరుగుతుందన్నారు. మణుగూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో అద్భుతంగా వైద్య సేవలు అందుతున్నాయి అన్నారు. అంగన్ వాడి, ఆశా వర్కర్ల సమస్యలను రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానన్నారు. మహాలక్ష్మి ్మ పథకంతో ఆడబిడ్డలు సంతోషంగా ప్రయాణం చేస్తున్నారని ఇందుకోసం పూర్తి సహాయ సహకారాలు అందజేస్తున్న ఆర్టీసీ డ్రైవర్లకు, కండక్టర్లకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. మణుగూరులో కొత్తగా బస్టాండ్ నిర్మాణం కోసం రూపాయలు ఆరు కోట్ల నిధులు మంజూరు వచ్చాయన్నారు. కొత్త బస్సులు కూడా రానున్నాయని అన్నారు. ప్రజా పాలన ప్రభుత్వం అన్నింటా మహిళలకు పెద్దపీట వేస్తుంది అన్నారు. పినపాక నియోజకవర్గంలో వివిధ శాఖల అధికారులు నియోజకవర్గ అభివృద్ధికి చేస్తున్న కృషిని అభినందిస్తూ ప్రతి దరఖాస్తును శ్రద్ధగా స్వీకరించి, వాటిపై తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. అన్ని రకాల సమస్యలను పరిష్కరించటమే ప్రభుత్వ ధ్యేయమని ఆయన తెలిపారు. తొలుత గ్రామ ప్రజలతో స్నేహపూర్వకంగా ముచ్చటిస్తూ వారి సమస్యలను నేరుగా తెలుసుకుని, ప్రభుత్వ పథకాల అమలు పరిస్థితిని సమీక్షించడం తో పాటు ప్రజల సమస్యలను శ్రద్ధగా విని వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో తహసీల్దార్ అద్దంకి నరేష్, స్పెషల్ ఆఫీసర్ స్వర్ణ లత లెనినా, ఎంపీవో పి.వెంకటేశ్వరరావు, మిషన్ భగీరథ ఏఈ అరుంధతి, ఏ ఈ వో హారిక, ఎలక్ట్రికల్ ఏ ఈ లారెన్స్, ఐ సీ డీ ఎస్ సూపర్వైజర్ భద్రమ్మ, మణుగూరు ఏరియా ప్రభుత్వ అస్పత్రి సూపరింటెండెంట్ గౌరీ ప్రసాద్, ఏపీఎం ఐకేపీ సత్యనారాయణ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిరినాకి నవీన్, టౌన్ అధ్యక్షులు శివ సైదులు, 14 టైర్ అధ్యక్షులు దుగ్గంపూడి ఈశ్వర్ రెడ్డి, సింగారం సర్పంచ్ కలబోయిన మాధవరావు, ఉప సర్పంచ్ గాండ్ల సురేష్, వార్డు సభ్యులు రహీం పాషా, మాదాటి రాజేష్, ఏర్పుల నరేష్, కొలపిన్ని మానస, కృష్ణవేణి, శ్రీదేవి, మంగతాయారు, మహిళా అధ్యక్షురాలు కూరపాటి సౌజన్య, మాజీ సర్పంచ్ లు కాటబోయిన నాగేశ్వరరావు, దొబ్బల వెంకటప్పయ్య, గణేష్ రెడ్డి, మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## ప్రతి గ్రామ పంచాయతీలో అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

**- పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**

**మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 02:**




మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో గురువారం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఐటిడిఎ – పంచాయతీ రాజ్ శాఖల సమన్వయంతో గ్రామాభివృద్ధికి దిశానిర్దేశం సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రతి గ్రామ పంచాయతీలో జరుగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేయాలనే లక్ష ్యంతో పని చేయాలన్నారు. తొలుత గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, పెండింగ్ పనులు, ప్రజలకు అందుతున్న మౌలిక సదుపాయాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా తాగునీరు, రహదారులు, పారిశుద్ధం, విద్యుత్ వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామ పంచాయతీలో ప్రభుత్వ పథకాలు సక్రమంగా అమలు కావాలని, అర్హులందరికీ లబ్ధి చేకూరేలా అధికారులు కృషి చేయాలనిఅన్నారు. అభివృద్ధి పనుల్లో నాణ్యత, పారదర్శకత పాటిస్తూ ఎలాంటి ఆలస్యం లేకుండా పూర్తి చేయాలని, ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు సహాయ ఉపకరణాలు పంపిణీ

**మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 02:**



మణుగూరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గురువారం దివ్యాంగులకు సహాయ ఉపకరణాలను పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ. మహిళా, శిశు, దివ్యాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఉపకరణాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు, అర్హులైన దివ్యాంగులకు స్కూటీలు, వీల్ చైర్లు, ట్రైసైకిళ్లు వంటి ఉపకరణాలను అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా మొత్తం రూ.28,70,000 విలువైన సహాయ ఉపకరణాలను 35 మంది లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ స్వర్ణలత లెనినా , తహసీల్దార్ ఏ.నరేష్, ఎంపీవో పి.వెంకటేశ్వరరావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిరినాకి నవీన్, సమితి సింగారం సర్పంచ్ కలబోయిన మాధవరావు, ఎస్ . గణేష్ రెడ్డి, భాగం రవి, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మెనూ ఉల్లంఘనపై ఆగ్రహం వ్యక్తం చేసిన కలెక్టర్

**- గిరిజన సంక్షేమ పాఠశాల హెచ్ఎం, వార్డెన్‌కు షోకాజ్ నోటీసులకు ఆదేశం**

**- విద్యార్థుల ఆహార విషయంలో రాజీ ఉండదు**

**- భద్రాద్రి జిల్లా కలెక్టర్ అంకిత్**

**అశ్వాపురం, ప్రభాతవార్త, మార్చి 02;**



అశ్వాపురం మండలంలో గురువారం జిల్లా కలెక్టర్ అంకిత్ విస్తృతంగా పర్యటిస్తూ విద్య, వైద్యం, సంక్షేమం, వ్యవసాయ రంగాలకు సంబంధించిన పలు కార్యక్రమాలను సమీక్షి ంచారు. ప్రజలకు అందుతున్న సేవలను ప్రత్యక్షంగా పరిశీలిస్తూ, సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. మొదటగా మల్లెలమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షల కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. పరీక్షల నిర్వహణ విధానం, ప్రశ్నపత్రాల పంపిణీ, భద్రతా ఏర్పాట్లు, విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను సమగ్రంగా పరిశీలించారు. పరీక్షలు పారదర్శకంగా, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా నిర్వహించాలనీ, విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశించారు. కేంద్రంలో తాగునీరు, విద్యుత్, శౌచాలయాల వంటి ప్రాథమిక సదుపాయాలను తనిఖీ చేసి, ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కేంద్రంలో మొత్తం 110 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా, ఒకరు గైహాజరైనట్లు అధికారులు తెలిపారు. పరీక్షల నిర్వహణలో ఇన్విజిలేటర్లు క్రమశిక్షణతో విధులు నిర్వర్తించాలని కలెక్టర్ సూచించారు. అనంతరం అశ్వాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్, మందుల గది, ల్యాబ్, ఇన్‌పేషెంట్, ఔట్‌పేషెంట్, వ్యాక్సినేషన్ విభాగాలను పరిశీలించారు. ఔషధాల నిల్వలు, ఎక్స్‌పైరీ తేదీలను నిశితంగా తనిఖీ చేసి, రోగులతో మాట్లాడి అందుతున్న సేవలపై సమాచారం సేకరించారు. ఒక రోగితో మాట్లాడిన సందర్భంగా, సరైన ఆహారం, వైద్యుల సూచనలు పాటించడం ద్వారా షుగర్‌ను నియంత్రించుకోవచ్చని సూచించారు. సిబ్బంది హాజరు, రికార్డుల నిర్వహణ, అత్యవసర సేవల అమలుపై కూడా సమీక్షి ంచి, ప్రజలకు నిరంతర, నాణ్యమైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. ఈ పర్యటన లో భాగంగా అశ్వాపురం మండలం గొందిగూడెం ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలుర ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ అంకిత్, పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ముఖ్యంగా మధ్యాహ్న భోజన పథకం అమలులో నిరక్ష ్యం బయటపడింది. నిర్దేశిత మెనూ ప్రకారం ఇవ్వాల్సిన క్యారెట్, ఎగ్ ఫ్రై అందించకపోవడాన్ని గమనించిన కలెక్టర్, “విద్యార్థులకు అందించే ఆహారంలో ఎలాంటి రాజీ ఉండకూడదు” అని స్పష్టం చేశారు. మెనూ పాటించకపోవడం పట్ల తీవ్ర



ఆగ్రహం వ్యక్తం చేశారు. పాఠశాల కిచెన్, కూరగాయల నిల్వ గది, స్టోర్ రూమ్‌ను పరిశీలించారు. కంప్యూటర్ ల్యాబ్‌లో శుభ్రత లేమి, మరుగుదొడ్ల నిర్వహణ అధ్వానంగా ఉండటంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థుల ఆరోగ్యం, పరిశుభ్రతపై ప్రభావం పడే అంశాలను అత్యంత ప్రాధాన్యతతో చూడాలని హెచ్చరించారు. ఈ నేపథ్యంలో పాఠశాల హెడ్‌మాస్టర్ రామారావు మరియు వార్డెన్‌పై నిర్లక్ష్యానికి సంబంధించి షోకాజ్ నోటీసులు జారీ చేయాలని, ఒక రోజు వేతనం కోత విధించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. పాఠశాలలో నిర్వహణలో ఎలాంటి నిరక్ష ్యం సహించబోమని స్పష్టం చేస్తూ, జిల్లాలోని అన్ని సంక్షేమ పాఠశాలల్లో మెనూ, పరిశుభ్రత, మౌలిక వసతుల అమలుపై అధికారులు కట్టుదిట్టమైన పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. విద్యార్థుల సంక్షేమం విషయంలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. అనంతరం నెల్లిపాక బంజర గ్రామంలోని జెఎన్‌జె అగ్రి ఫారంను సందర్శించిన కలెక్టర్, రైతులు విజయనిర్మల – క్రీస్తు రాజు దంపతులు సాగు చేస్తున్న ఆపిల్ బేర్, మల్బరీ తోటలను పరిశీలించారు. రైతులు తమ సాగు విధానాన్ని వివరించగా, కలెక్టర్ అభినందించారు. సాంప్రదాయ పంటలకే పరిమితం కాకుండా వైవిధ్యమైన పంటల సాగు ద్వారా రైతులు ఆదాయం పెంచుకోవాలని సూచించారు. డ్రిప్ ఇరిగేషన్, నేరుగా మార్కెటింగ్ వంటి ఆధునిక విధానాలను ప్రోత్సహించాలని అధికారులకు ఆదేశించారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట మండల ప్రత్యేక అధికారి ఇంతియాజ్ ఖాన్, అశ్వాపురం తహశీల్దార్ మణిధర్, ఎంపిడిఓ ముత్యాలరావు ప్రధానోపాధ్యాయులు గోపి వరప్రసాద్, మెడికల్ అధికారి సంకీర్తన, ఏఈవో రమ్యశ్రీ, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# మా కౌన్సిలర్ కనబడుటలేదు..!!

**- 23వ వార్డులో గ్రామసభ బహిష్కరణ.**

**- గ్రామ సభకు హాజరుకాని కౌన్సిలర్ కౌన్సిలర్ కనిపించట్లేదు అంటూ ఆగ్రహం.**

**- ఓట్లేసి గెలిపియమన్న కార్యకర్తలను, నాయకులను నిలదీసిన ప్రజలు..**

ఇల్లందు,ఏప్రిల్ 3, ప్రభాతవార్త:





99 రోజుల ప్రజా పాలనలో భాగంగా మున్సిపాలిటీ పరిధిలోని నిర్వహిస్తున్న గ్రామసభల నేపథ్యంలో 23వ వార్డులో గ్రామసభ నిర్వహించేందుకు వచ్చిన మున్సిపల్ సిబ్బందినీ స్థానిక ప్రజలు అడ్డుకున్నారు. గురువారం 23వ వార్డులు గ్రామ సభ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయగా ఈ సభకు వచ్చిన అధికారుల వద్దకు ప్రజలంతా భారీగా చేరుకొని మునిసిపల్ ఎన్నికల్లో గెలుపొందిన మా వార్డు కౌన్సిలర్ కొండపల్లి సరిత గెలుపొందిన నాటి నుండి నేటి వరకు మా వార్డులో పర్యటించిన సందర్భాలు లేకపోగా కనీసం కనిపించకుండా పోయిందని ఆచూకీ తెలపాలని అధికారులను కోరారు. దీనికి తోడు గ్రామసభకు కూడా హాజరు కాకుండా కేవలం అధికారులు, సిబ్బంది ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించడం ఏమిటంటు ప్రశ్నించారు. కౌన్సిలర్ వస్తేనే సభ నిర్వహించాలని అప్పటివరకు నిర్వహించవద్దని స్థానిక ప్రజలు పెద్దలు నాయకులు దాసరి రాజారామ్, సాయిరి రాజేశ్వరరావు, బండారి బిక్షపతి, ఉర్సు రామకృష్ణ, ఆడపు దామోదర్, ఈగ రాము, ఆవుల ప్రకాష్, కూరపాటి ఆదినారాయణ తదితరులు మున్సిపల్ అధికారులకు సూచించారు.

**- చైర్మన్ పదవి దగ్గక పోతే వార్డు ప్రజలు అవసరం లేదా....**

ఇతర ప్రాంతం నుండి వచ్చి ఇక్కడ ఎన్నికల్లో నిలబడి ఇక్కడ వార్డును అభివృద్ధి పథంలో నడిపిస్తానంటూ నేను గెలిస్తే మున్సిపల్ చైర్మన్ పదవి వస్తుందని వార్డు ప్రజలను నమ్మించి ఓట్లేసి గెలిపించుకున్న ఇక్కడి వార్డు కౌన్సిలర్ కొండపల్లి సరిత గెలుపొందిన తర్వాత రాజకీయ ఎత్తుగడల్లో భాగంగా తనకి చైర్మన్ పదవి దక్కకపోవడంతో వార్డుతో పాటు వార్డు ప్రజల సమస్యలను గాలికి వదిలేసి వెళ్లిపోయిందని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. మోసపూరిత హామీలతో ఇక్కడ గెలుపొంది నేడు ముఖం చాటే చేయడం ఏంటని ప్రశ్నించారు. కొందరు పేద కుటుంబాలకు సొంతగా డబ్బులు వెచ్చించి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టిస్తానని, మరికొందరికి ఉద్యోగాలు ఇప్పిస్తానని, మరికొందరికి ఉపాధి అవకాశాలు కల్పిస్తానని, పేద విద్యార్థులకు ఉన్నత విద్య చదివేందుకు ఆర్థిక సహాయం చేస్తానని ఇలా అమలుకు సాధ్యం కానీ హామీలు ఇచ్చి నేడు అడ్రస్ లేకుండా పోయిందని ప్రజల ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలకు అందుబాటులో లేని సమావేశాలకు రాని కౌన్సిలర్ల పదవులను ఉన్నతాధికారులు తొలగించాలని డిమాండ్ చేశారు.

**- గెలిపించమన్న నాయకులని నిలదీసిన ప్రజలు....**

స్థానికేతురాలు అయిన కొండపల్లి సరితను ఎన్నికల్లో గెలిపించాలని స్థానికంగా ఉన్న కొందరు నాయకులు కార్యకర్తలు, వ్యక్తిగత స్వార్థ ప్రయోజనాల కోసం ఆమని గెలిపించాలని తిరిగిన స్థానికులను వార్డు ప్రజలు నిలదీశారు. మేము మద్దతు తీస్తున్న మేము గెలిపించమని మీ ఇంటింటికి తిరిగి అభ్యర్థిస్తున్న కొండపల్లి చరితను గెలిపిస్తే వార్డును అద్దంలో మారుస్తామని ప్రగల్బాలు పలికిన మీరంతా ఇప్పుడు అడ్రస్ లేని ఈ వార్డు కౌన్సిలర్ పని తీరుపై సమాధానం చెప్పాలంటే ఆగ్రహించారు. కేవలం వ్యక్తిగత స్వార్థ ప్రయోజనాల కోసం వార్డు అభివృద్ధిని వార్డు ప్రజల సమస్యలను వార్డు ప్రజల సమస్యలను బలి చేశారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక సమస్యలు అంటే స్థానికంగా ఉండే అభ్యర్థులను గెలిపించుకోవాలని తెలిసినప్పటికీ వారి ఆర్థిక స్వార్థపూరిత ప్రయోజనాల కోసం వార్డు ప్రజలను బలి చేశారని మండిపడుతున్నారు. మీ స్వార్థపూరిత ప్రయోజనాల మూలాన నేడు కనీసం గ్రామసభకు కూడా హాజరుకాని దుస్థితిలో కౌన్సిలర్ ఉందని కేవలం వారి వ్యక్తిగత ప్రయోజనం వారు ఆశించిన చైర్మన్ పదవి దక్కకపోవడం మూలానే వార్డును గాలికి వదిలేసారని ఆరోపించారు. గత మున్సిపల్ పాలకవర్గంలో సైతం కొండపల్లి సరిత 21వ వార్డులో గెలుపొంది ఐదు ఏళ్ళు అడ్రస్ లేకుండా పోయిందన్న విషయం తెలిసి కూడా 23వ వార్డు ప్రజలను స్థానికంగా తాము నాయకులమంటూ చెప్పుకొని తిరుగుతున్న మాజీ ప్రజా ప్రతినిధులు, ఏమే గొప్ప నాయకులం అంటూ తిరిగిన కొందరు యువకులు విద్యావంతులు నేడు వార్డు ప్రజలకు ఏం సమాధానం చెబుతారు అంటూ ప్రశ్నించారు.

**- సభను వాయిదా వేసిన అధికారులు...**

ప్రజల ఆందోళన నేపథ్యంలో సభ నిర్వహించేందుకు వచ్చిన మున్సిపల్ అధికారులు సిబ్బంది చేసేదేం లేక సభను వాయిదా వేసి తిరిగి వెళ్లారు.

**- షాడో కౌన్సిలర్లు**

23వ వార్డులో కౌన్సిలర్ గా గెలుపొందిన కొండపల్లి సరిత కు చెందిన నలుగురు తామే కౌన్సిలర్లు మంటూ వార్డులో ప్రచారం చేసుకుంటున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గెలుపొందిన కౌన్సిలర్ కొండపల్లి సరిత అనుచర వర్గం వార్డులో తిరుగుతూ తమ సమస్యలను పరిష్కరిస్తామని తమకు చెప్పుకోవాలంటే ప్రగల్బాలు పలుకుతూ పబ్బం గ డుక్కుంటున్నారని అన్నారు. అలాంటి వారికి త్వరలోనే 23 వ వార్డు ప్రజలు బుద్ధి చెబుతారని చెప్పారు.

# బార్ అసోసియేషన్ బాధ్యత గా ముందుకు సాగాలి: జడ్జి కీర్తి చంద్రిక రెడ్డి

ఇల్లందు, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:





ఇల్లందు బార్ అసోసియేషన్ నూతన కమిటీ సభ్యులు గురువారం ప్రమాణ స్వీకారం చేశారు. ఎన్నికల అధికారి దంతాల ఆనంద్ ఇల్లందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి సమక్షంలో గెలుపొందిన వారిని ప్రమాణ స్వీకారం చేయించినారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా భూక్య రవికుమార్ నాయక్ వైస్ ప్రెసిడెంట్ గా వల్లభనేని అరుణ, జనరల్ సెక్రెటరీగా షేక్ మహమ్మద్ ఖాసిం, జాయింట్ సెక్రటరీగా సిహెచ్ నవీన్ కుమార్, ట్రెజరీగా సపావట్ బన్సీలాల్ ప్రమాణ స్వీకారము చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు జూనియర్ న్యాయవాదులు అందరూ పాల్గొన్నారు ఈసందర్భంగా ప్రెసిడెంట్ బి. రవి కుమార్ నాయక్ మాట్లాడుతూ న్యాయవాదులకు అందరికీ ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ అందరిని సమన్వయం చేసుకుంటూ,న్యాయవాదుల సంక్షేమం కోసం ప్రణాళిక బద్దంగా పనిచేస్తానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఇల్లెందు జూనియర్ సివిల్ జడ్జ్ కీర్తి చంద్రిక రెడ్డి మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు బాధ్యతాయుతంగా బాధ్యతలను చేపట్టాలని సూచించారు. బార్ అసోసియేషన్ సమస్యల పట్ల ఎప్పటికప్పుడు స్పందించి సభ్యులకు అందుబాటులో ఉండాలని తెలిపారు.

# 22 వార్డులో ప్రజా పాలన నిర్వహణ కార్యక్రమం

ఇల్లందు అర్బన్,ఏప్రిల్ 2 ప్రభాతవార్త :



ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలోని 22వ వార్డులో కౌన్సిలర్ కొర్లపాటి శివ కిరణ్, వార్డ్ ఆఫీసర్ రజని ఆధ్వర్యంలో ప్రజాపాలన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన వార్డు ప్రజలు రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, పెన్షన్లు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఝాన్సీ, ఆర్పి మమత, అంగన్వాడి టీచర్ సంధ్య ,సతీష్ పాసి,మాదాసు సుమన్ తదితరులు పాల్గొన్నారు.




**ఇల్లెందు, గుండాల, టేకులపల్లి**

# ప్రజా పాలనలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు

గుండాల, ఏప్రిల్ 2 ప్రభాతవార్త :




ప్రజాపాలన లో ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గురువారం మండల వ్యాప్తంగా అన్ని గ్రామపంచాయతీ కేంద్రాల్లో ఆయా సర్పంచుల అధ్యక్షతన గ్రామసభలు నిర్వహించారు. మండలంలోని 11 గ్రామపంచాయతీ పరిధిలో నెలకొన్న సమస్యలను ప్రజలు గ్రామ సభ దృష్టికి తీసుకురాగా ప్రజా ప్రతినిధులు, సంబంధిత ఆయా శాఖల అధికారులు గ్రామాల్లో నెలకొన్న మౌలిక సమస్యల పరిష్కారానికి ప్రగతి ప్రణాళికలను ప్రజల సమక్షంలో నివేదికలను తయారు చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎంపీడీవో బాలరాజు అన్నారు. ప్రజల పక్షాన ప్రతి ఒక్కరు అంకితభావంతో పనిచేసినప్పుడే ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రభుత్వ పథకాలు ప్రజలకు నేరుగా చేరుతాయని అన్నారు. ప్రజల నుంచి వచ్చిన సలహాలు, సూచనలు, ఫిర్యాదులను నిరక్ష ్యం చేయవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఖాసీం, ఎంఈఓ పార్వతమ్మ,వివిధ శాఖల అధికారులు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, ప్రజలు పాల్గొన్నారు.

# టేకులపల్లి రిమ్స్ హాస్పిటల్‌లో ఓకే రోజు మూడు భారీ ఆపరేషన్లు విజయవంతం...

**-రిమ్స్ హాస్పిటల్ వైద్యులు**

టేకులపల్లి ఏప్రిల్ 2 ప్రభాతవార్త :

టేకులపల్లి మండల కేంద్రంలో వైద్య రంగంలో ఒక అరుదైన ఘనత నమోదైంది. స్థానిక రిమ్స్ హాస్పిటల్‌లో ఒకే రోజు మూడు కీలక శస్త్రచికిత్సలు విజయవంతంగా నిర్వహించడం విశేషంగా నిలిచింది. పోలీస్ స్టేషన్ సమీపంలో ఉన్న ఈ ఆసుపత్రిలో అత్యాధునిక వైద్య పరికరాల సహాయంతో వైద్యులు కష్టమైన ఆపరేషన్లను విజయవంతంగా పూర్తి చేశారు. నిర్వహించిన ఆపరేషన్లు హిస్టరెక్టమీ (గర్భ సంచి తొలగింపు) – ఇది ఒక పెద్ద క్లిష్టమైన శస్త్రచికిత్స లిపోమా (కణితి గడ్డలు తొలగింపు)అపెండిక్స్ (24 గంటల తీవ్రమైన నొప్పితో అత్యవసర శస్త్రచికిత్స) ఈ మూడు శస్త్రచికిత్సలను ఎంఎస్ సర్జన్స్ బృందం నిపుణులైన గైనకాలజీ, జనరల్ సర్జన్ అనస్తీషియా వైద్యులు సమన్వయంతో నిర్వహించారు. శస్త్రచికిత్సలు విజయవంతంగా పూర్తయ్యాక, పేషెంట్ల ఆరోగ్య పరిస్థితిని డాక్టర్ నరేష్ పర్యవేక్షణలో ప్రత్యేకంగా చూసుకుంటున్నారు. ప్రస్తుతం వారి ఆరోగ్యం స్థిరంగా ఉందని ఆసుపత్రి వర్గాలు తెలిపాయి.ఆదివాసి గిరిజన ప్రాంతమైన టేకులపల్లిలో ఇలాంటి ఆధునిక వైద్య సేవలు అందుబాటులో ఉండటం ప్రజలకు ఎంతో ఊరటనిస్తోందని, స్థానికులు వైద్యుల సేవలను ప్రశంసిస్తూ, ఆసుపత్రి నిర్వహణపై కృతజ్ఞతలు తెలిపారు.





# వైరా మండల లో ఘనంగాగ్రామసభలు

**వార్డు సభలు ఇందిరమ్మ ఇళ్ల విషయంలో అధికారులను నిలదీసిన ప్రజలు**

**రాష్ట్ర గీతంతో గ్రామవార్డు సభలు ప్రారంభం సంక్షేమ పథకాలు వివరించిన అధికారులు**

*వైరా రూరల్ ఏప్రిల్ 2 ప్రభాత వార్త*

వైరా మండలంలో మండల వ్యాప్తంగా 22 గ్రామపంచాయతీలో మరియు 20 మున్సిపల్ వార్డులలో గ్రామ వార్డు సభ ల నిర్వహణ ఘనంగా నిర్వహించారు గ్రామాల్లో సందడి వాతావరణం నెల కొంది. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం 6వ తారీకు మార్చి నుండి 12వ తారీకు జూన్ వరకు 99 రోజుల పాటు కార్యచరణ ప్రణాళిక రూపొందించి అమలు చేస్తున్నారు అందులో భాగంగా ఏప్రిల్ రెండో తారీఖున ప్రజల వద్దకే పాలన అంటూ గ్రామ సభలు వార్డు సభలను రాష్ట్ర ప్రభుత్వం పిలుపుమేరకు ఘనంగానిర్వహించారు.తెలంగాణలో కాంగ్రెస్ అధికారులకు వచ్చి రెండున్నర సంవత్సరాలు పూర్తయింది. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో గురువారంప్రతిగ్రామపంచాయతీలో గ్రామసభలో ప్రభుత్వం చేపట్టిన పథకాలను వివరించారు ఈ గ్రామ సభలో ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు ఈ సభల్లో నిర్వహణలో అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.తొలుత రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణ జననీ జయకేతనం అంటూ గ్రామవార్డుసభలుప్రారంభమయ్యాయి. సీఎం రేవంత్ రెడ్డి సందేశాన్ని చదివి వినిపించారు వివిధ ప్రభుత్వశాఖలుఅమలుపరుస్తున్న కార్యక్రమాలను వివరించారు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ప్రతి గ్రామపంచాయతీకి సంక్షేమ పథకాల వివరాలు తో కూడిన మెటీరియల్ను అందించారు. అభయ హస్తం గ్యారెంటీ పథకాలు సన్న బియ్యం సరఫరా కొత్త రేషన్ కార్డు లాంటి అనేక పథకాలకు సంబంధించిన వివరాలు గ్రామ సభల్లోప్రజలకుచదివివినిపించారు.గతంలో లబ్ధిదారుల పొందిన ఇందిరమ్మ ఇల్లు పెన్షన్లు వివరాలను చదివి వినిపించారు కొన్నిచోట్ల ఇందిరమ్మ ఇళ్ల విషయంలో అవకతవకలు జరిగాయని గ్రామ సభల్లో ప్రజలు అధికారులకు విన్నవించారు రైతుబంధు పెన్షన్లు ఉన్నవారికి వచ్చాయని నిరుపేదలకు పేదలకు అందలేదని మున్సిపాలిటీ పరిధిలోని15 వ వార్డు దిద్దుపుడి గ్రామంలో ప్రజలు గ్రామ సభలో ఇందిరమ్మ ఇల్లు పేదలకు సంక్షేమ పథకాలు అందటం లేదని నిరసన వ్యక్తం చేసి అధికారం నిలదీశారు గతంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరైనట్లు చెప్పి ఇప్పుడు ఈ వార్డు సభలో తమ పేరు లేకపోగా తమకు స్థలమే లేదంటూ అధికారులు చెప్పడంతో బాధితులు అధికారులు నిలదీశారు గతంలో తమ ఇందిరమ్మ ఇల్లు కోసం దరఖాస్తు చేసుకున్నామని ఇంటి స్థలం కూడా ఉందని పత్రంలో తెలిపామని అధికారుల దృష్టికి తీసుకువచ్చారు మండల అధికారులు మాట్లాడుతూ గతంలో జరిగిన ప్రజా పాలన గ్రామసభ కార్యక్రమంలో ఇందిరమ్మ ఇంటి కోసం దరఖాస్తు ఇచ్చిన లబ్ధిదారుల విషయం వాస్తవని అట్టి స్థలంలో దేవాలయానికి చెందిన భూములు ఉన్నాయని రికార్డు చెబుతున్నాయని అందుకే వారి ఇచ్చిన ఇందిరమ్మ ఇల్లురద్దు చేశామని వారు తెలిపారు అయినా ఈ విషయాన్ని అధికారులు దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరిస్తామని మున్సిపల్ అధికారులు తెలిపారు. వాటిని వెంటనే గుర్తించే పరిష్కరిస్తామని అధికారులు తెలిపారు. ఇప్పటివరకు లబ్ధి పొందని వారు గృహ జ్యోతి ఇందిరమ్మ ఇల్లు పెన్షన్లు రాని లబ్ధిదారులు దరఖాస్తులను అందించాలని అధికారులు తెలిపారు. వైరా లోని అన్ని మున్సిపల్ వార్డులలో వార్డు సభలను నిర్వహించారు వార్డు సభలకు ప్రజల నుండి విశేష స్పందన లభించింది. గ్రామ వార్డు సభలలో సర్పంచ్ కౌన్సిలర్ల అధ్యక్షతన సభలు నిర్వహించారు వైరాలో 6.12.20వార్డు సభల్లో మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ ముఖ్య అతిథిగా పాల్గొని 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యచరణ కార్యక్రమాన్ని దిగ్విజయంగా విజయవంతం చేయాలని ఆమె ప్రజలకు సూచించారు. కొన్నిచోట్ల వార్డులలో ముఖ్యంగా వైరా గాంధీ చౌక్ లో ఉన్న సమస్యలను స్థానికులు ఆమె దృష్టికి తీసుకువచ్చారు. ప్రజల భాగస్వామ్యంతో అన్ని చక్కపరచుకోవచ్చునని దీనికి ప్రజలు కూడా భాగస్వాములు కావాలని ఆమె సూచించారు. గ్రామ వార్డు సభల్లో ప్రజలు అనేక సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. ఏది ఏమైనా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజల వద్దకే పాలన కార్యక్రమం గ్రామసభ వార్డు సభలు పండుగ వాతావరణంలో అత్యంత ఘనంగా నిర్వహించారు





## అన్నదాత రెక్కలకష్టం దళారీల పాలేనా....?

**మొక్కజొన్న రైతులపై ప్రభుత్వం చిన్నచూపు..?**

**మండలాల్లో కొనుగోలు కేంద్రాల ఊసే లేదు...!**

**మద్దతుధర ఉన్నా.. రైతుకి సున్నానే...!**

**అప్పుల ఊబిలోకి జారుతున్న పట్టించుకోని దుస్థితి..**

**తక్షణమే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని వేడుకోలు..**

**నేడు మొక్కజొన్న రైతన్నల దయనీపరిస్థితి .**

*కొణిజర్ల ఏప్రిల్ 02 ప్రభాత వార్త :*

రైతులు ఎండనక,వాననక ఆరుగారం శ్రమించి చెమటోడ్చి పంటలు పండించిన రెక్కల కష్టంపై ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు కొనుగోలు చేయకుండా, రోడ్డున పడేసి చిన్న చూపు చూస్తుండడంతో, నేడు వేల ఎకరాల్లో పండించిన పంటంతా దళారీల పాలు కాక తప్పదన్నట్లుంది.మొక్కజొన్న రైతుల కష్టంపై ప్రభాతవార్త ప్రత్యేక కథనం.. దేశానికి అన్నం పెట్టే రైతన్న, పొట్ట కూటి కోసం అప్పులు కొప్పులు చేస్తూ మొక్కజొన్న పంటలు వేసి, అకాల వర్షాలు సైతం రైతన్న పై ప్రకోపం చూపించినా.. పండిన కాస్తంత పంట నేడు చేతికొచ్చి,ప్రభుత్వ మద్దతు దరకి అమ్ముకొని తెచ్చిన అప్పులు తీర్చుకుందామన్నా. ప్రభుత్వం నుండి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుకు ఊసే లేక మిన్నకున్నట్లుంది. దీంతో రైతులు అయోమయంలో పడి, దళారీలను ఆశ్రయించడంతో, వారు ఇదే అదును అందిన కాడికి అడ్డంగా కొనుగోలు చేస్తూ, దోసుకుంటున్న దుస్థితి దాపరించడంతో నేడా రైతులు అప్పులు ఊభిలో పడి కొట్టుమిట్టాడుతున్న దుస్థితి దాపరించింది. ఈ సందర్భంగా పలువురు మొక్కజొన్న రైతులు మాట్లాడుతూ గత సీజన్లో వరి పంట వేసి నష్టాన్ని చవి చూశామని, యాసంగి మొక్కజొన్న వేసుకొని చేసిన అప్పులు తీర్చుకుందామనుకుంటే అకార వర్షాలకు చాలా వరకు పంటనష్టం జరిగిందని, పండిన కాస్త మొక్కజొన్న పంటకు ప్రభుత్వం 2400 రూపాయలు మద్దతు ధర ప్రకటించిన,రేటుకు అమ్ముకుందామనుకుంటే, జిల్లాలో పలు మండలల్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకుండా,చిన్న చూపు చూస్తూ రైతులను నిండా ముంచి మోసం చేసిందని వాపోతు.. ఓ ప్రక్క రైతులు పంటలు పండించాలని, అట్టి పంటలకు ప్రభుత్వం మద్దతు ధర కల్పించి పంటలు కొనుగోలు చేస్తామని ప్రోత్సహించి నమ్మబలికిందని, తీరా పంటలు పండించిన తర్వాత ప్రభుత్వం కొనుగోలు చేయకుండా సున్నా చుట్టి మొండి చేయి చూపించి, నట్టేట ముంచిందని, గత్యంతరం లేక దళారీలకు అమ్ముకొక తప్పడం లేదని, ఇలా ఐతే చెమటోడ్చి పండించిన రెక్కల కష్టమంతా దళారీల పాలు కాక తప్పదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే ప్రజా ప్రభుత్వ పెద్దలు,యంత్రాంగం,ప్రజా ప్రతినిధులు, నాయకులు సహృదయంతో రైతు కన్నీటి కష్టంపై ద్రుష్టి పెట్టి, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి, కొనుగోలు చేసి ఆదుకోవాలని రైతులు ముక్తకంఠంతో కోరుతున్నారు.



## కారేపల్లిలో సర్వాయి పాపన్నగౌడ్ జయంతి

*కారేపల్లి: ఏప్రిల్ 2 ప్రభాతవార్త*

కారేపల్లి తహసిల్దార్ కార్యాలయంలో గురువారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. సర్వాయి పాపన్న చిత్రపటానికి తహసీల్దార్ ఒరుగంటి వెంకటేశ్వర్లు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ సర్వాయి పాపన్న గౌడ్ బడుగు బలహీన వర్గాల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచారని కొనియాడారు. తురుష్క సైనికుల ఆగడాలపై తిరుగుబాట్లు తో ప్రారంభించిన సర్దార్ పాపన్నగౌడ్ భూ స్వాములు, జమిదార్లకు వ్యతిరేకంగా కులమతాలకు అతీతంగా పోరాడారన్నారు. పాపన్న ఆశయాలు నేటి యువతకు ఆదర్శమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.




## ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక గ్రామ సభకు విశేష స్పందన

*వైరా టౌన్ ఏప్రిల్ 2 (ప్రభాతవార్త)*

20 వ వార్డ్ కౌన్సిలర్ ఉండ్రు వరలక్ష్మి ృ శ్యాంబాబు అద్యక్షతన జరిగిన గ్రామ సభ ను ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేసారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలందరు కూడా వారి వారి సమస్యలను



కౌన్సిలర్ కి విన్నవించుకోవడం జరిగింది.ఇందులో ముఖ్యంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం,సి.సి. రోడ్లు ,డ్రైనేజి లు, కరెంటు సమస్యలు,వాటర్ ,పెన్షన్స్ ,కి సంబందించి ఎక్కువగా ఉన్నాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన మున్సిపల్ ఛైర్పర్సన్ డాక్టర్.కాపా చంద్రకళ డాక్టర్ మురళీకృష్ణ మాట్లాడుతూ 20వ వార్డ్ ప్రజలు పెట్టుకున్న అప్లికేషన్ అన్ని కూడా వీలైనంత తొందరగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అర్హులైన ప్రతి ఒక్కరికి కూడా ప్రభుత్వ పథకాలు అందేలా చూస్తామన్నారు. ఈకార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ లక్ష్మీ ృబాయి ,వంకడోత్ బిక్యా ,గుగులోత్ రాము,కృష్ణ బాబు ,షేక్ రహీం,పృథ్వి,ఖాజా ,హుస్సేన్ ,వంకడోత్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పాత లింగాలలో చర్చి నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఫాదర్ వినయ్

*కామేపల్లి, ఏప్రిల్ 2 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం పాత లింగాల గ్రామంలో చర్చి నిర్మాణానికి కొత్త



లింగాఆర్ సి ఎం చర్చి విచారణ గురువులు ఫాదర్ రెవ.రెండ్ వినయ్ ప్రత్యేక ప్రార్ధన లు చేసి సాంప్రదాయ బద్ధంగా భక్తిశ్రద్ధ లతో శంకుస్థాపన చేశారు.గ్రామంలో ఉన్న చర్చి శిథిలావస్థకు చేరడంతో ఆ చర్చి స్థా నంలో నూతన చర్చి నిర్మాణానికి శంకు స్థాపన చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో సర్పంచ్ కిన్నెర సుజాత,ఉపసర్పంచ్, ఉపదేశకులు ప్రసాద్, నాగరాజు,భాస్కర్ సుదర్శన్,గుండ్ల రమేష్,క్రైస్తవ సోదరు లు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.





# ఇందిరమ్మ పాలనలోని పేదలకుసంక్షేమ పథకాలు...

**- 10, 11 వార్డుల్లో పాల్గొన్న ఎమ్మెల్యే...**

సత్తుపల్లి ఏప్రిల్ 2 ప్రభాతవార్త :



సత్తుపల్లి మున్సిపాలిటీ లోని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు మేరకు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా గురువారం మున్సిపల్ కమిషనర్ నరసింహన్ ఆధ్వర్యంలో 10,11, వార్డులలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ హాజరై ప్రభుత్వం అందిస్తున్న పథకాలను వివరించారు. పట్టణంలోని జలగం నగర్ వెంగళరావు నగర్ వీధుల్లో జరిగిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళికల కార్యక్రమంలో ప్రజలు పెద్ద ఎత్తున హాజరై వృద్ధాప్య పింఛన్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు, తదితర సమస్యలను అధికారులు దృష్టికి తీసుకువచ్చారు. ప్రజల అడిగిన సమస్యలన్నీ పరిశీలించి పరిష్కరించాలని మున్సిపల్ కమిషనర్ కే నరసింహను ఎమ్మెల్యే డాక్టర్ మట్టరాగమయి దయానంద్ సూచించారు. ఇందిరమ్మ పాలనలోరాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు భరోసా, ఇందిరమ్మోల్లు



మహాలక్షి ్మ పథకం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలు కి గ్యాసు , కల్యాణ లక్షి ్మ, షాదీ ముబారక్ ,కొత్త రేషన్ కార్డులు, తదితర ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రభుత్వం అందిస్తుందని ఆమె అన్నారు. మున్సిపాలిటీలోని 23 వార్డులలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమం మున్సిపాలిటీ అధికారుల సమక్షంలో విజయవంతంగా జరిగింది. ఉదయం నుంచి ఎండ తీవ్రంగా ఉండటం వల్ల ప్రజలకు ఇబ్బందులు కలగకుండా షామియానాలు, ఏర్పాటు చేసి కుర్చీలు, త్రాగునీటి సౌకర్యాన్ని మున్సిపల్ కమిషనర్ నరసింహన్ ఆధ్వర్యంలో సిబ్బంది ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మహమ్మద్ రెహనా కమల్ భాష, వైస్ చైర్ పర్సన్ బొంతు సుమలత వేణు, విద్యుత్ శాఖ ఏడిఈ ప్రసాద్ బాబు, తహసిల్దార్ కుందూరు లక్షి ్మ, కౌన్సిలర్లు మట్ట దేవజ్యోతి, జాన్ మహమ్మద్ మిర్జా, అయ వార్డు లా కౌన్సిలర్లు అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరైన వారిలో ఉన్నారు.

## హోంగార్డు శ్రీనివాసరావుకి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే సండ్ర...

**సత్తుపల్లి ఏప్రిల్ 2 ప్రభాతవార్త:** సత్తుపల్లి పోలీస్ స్టేషన్‌లో హోంగార్డుగా పనిచేస్తున్న బుద్దా శ్రీనివాసరావు ఇటీవల గుండెపోటుతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మండలంలోని రామానగరం గ్రామంలోని వారి నివాసానికి వెళ్లి శ్రీనివాస రావు చిత్రపటానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను గురువారం పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## గ్రామసభల్లోకి పింఛన్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు తీసుకెళ్లిన ప్రజలు...

**- గ్రామసభలను పర్యవేక్షించిన ఎంపీడీవో, ఎంపీవోలు...**

సత్తుపల్లి ఏప్రిల్ 2 ప్రభాతవార్త :



రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో ప్రయోగాత్మంగా ప్రవేశపెట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమంలో భాగంగా సత్తుపల్లి మండల వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీలలో గ్రామ సభలను గురువారం ఏర్పాటు చేశారు. మండలంలోని ప్రతి గ్రామ పంచాయతీకి ఒక ప్రత్యేక అధికారిని ఏర్పాటు చేసి నిర్వహించిన ఈ సభలకు మండలంలోని అన్ని శాఖలుగా చెందిన అధికారులు హాజరై తమ శాఖ ప్రగతి నివేదికలను సభలో చదివి వినిపించారు. సభ ప్రారంభం కు ముందు జై తెలంగాణ జై జై తెలంగాణ ప్రభుత్వ గీతాన్ని ఆలాపనతో ప్రారంభించారు. గృహ జ్యోతి, రైతు భరోసా, పంట రుణమాఫీ, వృద్ధాప్య పింఛన్లు, ఇందిరా మహిళా శక్తి పథకం, బ్యాంకు లింకేజీ, మహాలక్షి ్మ పథకం, ఇందిరమ్మ ఇల్లు, తదితర ప్రభుత్వ పథకాలు అమలుగురించి అయ శాఖల అధికారులు సభలో చదివి వినిపించారు. తుంబూరు, రేజర్ల, గ్రామ పంచాయతీలోని గ్రామ సభలకు ఎంపీడీవో సిహెచ్ నాగేశ్వరరావు, ఎంపీఓ జోష్ణ దేవి, హాజరై ప్రభుత్వం అందించే పథకాలను వివరించారు. అర్హులైన వారు ప్రభుత్వపథకాలు అందనటువంటివారు ఉంటే గ్రామ సభలో దరఖాస్తులు అందించాలని అట్టి







దరఖాస్తులను ఆయా శాఖల అధికారుల ద్వారా పరిశీలించి న్యాయం చేస్తామని సభలో ఎంపీడీవో, ఎంపీవో ,లు వివరించారు. వేసవి ఎండలు తీవ్రంగా ఉండటంతో ప్రజలు ఇబ్బందులకుగురికాకుండాఅయ గ్రామ పంచాయతీల్లో ఎంపీడీవో ఆదేశాల మేరకు సర్పంచులు, గ్రామపంచాయతీ, కార్యదర్శులు, షామియానాలు, తోపాటు కుర్చీలు, మంచినీటి, సదుపాయాలను ఏర్పాటు చేశారు. బేతుపల్లి గ్రామ సభలో గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు, వృద్ధాప్య పింఛన్లు, రేషన్ కార్డులు, విద్యుత్తు లైన్లో కావాలని ప్రజలు అడిగినట్లుగా సర్పంచ్ దొడ్డ రాజేంద్రప్రసాద్ ( అమ్ములు) తెలిపారు. గ్రామ సభల్లో సర్పంచులు నరుకుల్ల రాజేశ్వరి అప్పారావు, భీమిరెడ్డి అరుణ్ కుమారి, కాకర్ల రేవతి, మందపాటి మోనిక రెడ్డి, కూసంపూడి వీరబాబు, తదితర సర్పంచులు కార్యదర్శులు హాజరు కాగా,మండలంలో అన్ని పంచాయతీల్లో గ్రామసభలు ప్రశాంత వాతావరణంలో జరిగినట్లు ఎంపీడీవో సిహెచ్ నాగేశ్వరరావు తెలిపారు.





## జేవీఆర్ఓసి అధికారులకు ఉద్యోగులకు ఏఐటీయుసి అభినందనలు...

సత్తుపల్లి ఏప్రిల్ 2 ప్రభాతవార్త:





సత్తుపల్లి సింగరేణి ఏరియా పరిధిలోని జేవిఆర్ ఓసి ఉద్యోగులు అధికారులు సమిష్టి కృషితో 2025 2026సం..లో కంపెనీ నిర్దేశించిన ఉత్పత్తి లక్ష ్యం116 లక్షల టన్నులకు గాను మన ఉద్యోగులు 120 లక్షల టన్నులు సాధించి, రవాణా కూడా 127 లక్షల టన్నులు బొగ్గు రక్షణ, నాణ్యత తో రవాణా చేసి సింగరేణిలోనే రికార్డు సృష్టించిన జె.వి.ఆర్ ఓసి అధికారులకు ఉద్యోగులకు సత్తుపల్లి ఏరియా జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ కి ఎస్ ఓ టు జి ఎం బి శ్రీనివాస్ కి జె.వి.ఆర్ ఓసి ప్రాజెక్టు ఆఫీసర్ ప్రహల్లాద కి ఎస్వోయం రాజేశ్వర కి ఆపరేషన్ మేనేజర్ కళ్యాణ్ రామ్ కిఈ ఉత్పత్తిలో ప్రత్యక్షంగా, పరోక్షంగా పాల్గొన్న ప్రతి ఉద్యోగులకు ఇతర యూనియన్ నాయకులకు ఏఐటీయూసీ గురువారం ప్రత్యేక అభినందనలు తెలిపింది. బ్రాంచ్ పిట్ కమిటీ ల ద్వారా అభినందనలు తెలిపిన బ్రాంచ్ కార్యదర్శి సముద్రాల సుధాకర్, సూర్యప్రకాష్, దారా భీమయ్య, నరసింహ రావు దమ్మాలపాటి నరసింహారావు ఉపేంద్ర చారి బాలసుబ్రహ్మణ్యం బుగ్గ సుధాకర్ బరో శ్రీనివాస్ నరేందర్ అశోక్ రాంబాబు మధుబాబు వీరభద్రు మహేష్ షమంత్ శ్రీకాంత్ శ్రావణ్ భాష నాగేశ్వర రావులు ఉన్నారు.

## సత్తుపల్లిసింగరేణిలో 103 శాతం బొగ్గు ఉత్పత్తి సాధించాం...

**- సింగరేణి జిఎం శ్రీనివాస్...**

సత్తుపల్లి ఏప్రిల్ 2 ప్రభాతవార్త :



సత్తుపల్లి సింగరేణి ఏరియాలో 2025-26 సంవత్సరానికి వార్షిక బొగ్గు ఉత్పత్తి టార్గెట్ అంచనాలకు మించి 103 శాతం సాధించినట్లు సత్తుపల్లి సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ అన్నారు. గురువారం ఆయన కార్యాలయంలో ప్రభాతవార్త కలవగా నూతనంగా ఏర్పడ్డ సత్తుపల్లి ఏరియాలో సంస్థ ఇచ్చిన టార్గెట్ పూర్తి చేసినట్లు వివరించారు. ఏప్రిల్ ఒకటి 2025 నుండి మార్చి 31,2026 వరకు జేవియర్ ఓసి, కిష్టారం ఓసీల్లో 144 లక్షల టన్నుల టార్గెట్ ఇవ్వగా, లక్ష్యానికి మించి148 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి చేసి 103 శాతం లక్ష్యాన్ని సాధించినట్లు, ఏరియాలో ఓవర్ బార్డెన్ ( ఓబి) 744 లక్షల క్యూబిక్ మీటర్ల టార్గెట్ గాను, 755 లక్షల క్యూబిక్ మీటర్ల ఓబి లక్ష్యాన్ని సాధించి, 102 వచ్చినట్లు జియం చింతల శ్రీనివాస్ తెలిపారు. జేవిఆర్ఓసిలో బొగ్గు ఉత్పత్తి లక్ష ్యం 116 లక్షల టన్నులు గాను, 120 లక్షల టన్నులు రాగా, ఓసి లో 570 లక్షల టన్నుల క్యూబిక్ మీటర్ల ఓబి టార్గెట్ గాను, 578 లక్షలటన్ను లు సాధించినట్లు, కిష్టారం ఓసి లో 20 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి గాను, నూరు శాతం బొగ్గు ఉత్పత్తి లక్ష ్యం సాధించగా, ఓవర్ బర్డెన్ (ఓబి) 174 లక్షల క్యూబిక్ మీటర్ల గాను, 176.4 లక్షల క్యూబెక్ మీటర్ల ఓబి సాధించినట్లు జీఎం శ్రీనివాస్ తెలిపారు. సంస్థ ఇచ్చిన లక్ష్యాన్ని ఏరియాలోని ఉద్యోగులు, అధికారులు, కార్మికులు, సంఘ నాయకులు అందరూ ఐకమత్యంతో ఉండి సాధించినందుకు ఈ సందర్భంగా కార్యాలయంలో స్వీట్లు పంపిణీ చేసి జియం చింతల శ్రీనివాస్ అందర్నీ అభినందించారు. ఈ ఏడాది సంస్థ ఇచ్చిన లక్ష్యాన్ని కూడా ఇదే విధంగా అందరూ ఐకమత్యంగా ఉండి సాధించాలని జిఎం కోరారు. పక్కన ఎస్ ఓ టు జి ఎం బొల్లంశ్రీనివాస్ ఉన్నారు.

# మండలవ్యాప్తంగా గ్రామసభలు విజయవంతం

**ఎంపీవో రాజావావు వెల్లడి**

**పాలేరులో హాజరైన పీఆర్ డిప్యూటీ కమిషనర్ విద్యాలత**

**జిల్లా పంచాయతీ అధికారి రాంబాబు**

**పండుగలా గ్రామసభల నిర్వహణ**

**ప్రజాపాలనపై ప్రజల అభిప్రాయాల సేకరణ**

*కూసుమంచి, ఏప్రిల్ 2 (ప్రభాతవార్త ) :*

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజులయాక్షన్ ప్లాన్ లో భాగంగా కూసుమంచి మండలవ్యాప్తంగా 41పంచాయతీలలో గ్రామసభలు విజయవంతంగా పూర్తయినట్లు ఎంపీవో రాజరావు తెలిపారు. గురువారం పాలేరులో సర్పంచ్ బానోత్ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన "ప్రభుత్వ పథకాలు, ప్రగతి !! లబ్ధిదారులు అనుభవం" గ్రామ సభ లో పంచాయతీరాజ్ డిప్యూటీ కమిషనర్, డిప్యూటీ సీఈఓ విద్యాలత , జిల్లా పంచాయతీ అధికారి రాంబాబు, మండల ప్రత్యేక అధికారిని శ్రీలత, మండల పరిషత్ అధికారి రాజారావు గ్రామ పంచాయతీ స్పెషల్ ఆఫీసర్, ఉప సర్పంచ్ ,వార్డ్ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో గ్రామసభలు



విజయవంతంగా పూర్తయినట్లు ఎంపీడీవో రాజారావు ప్రకటిoచారు. ఆయా గ్రామసభల్లో అధికారులు ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను లబ్ధిదారుల వివరాలను చదివి వినిపించారు అనంతరం గ్రామస్తులు భవిష్యత్తులో అందించబోయే ప్రభుత్వ పథకాలకు దరఖాస్తులు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీవో మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన గ్రామసభలలో మండలవ్యాప్తంగా విజయవంతం అయినట్లు తెలిపారు. రాబోయే రోజులలో గ్రామాలలో ఏమైనా సమస్యలు ఉంటే పరిష్కరించడానికి ఈ గ్రామసభలు ఉపయోగపడుతాయన్నారు. లబ్ధిదారుల ఎంపిక విషయంలో గ్రామసభలో ఏర్పాటు చేసిన ఫిర్యాదుల పెట్టెలో వేసిన దరఖాస్తులు ప్రత్యేకంగా పరిశీలన చేపడుతామన్నారు. ఈ కార్యక్రమాలలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ప్రత్యేక అధికారులు, పంచాయతీల పాలకవర్గాల సభ్యులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ రాజ్యంలో సంక్షేమ పథకాల అమలు

**ప్రజా సమస్యలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి**

**7వ వార్డు కౌన్సిలర్ బుర్ర మహేష్**

*ఖమ్మం రూరల్, ప్రభాత వార్త :*

ఇందిరమ్మ రాజ్యంలో సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతిఒక్కరికీ అందుతున్నాయని 7వ వార్డు కౌన్సిలర్ బుర్ర మహేష్ అన్నారు. గురువారం వార్డు పరిధిలోని పంచాయతీ కార్యాలయంలో ప్రజాపాలన ప్రగతి నివేదిక గ్రామసభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఇందిరమ్మ రాజ్యంలో సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువవుతున్నాయని తెలిపారు. వార్డు అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొంటూ, మౌలిక సదుపాయాల మెరుగుదల, రహదారులు, తాగునీటి సమస్యల పరిష్కారం వంటి అంశాలపై దృష్టి సారిస్తామని తెలిపారు. గ్రామస్తుల సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజల అభిప్రాయం మేరకు వార్డులో ప్రధాన సమస్యలు పరిష్కరించి పట్టణ అభివృద్ధి పై ప్రతి ఒక్కరు దృష్టి సారించాలని, పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలను అందజేయాలని కోరారు. రైతు రుణమాఫీ, రైతు బీమా, ఇందిరమ్మ ఇళ్లు, స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు, కొత్త రేషన్ కార్డులు, పాస్‌బుక్కులు, సన్నబియ్యం పంపిణీ, వైద్య సేవలు, డైట్ చార్జీల పెంపు వంటి పథకాల వివరాలను ప్రజలకు తెలియజేశారు. రైతు భరోసా, గృహజ్యోతి, మహాలక్ష్మి పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా అధికారులు కృషి చేస్తున్నారని తెలిపారు. త్రాగునీరు, రహదారులు, పారిశుద్ధం, విద్య, వైద్య సదుపాయాల మెరుగుదలకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని, గ్రామాల అభివృద్ధిలో ప్రజలు భాగస్వాములై పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. వార్డులలో ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అదేవిధంగా ముఖ్యమంత్రి అల్పాహారం పథకం, ఇందిరమ్మ జీవిత కుటుంబ బీమా, ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన విస్తరణ, ప్రతిభావంతులకు మోటార్ వాహనాల పంపిణీ, పంటల వైవిధ్యం, సహజ సేంద్రియ వ్యవసాయం వంటి నూతన పథకాలపై కూడా ప్రజలకు అవగాహన కల్పించారు. ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డు తీర్చిదిద్దడానికి ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు అధికారి పడిగిపల్లి ఉషారాణి, అంగన్‌వాడీ టీచర్ ఉండేటి



జ్యోతి, గ్రామ దీపిక బుర్రా ఉమారాణి, ఆశా వర్కర్ కొర్ని సుశీల, సోమనబోయిన సుశీల, మాజీ సర్పంచ్ బొల్లం దనమ్మ, నాయకులు బొల్లం వెంకన్న, కొర్ని సీతారాములు, కొర్ని వెంకయ్య, ఉండేటి కృష్ణ, దొడ్డా గోపి, దొడ్డ గురుస్వామి, దొడ్డ ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# అంశాలు ఎక్కువ, సమయం తక్కువ గ్రామ సభలో తీరు ఇది

**అనాసాగరం, నేలకొండపల్లి గ్రామ సభలలో నిరసనలు**

*నేలకొండపల్లి, ఏప్రిల్ 2 ప్రభాతవార్త;*

గ్రామ పంచాయతీ పరిధిలో అభివృద్ధి ప్రణాళిక, సంక్షేమ పథకాలను క్షేత్ర స్థాయిలో తీసుకెళ్లటం వాటిపై ప్రజలకు అవగాహన కల్పించటం కోసం రాష్ట్ర ప్రభుత్వం గురువారం నిర్వహించిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక గ్రామ సభలలో సమయం తక్కువ ఉండటంతో చాలా మంది నిరాశ చెందారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా కీలకమైన గ్రామ సభ లను నిర్వహించారు. కాగా ప్రభుత్వం నిర్దేశించిన గ్రామ సభలలో దాదాపు 30 అంశాల పై సభ నిర్వహణ ఉంది. కానీ గంటన్నర లోపే ముగించాల్సి ఉంది. ఉదయం 10 గంటల నుంచి 11.30 వరకు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్ర గీతం ఐదు నిమిషాలు, సీఎం సందేశం 10 నిమిషాలు, ప్రభుత్వ శాఖల విజయాలు 15 నిమిషాలు, ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల పేర్లు చదవటం 15 నిమిషాలు, లబ్ధిదారుల అభిప్రాయాల సేకరణ 15 నిమిషాలు, ప్రజాప్రతినిధుల సందేశం 15 నిమిషాలలో గ్రామ సభలను ముగించాల్సి ఉండటంతో హడావుడి గా గ్రామ సభలను ముగించారు. దీంతో ప్రజలు సమయం ఇవ్వలేదని నిలదీశారు. అనాసాగారం గ్రామ పంచాయతీలో మొక్కజొన్న, ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేయక నిరక్ష ‌ ‌ ‌ ‌ ‌ ‌ ్యంగా వివరించడం పట్ల గ్రామ రైతులు నిరసన వ్యక్తం చేస్తూ అధికారులను నిలదీశారు. అలాగే, నేలకొండపల్లి గ్రామసభలో వివిధ సమస్యల పై వివిధ పార్టీల మధ్య వివాదం చోటు చేసుకుంది. అరుపులు, కేకల మధ్య సభలో కొంత రభస నెలకొంది. మండలంలో అన్నిగ్రామ పంచాయతీలలో గ్రామ సభలు విజయవంతంగా ముగిశాయి. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మేజర్ పంచాయతీ గ్రామ సభలో మండల స్పెషల్ ఆఫీసర్, ఇంటర్ విద్యాధికారి కె.రవిబాబు, ఎంపీడీఓ యం.యర్రయ్య, మండల తహశీల్దార్ రాంప్రసాద్, ఏవో యం.రాధ, గ్రామ సర్పంచ్ శీలం వెంకటలక్షి ‌ ‌ ‌ ‌ ్మ, వివిధ పార్టీల నాయకులు ఏటుకూరి రామారావు, మారిశెట్టి వెంకటేశ్వరరావు, కె.వీ.రామిరెడ్డి, కడియాల నరేష్, అలాగే, వివిధ గ్రామాల్లో ఆయా గ్రామాల సర్పంచులు, స్పెషలాఫీసర్లు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, రాజకీయ పార్టీల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.








# మండల వ్యాప్తంగా నిర్వహించిన గ్రామసభల్లో విద్యుత్ అధికారుల సందడి.

*తిరుమలాయపాలెం, ఏప్రిల్ 02(ప్రభాత వార్త)*

ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గురువారం బచ్చోడు సెక్షన్ పరిధిలోని 21 గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆయా గ్రామాల్లో ప్రతి గ్రామపంచాయతీకి ఒక అధికారి హాజరైన ఖిగృహజ్యోతిఖి పథకం అమలు, వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల



విస్తరణ, కొత్త స్తంభాల ఏర్పాటు వంటి అభివృద్ధి పనులపై ప్రజలకు అవగాహన కల్పించారు. సమస్యల పరిష్కారానికి నిరంతరం అందుబాటులో ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఈ మునీర్ పాషా,రాజశేఖర ,భాస్కం ,వీరభద్రం చారి, వెంకటేశ్వరావు, కిషోర్ ,రామయ్య, మహేష్, వెంకన్న, విక్రమ్,కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# బాలల సంరక్షణకు కట్టుబడి ఉన్నాం...

*కూసుమంచి, ఏప్రిల్ 2 (ప్రభాతవార్త) :*

బాలల సంరక్షణే ధ్యేయంగా పనిచేస్తున్నామని గ్రామస్థాయి బాలల సంరక్షణ కమిటీ సభ్యులు ప్రజాపాలన, ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రమాణం చేశారు. కూసుమంచి మండలంలోని గైగొళ్లపల్లి గ్రామంలో గురువారం నిర్వహించిన గ్రామసభలో అంగన్ వాడీ టీచర్ యశోద ఆధ్వర్యంలో బాలల సంరక్షణ ప్రమాణం చేపట్టారు. ఈ సందర్భంగా వారు గ్రామంలో బాలల సంరక్షణ కోసం ప్రభుత్వం చేపట్టే అన్ని కార్యక్రమాలు తూచా తప్పకుండా అమలు చేస్తూ బాలల సంరక్షణే ధ్యేయంగా, ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా విధులు నిర్వహిస్తున్నామన్నారు. గ్రామంలో బాల కార్మిక వ్యవస్థ నిర్మూళనకు ప్రత్యేకంగా శ్రద్ధ వహించి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ గడ్డం శ్రీశైలం, పంచాయతీ కార్యదర్శి చంటి, సర్పంచ్ భాగవత అనుష. ఉప సర్పంచ్ జిల్లా లింగయ్య, అంగన్వాడి టీచర్లు గుగ్గిల్ల యశోద, బూబ, శారద, ఆశా వర్కర్లు, గ్రామదీపిక, తదితరులు పాల్గొన్నారు.

# ఇష్టారాజ్యంగా ఇటుకు బట్టీల నిర్వహణ..

**కాలుష్య కోరల్లో పల్లెలు...**

**రాత్రికి రాత్రే ప్రత్యక్షమవుతున్న నల్ల రేగడి కుప్పలు...**

**బట్టీలను కాల్చేందుకు అక్రమంగా కలప రవాణా..**

**వాల్టా చట్టానికి తూట్లు..**

**చూసి చూడనట్లుగా సంబంధిత అధికారులు...**

*తిరుమలాయపాలెం,ఏప్రిల్ 02(ప్రభాత వార్త)*

ఇటుక బట్టీల దందా ఇష్టానుసారంగా సాగుతోంది. బట్టీల నిర్వహణకు అవసరమైన నల్లమట్టి, కలపను అక్రమంగా తరలిస్తూ తమ వ్యాపారాన్ని మూడు పువ్వులు ఆరు కాయలు అన్న చందాగా సాగిస్తున్నారు. తిరుమలాయపాలెం మండల మహమ్మదాపురం గ్రామపంచాయతీ పరిధిలోని సుబ్లేడు క్రాస్ రోడ్డు వద్ద ఇటుక బట్టీల వ్యాపారం జోరుగా సాగుతోంది. ఏ చిన్న పరిశ్రమ ఏర్పాటు చేయాలన్నా దానికి అనుమతులు తప్పనిసరి, అటువంటిది చిన్నతరహా పరిశ్రమగా పిలుచుకునే ఇటుకబట్టీల నిర్వహణకు ఎటువంటి అనుమతులు తీసుకోకుండా ఇష్టానుసారంగా బట్టీలు నిర్వహించి అక్రమంగా సంపాదించుకుంటున్నారు. ఈ బట్టీలలో ఉపయోగించే ముడిపదార్థాల వల్ల ప్రకృతికి విఘాతం కలుగుతుంది. ఇటుకబట్టీలు నిరంతరం కాలుష్యాన్ని వెదజల్లడమే కాకుండా ప్రభుత్వ ఆదాయానికి కూడా నిర్వాహకులు గండి పెడుతున్నారు. ఇటుకబట్టీలతో సమాజానికి హాని కలుగుతుందని బట్టీల నిర్వహణను నిబంధనల ప్రకారం పరిశ్రమల శాఖ వారు అనుమతించరు. ఎటువంటి అనుమతులు లేకుండా యధేచ్ఛగా నిర్వహిస్తున్న ఇటుకబట్టీల నిర్వహణకు గ్రామపంచాయతీ నుండి ఎటువంటి అనుమతులు పొందనట్టుగా వారు చెప్తున్నారు. ఇటుకల తయారీకి అనుకూలమైన నల్ల మట్టిని రాత్రికి రాత్రే యదేచ్ఛగా ప్రభుత్వ భూముల నుండి తరలిస్తున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా మట్టిని తరలిస్తుంటే అధికారులు మాత్రం చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారు. గుట్టు చప్పుడు కాకుండా రాత్రి వేళలో మట్టిని తరలిస్తున్నట్టు తెలుస్తుంది. బట్టిల వద్ద నల్ల మట్టి కుప్పలు కుప్పలుగా కనిపిస్తున్న అధికారులు ఏమాత్రం పట్టించుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. అదేవిధంగా బట్టీలను కాల్చేందుకు కల్పన కూడా అక్రమంగా తరలిస్తున్నారు. ఓ పక్క ప్రభుత్వ నర్సరీలను ఏర్పాటు చేసి చెట్లను పెంచుతుంటే, మరొకపక్క బట్టిలను నిర్వహితులు అక్రమంగా చెట్లను నరికి బట్టీలకు ఉపయోగిస్తున్నారు. ఇంత జరుగుతున్న అధికారులు నోరు మెదపకపోవడంపై ప్రజల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ బట్టీలను ప్రధాన రహదారుల వెంబటే నిర్వహిస్తూ, నీటి సౌకర్యం ఉన్న చోట, నీరు, విద్యుత్, బంకమట్టి, రహదారి సౌకర్యం ఉండే చోట నిర్వహణ సాగిస్తున్నారు. వాల్టా చట్టం నిబంధన ప్రకారం ప్రధాన రహదారులు, నివాస ప్రాంతాలు, మరియు పాఠశాలలకు దూరంగా కనీసం 500 మీటర్ల నుండి 1 కిలోమీటరు దూరంలో బట్టీలను నిర్వహించాలి. భూగర్భ జలాలు దెబ్బతినకుండా పంట పొలాలు లేదా సాగునీటి కాలువల పక్కన బట్టీలు ఏర్పాటు చేయకూడదని కనీసం నిబంధనలు కూడా పాటించకుండా అక్రమంగా వీటిని ఏర్పాటు చేశారు. దీంతో ఇటుకను కాల్చే సమయంలో వచ్చే దట్టమైన పొగతో సమీపంలోనే గ్రామాల ప్రజలు అవస్థలు పడుతున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పూర్తిస్థాయిలో విచారణ జరిపించి నిబంధనలకు వ్యతిరేకంగా నిర్వహిస్తున్న బట్టి నిర్వాహకులపై చర్యలు తీసుకునే విధంగా అధికారులను ఆదేశించారని స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు.



# సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి

**చుంచుపల్లి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించిన ఎస్పీ**



**కొత్తగూడెం క్రైమ్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త:** సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను నిత్యం అప్రమత్తం చేస్తూ ఉండాలని, అవగాహనా కల్పించాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు. గురువారం చుంచుపల్లి పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. అనంతరం అక్కడ ఉన్న పోలీస్ అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా మెలగాలని సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. పోలీస్ స్టేషన్లో పనిచేసే అధికారులు సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

అనంతరం చుంచుపల్లి పోలీస్ స్టేషన్ పైన ఉన్న డిస్ట్రిక్ట్ సైబర్ క్రైమ్స్ కోఆర్డినేషన్ సెంటర్ ను సందర్శించారు. ఇప్పటి వరకు జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లలో నమోదైన సైబర్ నేరాల వివరాలను అట్టి కేసుల పురోగతిని గురించి అడిగి తెలుసుకున్నారు.

ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా జిల్లాలోని పోలీసు అధికారులతో ఎప్పటికప్పుడు సమన్వయం పాటిస్తూ అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ అధికారులకు సూచించారు. కంటికి కనపడకుండా ఆన్లైన్ ద్వారా సైబర్ నేరగాళ్లు చేస్తున్న మోసాలను ఎప్పటికప్పుడు ప్రజలకు వివరించేలా కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు.

సైబర్ నేరాల బారిన పడకుండా జిల్లా ప్రజలను ఎప్పటికప్పుడు ఆ ప్రభుత్వం చేస్తూ విస్తృతస్థాయిలో ప్రచారం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పీ ఆదినారాయణ, సైబర్ క్రైమ్స్ డిఎస్పీ అశోక్, సీఐ జితేందర్, చుంచుపల్లి ఎస్సైలు రవి, ఉమ, ఎస్సై జుబేదా, సిబ్బంది పాల్గొన్నారు.



## నకిలీ బంగారు ఆభరణాలను తాకట్టు పెట్టి 9.లక్షలకు పైగా బ్యాంకు రుణం

**బ్యాంకు వేలంలో బయటపడిన మోసం**

**కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్**

**ఏన్కూరు,ఏప్రిల్ 02, ప్రభాతవార్త**

కల్లూరు డివిజన్ లోని..మండల కేంద్రమైన ఏన్కూరు పోలీస్ స్టేషన్ పరిధి లోని తెలంగాణ గ్రామీణ బ్యాంకులో నకిలీ బంగారు ఆభరణాలను తాకట్టు పెట్టి బ్యాంకు రుణాలు పొందిన ఘటనలో ముగ్గురు నిందుతులను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్ తెలిపా రు.ఏన్కూరు గ్రామీణ బ్యాంకు శాఖ మేనేజర్ కె.వి. ప్రశాంత్ రెడ్డి ఇచ్చిన ఫి ర్యాదు మేరకు ఏన్కూరు పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఆమె తెలిపారు. విచార ణలో భాగంగా..2024 సంవత్సరములో బ్యాం కులో బంగారు ఆభరణాల విలువ నిర్ధారించే గోల్డ్ అప్రైజర్‌గా పనిచేసిన శ్రీపాది సతీష్ (ఏ.1)..శ్రీపాది మోనిక పరారీ (ఏ.2).. రామ చంద్రోజు జయమ్మ (ఏ.3).. రామచంద్రోజు నరేష్ (ఏ.4)లు కలిసి కుమ్మక్కై సుమారు 242.2 5 గ్రాముల బరువు ఉన్న నకిలీ బంగారు ఆభరణాలను అసలైనవిగా తాకట్టు పెట్టి రూ.9,53,000.తొమ్మిది లక్షల యాభై మూడు వేల విలువైన బంగారు రుణాలను పొందినట్లు పేర్కొన్నారు.తీసుకున్న రుణాలు తిరిగి చెల్లించకపో వడంతో ఇటీవల ఆ ఖాతాలు నిరర్థక ఆస్తులుగా (యన్‌పీఎయస్ ) మారాయని..దీంతో బ్యాంకు అధికారులు వేలం ప్రక్రియను చేపట్టారని తెలిపారు. ఆ సమయంలో తాకట్టు పెట్టిన ఆభరణాలు నకిలీవని గుర్తించారని తెలిపారు. దీంతో బ్యాంక్ అధికారులు పోలీసులు ఫిర్యాదు చేయగా.. కేసు నమోదు చే సే దర్యాప్తు చేపట్టారు. ఈనేపథ్యంలో నిందితులైన శ్రీపాది సతీష్.. రామ చంద్రోజు జయమ్మ..రామ చంద్రోజు నరేష్ లను అరెస్టు చేసి న్యాయస్థానం ఎదు ట హాజరు పరిచినట్లు తెలిపారు.మరో నిందితురాలు శ్రీపాది మోనిక పరార్ లో ఉన్నట్లు తెలిపారు.ఎవరైనా ఇటువంటి మోసపూరిత చర్యలకు పాల్ప డితే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని ఏసీపీ వసుంధర యాదవ్ హెచ్చ రించారు.

# పేద కుటుంబాల ఉపాధికి ఊతమిచ్చిన ఉచిత ప్రయాణం




**ఆర్థిక స్వావలంబన దిశగా మహిళల అడుగులు**

**శ్రమశక్తికి వెన్నుదన్నుగా నిలుస్తున్న ప్రభుత్వ నిర్ణయం హర్షణీయం**

**ప్రతిరోజూ 35 లక్షల మంది మహిళలకు లబ్ధి**

**ఉచిత ప్రయాణంతో మహిళలకు రూ. 10,000 కోట్ల ఆదా**

**కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**

**కొత్తగూడెం, ఏప్రిల్ 2 ప్రభాతవార్త:** మహిళా సాధికారతకు చేదోడుగా ఉచిత బస్సు సౌకర్యం ఎంతగానో తోడ్పడుతుందని, ఈ పథకం పేద కుటుంబాల ఆర్థికాభివృద్ధికి బాటలు వేసిందని కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఎన్నికల హామీ ఆరు గ్యారెంటీల్లో భాగంగా మహాలక్షి ్మ పథకం కింద మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించిన నేపథ్యంలో గురువారం కొత్తగూడెం ఆర్టీసీ బస్టాండు ఆవరణలో '99 రోజుల ప్రజాపాలనప్రగతి ప్రణాళిక' సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ము ఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్ర ప్రభు త్వం ప్రవేశపెట్టిన ఈ పథకం మహిళల ఆర్థిక స్వావలంబన దిశగా గొప్ప అడుగు అని, నిత్యం కష్టపడే శ్రమశక్తికి ఇది వెన్నుదన్నుగా నిలు స్తుందని ఆయన కొనియాడారు. ఈ సౌకర్యం వల్ల మహిళలు తమ పనుల నిమిత్తం ప్రయాణించేటప్పుడు ఛార్జీల భారం తగ్గి, ఆ మొత్తాన్ని కుటుంబ అవసరాలకు వినియోగించు కుంటున్నారని తెలిపారు. ముఖ్యంగా ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో పనిచేస్తున్న మహిళా ఉద్యోగు లకు కూడా ఈ పథకం ఎంతగానో దోహద పడుతుందని, నిత్యం విధులకు వెళ్లే వారికి ఇది పెద్ద ఊరటనిస్తోందని ఆయన పేర్కొన్నారు. ప్రతి రోజూ రాష్ట్రవ్యాప్తంగా సుమారు 35 లక్షల మంది మహిళలు ఈ ఉచిత బస్సు సౌకర్యాన్ని వినియోగించుకుంటున్నారని వివరించారు.

ఇప్ప టి వరకు రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 290 కోట్ల జీరో ఛార్జీ టిక్కె ట్లు నమోద య్యాయని, దీని వల్ల మహిళలకు సుమారు రూ.10,000 కోట్ల మేర ప్రయాణ ఖర్చులు ఆదా అయ్యాయని వెల్ల డించారు. ఈ పథకం మహిళల్లో ఆత్మ విశ్వా సాన్ని నింపిందని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంత మహిళలకు మార్కె టింగ్, ఇతర ఉపాధి పను లకు వెళ్లేందుకు ఇది ఒక వరమని ఆయన పేర్కొన్నారు. ప్రజాపాలనలో భాగంగా ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా ప్రభుత్వం మరింత కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా ఉచిత ప్రయా ణాన్ని వినియోగించుకొని లబ్ధి పొందిన పలు వురు మహిళలను ఎమ్మెల్యే శాలువాలు, పూల మాలతో ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అంద జేశారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్, ఎంప్లా యీస్ యూని యన్ రాష్ట్ర నాయకులు కందుల భాస్కర్, వంగ వెంకట్, డిపో మేనేజర్ రాజ్యలక్ష్మి, డిప్యూటీ సూపరింటెండెంట్ విజయలక్ష్మి, సిబ్బంది వై.నా గేశ్వర్‌రావు, మోహన్‌రావు పాల్గొన్నారు.



## భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి చర్యలు

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**కూసుమంచి మండలంలో ఇంటిగ్రేటెడ్!!**

**భూ భారతి పోర్టల్ అమలు**

**ఖమ్మం ఏప్రిల్ 2, ప్రభాతవార్త**

భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, ఇందులో భాగంగా ప్రజలకు పారదర్శకంగా సులభతరమైన సేవలు అందించడానికి ల్యాండ్ సర్వే, రిజిస్ట్రేషన్ విభాగాలను ఒకే గొడుగు క్రిందకు తెస్తూ ఇంటిగ్రేటెడ్ భూ భారతి పోర్టల్ ను!!ప్రభుత్వం పైలట్ ప్రాజెక్ట్ క్రింద ఖమ్మం జిల్లాలోని కూసుమంచి మండలంలో ప్రవేశపెట్టిందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. తహసిల్దార్ కార్యాలయం వద్ద భూములు రిజిస్ట్రేషన్ చేసే సమయంలో సర్వే మ్యాప్ లు అందించే దిశగా ఇంటిగ్రేటెడ్ భూ భారతి పోర్టల్ రూపొందించామని అన్నారు. కూసుమంచి మండలంలో ఇక నుంచి రిజిస్ట్రేషన్ కోసం స్లాట్ బుకింగ్!!చేసుకుంటే ఆ వివరాలు సర్వేయర్ కు కూడా వెళ్తుందని అన్నారు.!! రైతులు ఇంటి వద్ద నుంచి కూడా స్లాట్ బుకింగ్ చేసుకునేలా పోర్టల్ తయారు చేశామని, రైతులు లాగిన్ కాగానే భూమి వివరాలు కనిపిస్తాయని, ఎన్ని ఎకరాలకు సర్వే కావాలో కోరితే అందుకు సంబంధించిన ఫీజు చెల్లించిన తర్వాత గ్రామంలోని లైసెన్స్ సర్వేయర్ లాగిన్ కు వెళ్తాయని, రెండు రోజుల్లో ఆ రైతు భూమికి ఆనుకొని ఉన్న రైతులకు నోటీసులు జారీ చేసి ఏడు రోజుల లోపు సర్వే పూర్తి చేస్తారని,!! ఈ వివరాలను సర్వేయర్ సిస్టంలో నమోదు చేశాక దరఖాస్తుదారుడైన రైతు సర్వే మ్యాప్ నకు యూనిక్, భూధార్ నెంబర్లు కేటాయిస్తారని భూభారతి పోర్టల్ లో కూడా వివరాలు నిక్షి ప్తమవుతాయని అన్నారు. సర్వే పూర్తయిన తర్వాత సర్వే మ్యాప్ జనరేట్ చేసి పోర్టల్ లో అప్లోడ్ చేస్తారని ఈ ప్రక్రియలు దరఖాస్తు రిజిస్ట్రేషన్ ప్రారంభమైనప్పటి నుంచి పూర్తి వరకు ప్రతి దశలో పౌరుల రిజిస్టర్ మొబైల్ నెంబర్ కు మెసేజ్ వస్తాయని తెలిపారు.!! పైలెట్ ప్రాజెక్టు క్రింద ముందుగా కూసుమంచి మండలంలో ఇంటిగ్రేటెడ్ భూభారతి పోర్టల్ అమలు చేస్తున్నామని ఇక్కడ వచ్చే ఫలితాల ఆధారంగా భవిష్యత్తులో మిగిలిన మండలాలకు దీనిని ప్రభుత్వం విస్తరిస్తుందని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## అటవీ హక్కుల ప్రాంతాలను పరిశీలించిన డీఎఫ్ఓ కృష్ణ గౌడ్

**అశ్వాపురం, ప్రభాతవార్త, ఏప్రిల్ 2**



అశ్వాపురం రేంజ్ పరిధిలోని కృష్ణసాగర్ బీట్‌లో అటవీ ప్రాంతాలను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్ ( డి ఎఫ్ ఓ ) కృష్ణ గౌడ్ గురువారం పరిశీలించారు. ఆయనతో పాటు మణుగూరు ఫారెస్ట్ డివిజన్ ఆఫీసర్ ( ఎఫ్ డి ఓ ) సయ్యద్ మక్సుద్, అశ్వాపురం ఇన్‌చార్జి రేంజర్ ఉపేందర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా అధికారులు అటవీ హక్కుల గుర్తింపు ప్రాంతాలు (రికగ్నిషన్ ఆఫ్ ఫారెస్ట్ రైట్స్ ఆర్ ఓ ఎఫ్ ఆర్), అటవీ సరిహద్దు నియంత్రణ రేఖలు (లైన్ ఆఫ్ కంట్రోల్ ), అలాగే అటవీ నియంత్రణ తనిఖీ కేంద్రాలు ఎఫ్‌సీసీ పాయింట్లు ను పరిశీలించారు.అటవీ భూముల పరిరక్షణ, గిరిజనులకు ఇచ్చే అటవీ హక్కుల అమలు, సరిహద్దుల స్పష్టత వంటి అంశాలపై అధికారులు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎఫ్ఓ కృష్ణ గౌడ్ మాట్లాడుతూ అటవీ ప్రాంతాల్లో అక్రమ కార్యకలాపాలను అరికట్టాలని, అటవీ హక్కుల అమలులో పారదర్శకత పాటించాలని అధికారులకు సూచించారు.ఈ తనిఖీలో స్థానిక అటవీ సిబ్బంది పాల్గొని తమ పరిధిలో జరుగుతున్న పనులపై వివరాలను అందజేశారు.

## ప్రజా పరిపాలన సభలు నిర్దిష్టమైన సమాచారంతో సభలు నడపాలి

**- ఎంఏ జబ్బార్ సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు..**



**ఖమ్మం టౌన్ ,ఏప్రిల్ 2 ,ప్రభాతవార్త :**

స్థానిక వన్ టౌన్ ప్రాంతం సిపిఎం పార్టీ వన్ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో 23,25,39,40,41,42, డివిజన్లో ప్రజా పరిపాలన సభలలో అనేక స్థానిక సంక్షేమ సమస్యలు వివరణ వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది. అదేవిధంగా నిశ్చిత్తమైన సమస్యలకి ప్రజల తరపున అధికారులను ప్రశ్నించడం జరిగింది. 23వ డివిజన్ లో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎంఏ జబ్బార్ మాట్లాడుతూ గతంలో చాలాసార్లు ప్రజా పరిపాలన దరఖాస్తులు స్వీకరించడం జరిగింది. ఆ సమస్యలు ఎంత మేరకు సమస్యల్ని పరిష్కారం చేశారు ఇప్పుడు ఎలా సమాధానం చెప్తారు ప్రజలకి అని అధికారులను నిలదీయడం జరిగింది. అదేవిధంగా గవర్నమెంట్ ఆఫీసులలోకి ప్రజలు వారి యొక్క సమస్యల కోసం వెళితే అధికారులు పట్టించుకోవడం లేదు కాగా పైగా పని పాట లేకుండా అనవసరంగా ఆఫీసుల చుట్టూ తిరుగుతున్నారు అని బాధ్యత రహితంగా మాట్లాడుతున్నారు రానున్న రోజుల్లో ఇవి సరిచేసుకోవాల్సిన అవసరం ఉందని చెప్పడం జరిగింది.సిపిఎం ఖమ్మం నగర వన్ టౌన్ కార్యదర్శి షేక్ నాగులు మీరా పలు డివిజన్లో మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రజలకి ఏమి చేయలేదు ఇప్పుడున్న గవర్నమెంట్ కూడా అదే విధంగా ఆరు పథకాలని అటుకెక్కిస్తున్నారు. గతంలో పేస్టు ఇందిరమ్మ ఇల్లు స్థలాలు మంజూరు చేశారు గ్రీన్ ఫీల్డ్ వాళ్ళ ఇళ్ల స్థలాలు పోయినాయి వారందరికీ న్యాయం చేయాలి. మూడు సంవత్సరాల నుంచి కొత్త పెన్షన్లు వృద్ధాప్య పెన్షన్లు మంజూరు చేయడం లేదు అదే విధంగా మహిళలకి 2500 భరోసా విద్యార్థులకి భరోసా ఇచ్చిన హామీలని ఇవ్వట్లేదు వెంటనే మంజూరు చేయాలని అధికారులను విన్నవించుకోవడం జరిగింది.స్థానిక సమస్యలపై కూడా ప్రశ్నించడం జరిగింది. ఎన్నోసార్లు మహిళలు సంక్షేమ పథకాల కోసం దరఖాస్తులు చేయగా ఎక్కడ కూడా న్యాయం జరగట్లేదని మహిళా సంఘం రాష్ట్ర నాయకులు మెహర్ నిషా బేగం చెప్పడం జరిగింది.. సిపిఎం నగర కమిటీ సభ్యులు కూరపాటి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజల కోసం ప్రజా పరిపాలన కోసం ప్రజలు కూలి నాలు చేసుకునేవారు పనులకు వెళ్లిన తర్వాతకి ముందస్తు సమాచారం లేకుండా గ్రామ సభలో ఎలా నడుపుతారని ఈ ప్రజా పరిణా సభలు విఫలం అయ్యాయని అధికారులను ప్రశ్నించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు డివిజన్ మండల నాయకులు శాఖ కార్యదర్శులు నాగిశెట్టి యాదగిరి, గట్టు గిరిధర్ ,దాసరి నాగేశ్వరరావు, జాల చిన్న ,సత్తెనపల్లి రాము, కూరపాటి సతీష్, షేక్ పా షా , రవికుమార్, ఎస్కె కాసిం, షేక్ సాహెబ్ హుస్సేన్ ,కుమార్, రాము, తదితరులు పాల్గొన్నారు..

## 36వ డివిజన్లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక సభ

**- ముఖ్యఅతిథిగా పాల్గొన్న కార్పొరేటర్ పసుమర్తి రామ్మోహన్**



**ప్రభాతవార్త గాంధీ చౌక్ ఏప్రిల్ 2:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గురువారం నాడు 36వ డివిజన్ వార్డులో సభ నిర్వహించడం జరిగింది. ఈ వార్డు సభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా 36వ డివిజన్ కార్పొరేటర్ పసుమర్తి రామ్మోహన్ రావు హాజరై మాట్లాడుతూ ఈ గ్రామ సభలో ప్రజల సమస్యలు, ప్రజల అవసరాలు, ప్రజలకు వంటగ్యాస్, మరియు పింఛన్లు, వస్తున్నాయా లేదా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. 36వ డివిజన్లో ఇందిరమ్మ ఇల్లు లేని వారికి ఇళ్ల స్థలాలు, వృద్ధాప్య పింఛన్లు, డ్రైనేజీ వ్యవస్థ, కరెంటు వీధిలైన్లు, పోల్స్, మధ్యతరగతి గోల్డ్ కార్మికుల, సమస్యలు ఎన్నో సంవత్సరాల నుంచి పెండింగ్లో ఉన్నాయని వాటిని పరిష్కరించాలని, అదే విధంగా పేదోడి కోరికలు నెరవేరలేదని కాబట్టి వెంటనే నెరవేర్చాలని ఈ వార్డు సభలో తీర్మానం చేశారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ ఎం పవన్ కుమార్, మరియు మున్సిపల్ వార్డ్ ఆఫీసర్ ఉపేందర్, ఎలక్ట్రికల్ ఏఈ క్రాంతి సింహ, లైన్ ఇన్స్పెక్టర్, అర్బన్ వి ఆర్ ఓ లవ్ కుమార్, మరియు అంగన వాడి టీచర్లు బి ఏ ఎల్ ఓ లు, మరియు డివిజన్ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని వారి సమస్యలను విన్నవించుకున్నారు. మున్సిపల్ సిబ్బంది, కార్మికులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు కార్పొరేటర్ పసుమర్తి రామ్మోహన్ రావు తెలియజేశారు.

## రోడ్డు భద్రత సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- చంద్రుగొండ ఎస్సై శివరామకృష్ణ**

**- మద్యం మత్తులో వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవు**



**చంద్రుగొండ ప్రభాతవార్త:**

ప్రతిరోజు సమాజంలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాలు అలాగే సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చంద్రుగొండ ఎస్సై శివరామకృష్ణ సూచించారు. గురువారం చంద్రుగొండ గ్రామ పంచాయతీ కార్యాలయంలో జరిగిన గ్రామ సభలో ఆయన పాల్గొని గ్రామస్తులకు రోడ్డు భద్రత, సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కొంతమంది యువకులు మద్యం మత్తులో రోడ్డు భద్రత నియమాలు పాటించకపోవడం వల్లే ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ఇటీవల జరుగుతున్న రోడ్డు ప్రమాదాలు ఎక్కువ శాతం మద్యం మత్తులో జరుగుతున్నాయన్నారు. దానికి ఉదాహరణ ఘటన కెవిఆర్ ట్రావెల్ బస్ యాక్సిడెంట్ అన్నారు. మద్యం మత్తు, ప్రజల నిరక్ష్యంల్ల వల్ల భారీ ప్రాణ నష్టం జరిగిందన్నారు. అలాగే ఫ్రీ మనీ కోసం సైబర్ నేరగాళ్లు మనకు సోషల్ మీడియాలో ద్వారా అనేక రకాల ఉత్పత్తులు చూపించి మన మైండ్ ను తప్పుదోవ పట్టిస్తూ ఆ ప్రోడక్ట్ ను కొనే విధంగా చేసి కొన్ని లింకులు పంపిస్తారని ఆ లింకులు క్లిక్ చేయడం ద్వారా మన బ్యాంకుల్లో ఉన్న డబ్బులను లూటీ చేసే అవకాశం ఉందన్నారు. అలాగే మీ బ్యాంకు ఎకౌంటు నెంబర్ ఇస్తే మా బంధువులు డబ్బులు ట్రాన్స్ఫర్ చేస్తారని. అందులో మీకు 10 పర్సెంట్ కమిషన్ ఇస్తామనంగానే ఎంతోమంది నమ్మి వారి అకౌంట్ నెంబర్లను ఇస్తున్నారని. అలా ఇచ్చిన వారందరూ ఈరోజు సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడి కటకటాల పాలు అయ్యారని గుర్తు చేశారు. ఈ ఘటన ఇటీవల మన మండలంలో కూడా జరిగిందని. కావున ప్రజలందరూ ఎప్పటికప్పుడు సైబర్ నేరాల పట్ల రోడ్డు భద్రత నియమాల పట్ల అవగాహన పెంచుకుంటూ ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ సంజీవరావు, ఎంపీడీవో బయ్యారపు అశోక్, మండల విద్యాశాఖ అధికారి సూరయ్య, సర్పంచ్ ఇస్లావత్ రుక్మిణి, ఉపసర్పంచ్ అంతటి రామకృష్ణ, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు అమరవాదికి శుభాకాంక్షలు తెలిపిన పెండ్యాల



**జూలూరుపాడు, ప్రభాతవార్త, ఏప్రిల్ 2:** తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షునిగా అమరవాది లక్ష్మీనారాయణ నూతనంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా గురువారం హైదరాబాద్ చింతల్ బస్తీలోని ఆర్యవైశ్య మహాసభ కార్యాలయంలో నూతన రాష్ట్ర అధ్యక్షుడు అమరవాది లక్ష్మీనారాయణను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్యవైశ్య మహాసభ గౌరవ అధ్యక్షులు పెండ్యాల విజయభాస్కర్ కలుసుకొని పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా విజయభాస్కర్ మాట్లాడుతూ గడచిన 12 సంవత్సరాల కాలంలో తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభలో ఆర్యవైశ్యుల సంక్షేమం కోసం అమరవాది ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించారని అన్నారు. భవిష్యత్తులో కూడా తెలంగాణ రాష్ట్రంలోని ఆర్యవైశ్యులందరినీ కలుపుకొని పోయి అందరికీ అభివృద్ధి ఫలాలు అందే విధంగా కృషి చేయాలని ఆకాంక్షించారు.

## ఇందిరమ్మ రాజ్యంలో సంక్షేమం, అభివృద్ధి

**- సీతారామ కెనాల్ ద్వారా సాగుకు గోదావరి నీళ్లు**

**- గూడు లేని ప్రతి పేదోనికి ఇల్లు మంజూరు**

**- పట్టా ఉన్న పోడు భూములకు బోర్లు, విద్యుత్**

**- వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్**

**జూలూరుపాడు, ప్రభాతవార్త, ఏప్రిల్ 2:**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని అనంతారం గ్రామ పంచాయతీలో గురువారం జరిగిన గ్రామసభకు వైరా శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం "ప్రజా పాలన, ప్రగతి ప్రణాళిక" అనే ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రభుత్వం రూపొందించిందని అన్నారు. ప్రతి పంచాయతీలో గ్రామసభలు నిర్వహించి, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా తెలుసుకొని పరిష్కరించేందుకు గ్రామ సభలు కీలక వేదికలుగా మారతున్నాయని అన్నారు. దీని ద్వారా అర్హులైన ప్రతి పేదవానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయి అన్నారు. అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి లక్ష ్యంగా ఇందిరమ్మ పాలన కొనసాగుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుంచే ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు కృషి చేస్తుందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణం చేసే విధంగా మహాలక్ష్మి ్మ పథకాన్ని తక్షణమే అమలు చేసిందని అన్నారు. దీంతోపాటు నిరుపేద కుటుంబాలకు గృహలక్ష్మీ ్మ పథకం కింద ఉచిత విద్యుత్ సైతం ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. రైతు భరోసా, రైతు భీమా, రుణమాఫీలను అమలు చేస్తూ మరోవైపు రైతాంగాన్ని కూడా ప్రభుత్వం ఆదుకుంటుందని అన్నారు. కళ్యాణ లక్ష్మి ్మ, షాదీ ముబారక్, ముఖ్యమంత్రి సహాయ ఈజి ద్వారా నిరుపేద కుటుంబాలను ఆపదలో ఆదుకోవడం జరుగుతుందని తెలిపారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో పదేళ్లపాటు పేదలకు ఇళ్లు చేయలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి గూడు లేని ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. త్వరలోనే రెండో విడత ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకున్న అని తెలిపారు. పోడు పట్టా ఉన్న భూములకు సాగునీటి వసతి లేక రైతులు పంటలు పండించేందుకు ఇబ్బంది పడుతున్న విషయాన్ని గమనించి ఉన్నతాధికారులతో మాట్లాడి నియోజకవర్గ వ్యాప్తంగా ఐదు వేల బోర్లు మంజూరు చేసిన ఘనత తనకే దక్కిందని అన్నారు. పోడు పట్టా ఉన్న భూములకు బోర్లతో పాటు విద్యుత్ సౌకర్యం కూడా కల్పించడం జరుగుతుందని తెలిపారు. అంతేగాక సీతారామ ప్రాజెక్టు కెనాల్ ద్వారా గోదావరి నీటిని అందించి ఈ ప్రాంత భూములను సస్యశ్యామలం చేసేందుకు పనిచేస్తారని అన్నారు. గత ప్రభుత్వం పథకాన్ని ప్రారంభించి వేల కోట్లు ఖర్చు చేసింది కానీ, లక్ష ్యం సాధించలేదని ఆలోచించారు. త్వరలోనే డిస్ట్రిబ్యూటరీ కాల్వ పనులను ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. సర్పంచ్ కొర్సా రమేష్ అధ్యక్షతన జరిగిన గ్రామసభలో జిల్లా పరిషత్ ముఖ్య కార్య నిర్వహణాధికారిణి నాగలక్ష్మి, తహశీల్దార్ శ్రీనివాస్, మండల అభివృద్ధి అధికారి తాళ్లూరి రవి, ఎంపీవో తులసీరామ్, మండల వ్యవసాయ అధికారి దీపక్ ఆనంద్, పీహెచ్సీ వైద్యులు వెంకటేశ్వర్లు, ఎఫ్ఆర్వో ప్రసాద్ రావు, పంచాయతీ కార్యదర్శి శైలజ, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు లేళ్ల వెంకటరెడ్డి, మండల అధ్యక్షుడు మంగీలాల్, దుద్దుకూరు మధుసూదన్ రావు, అల్లాడి నరసింహారావు, మల్లెల నాగేశ్వరరావు, సపావట్ నరేష్, దుద్దుకూరు సుమంత్, కొలిపాక వెంకటేశ్వర్లు, బానోతు హతీరామ్ పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## నేషనల్ ఆర్చరీ ఛాంపియన్ షిప్ లో విక్రాంత్ ప్రతిభ...

**- అభినందించిన కలెక్టర్ అంకిత్**

**కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త:** పాల్వంచలోని ఖేలో ఇండియా ఆర్చరీ సెంటర్కు చెందిన మేకల విక్రాంత్ (అండర్10 విభాగం) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గుంటూరులో గత నెల నిర్వహించిన "ఎన్టీపీసీ చెరుకూరి లెనిన్ వోల్గా మెమోరియల్ కిడ్స్" నేషనల్ ఆర్చరీ ఛాంపియన్ షిప్"లో ఇండియన్ రౌండ్ విభాగంలో పోటీ పడి, తన అద్భుత ప్రతిభతో మూడవ స్థానం దక్కించుకుని కాంస్య పతకాన్ని అందుకున్నాడు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ చిన్నారి విక్రాంత్ను, కోచ్ తానం కళ్యాణ్ ను అభినందించి, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆశీర్వదించారు. చిన్న వయసులోనే జాతీయ స్థాయిలో పతకం



సాధించడం గొప్ప విషయమని భవిష్యత్తులో అంతర్జాతీయ స్థాయిలో కూడా రాణించాలని పేర్కొన్నారు. విక్రాంత్ విజయంలో అతని కోచ్, తల్లిదండ్రులు, ఖేలో ఇండియా ఆర్చరీ సెంటర్ సిబ్బంది ఈ విజయానికి కీలక పాత్ర పోషించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల అధికారి పరంధామ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీల సాగులో ఉన్న భూములకు హక్కులు కల్పించాలి

**- జనాభా దామాషా ప్రకారం 20శాతం రిజర్వేషన్లు కల్పించండి**

**- ఏజెన్సీ ప్రాంత ఎస్సీలది ధర్మపోరాటం**

**- కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**

**కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త:** ఏజెన్సీ ప్రాంత ఎస్సీలది ధర్మపోరాటమని, దశాబ్దాలుగా సాగుతున్న వివక్షను అంతం చేసేందుకు రాజ్యాంగ హక్కుల అమలు కోసం ప్రతి ఒక్కరూ ఉద్యమించాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు పిలుపునిచ్చారు. గురువారం కొత్తగూడెం పట్టణంలో షెడ్యూల్ కులాల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ ర్యాలీ అనంతరం జరిగిన ధర్మ పోరాట సభలో ఆయన ప్రసంగిస్తూ... ఏజెన్సీ ప్రాంతాల్లో నివసిస్తున్న ఎస్సీలు సామాజికంగా, రాజకీయంగా తీవ్ర అన్యాయానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజనులకు లభిస్తున్న ఫలాలు గానీ, వారి హక్కులకు గానీ ఎలాంటి భంగం కలిగించకుండానే, అదే ప్రాంతంలో తరతరాలుగా జీవిస్తున్న ఎస్సీలకు న్యాయం జరగాలన్నదే తమ ప్రధాన డిమాండ్ అని స్పష్టం చేశారు. ఏజెన్సీ ప్రాంతాల్లో ఎస్టీలు, ఎస్సీలు అనాదిగా సోదరభావంతో కలిసి మెలిసి ఉంటున్నారని, వారి మధ్య చిచ్చు పెట్టకుండా ఇరువురికి సమానమైన హక్కులు కల్పించేలా పాలకులు తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఐదో షెడ్యూల్ సాకుతో ఎస్సీలకు కనీస రాజకీయ ప్రాతినిధ్యం



లేకుండా చేయడం సరికాదని, స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే వెసులుబాటు కల్పించాలన్నారు. అనాదిగా ఎస్సీల సాగులో ఉన్న భూములకు పట్టాలు ఇచ్చి హక్కులు కల్పించాలని, జనాభా ప్రాతిపదికన అన్ని రంగాల్లో 20 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని కోరారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా మాట్లాడుతూ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న బ్యాక్ లాగ్ పోస్టులను భర్తీ చేయకుండా నిరుద్యోగుల జీవితాలతో ప్రభుత్వం చెలగాటం ఆడవద్దని, అణగారిన వర్గాల అభివృద్ధికి బడ్జెట్లో ప్రత్యేక నిధులు కేటాయించాలని హితవు పలికారు. ఎన్నికల సమయంలో ప్రస్తుత ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఎస్సీలకు ఇచ్చిన హామీలు అమలుచేసి తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని సూచించారు. ఏజెన్సీ ఎస్సీల ఆత్మగౌరవం చాటేలా ఈ పోరాటాన్ని గ్రామ గ్రామానికి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. సభలో కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్, జేఏసీ నాయకులు బొమ్మెర శ్రీనివాస్, మద్దెల శివకుమార్, కుసపాటి శ్రీను, గుండా రమేష్, ఇనుముల వెంకటేశ్వర్లు, ఎనగంటి కృపాకర్, జిల్లా నాయకులు మీసాల రాములు, కొంకటి కృష్ణ, చిలుములగోపి కిరణ్, కర్లపూడి సుందర్ పాల్, సలిగంటి కొమరయ్య, ఎనగంటి శ్రీను, వేల్పుల భాస్కర్, ముచ్చ సుధాకర్, ఉండేటి దేవరాజు, కొప్పుల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## విజయలక్ష్మి నగర్‌లో జల మహోత్సవ కార్యక్రమం

**ఇల్లందు, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:** జలజీవన్ మిషన్ హర్ ఘర్ జల్ అనే కార్యక్రమం లో భాగంగా గురువారం విజయలక్ష్మి నగర్ గ్రామ పంచాయతీలో జల మహోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చందావత రమేష్ బాబు , మిషన్ భగీరథ డీఇ మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ఖర్చు పెట్టి ప్రజలకు మంచినీటి సౌకర్యం కోసం మిషన్ భగీరథ అందిస్తుందని ఇప్పటికప్పుడు మిషన్ భగీరథ ట్యాంకులను పరిశుభ్రం చేస్తూ నీళ్లు అందిస్తున్నామని అన్ని టెస్టులు చేసి రోజువారిగా నిలందిస్తున్నామని తెలిపారు. ముందుగా వాటర్ ట్యాంక్ దగ్గర నుండి ర్యాలీగా ప్రజలకు అవగాహన కల్పిస్తూ నినాదాలు చేస్తూ ర్యాలీ తీశారు అనంతరం ప్రజలకు



బోరు, మిషన్ భగీరథ, ఆర్ ఓ ఆర్ వాటర్ పై టెస్టింగ్ చేసి అవగాహన కల్పించారుఈ కార్యక్రమంలో ఏ ఈ లుబాలాజీ, చంద్రశేఖర్, పంచాయతీ సెక్రెటరీ రజనీకాంత్, ఉప్పసర్పంచ్ రేణుక వార్డు సభ్యులు సదా, రేణుక గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న పంట ను దళారుల అమ్మి రైతులు మోసపోవద్దు

**- కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య**

**టేకులపల్లి ఏప్రిల్ 2 ప్రభాతవార్త :** టేకులపల్లి మండలం బేతంపూడి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవానికి ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య హాజరై మొక్కజొన్న కొనుగోలును ప్రారంభించడం జరిగినది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళారుల చేతులలో రైతులు మోసపోవద్దు,రైతుల సంక్షేమమే ప్రజా ప్రభుత్వం యొక్క ముఖ్య ఏజండా, రైతులకు మద్దతు ధర ఇవ్వకుండా ప్రజలను మోసం చేసే దళారులపై అధికారులు కఠిన చర్యలు తీసుకొని వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి వాటిని అరికట్టే విధంగా చూడాలి అని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు .ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరం సురేందర్,



ఎంపీడీఓ మల్లీశ్వరి , సీనియర్ అసిస్టెంట్ రిజిస్టర్ రాజేష్,మండల ఏవో అన్నపూర్ణ , ఆత్మ కమిటీ చైర్మన్ బోడ మంగీలాల్ నాయక్ , టేకులపల్లి సర్పంచ్ బోడా బాలు నాయక్,సొసైటీ డైరెక్టర్లు, సీతఓ చారీ, దాస్ తండా సర్పంచ్ చందర్ సింగ్ రాథోడ్, పెగళ్లపాడు సర్పంచ్ కోరం హనుమంతు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భూక్యా దేవా నాయక్,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈది గణేష్, రెడ్యానాయక్, పోశాలు, సంజయ్,మధురెడ్డి,భూక్యా సర్దార్,సుధీప్, తదితరులు పాల్గొన్నారు.

## అంతర్గత రహదారులను సిసి రోడ్లుగా మార్చడమే ప్రభుత్వ లక్ష్యం

**బోనకల్, ప్రభాతవార్త:** గ్రామాల్లో అపరిష్కృతంగా ఉన్న అంతర్గత



రహదారులను సిసి రోడ్లుగా మార్చడమే లక్ష్యంగా ప్రభుత్వం కోట్లాది రూపాయల నిధులను కేటాయిస్తుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కోటా రాంబాబు, సర్పంచ్ పిల్లల మర్రి నాగేశ్వరరావు అన్నారు. మండలంలోని ముష్టికుంట్ల గ్రామంలో గురువారం ఎంపీ రామ్ సహాయం రఘురాం రెడ్డి నిధులతో నిర్మించనున్న సిసి రోడ్డుకు వారు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలకు ఎంపీ కోటా నుండి సిసి రోడ్ల కు నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా మధిర నియోజకవర్గం అభివృద్ధి పథంలో ఉరుకులు పెట్టిస్తున్న డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కు నియోజకవర్గ ప్రజలు రుణపడి ఉంటారన్నారు. అంతర్గత రహదాలతో పాటు గ్రామాలకు ఉన్న లింకు రహదాలను కూడా బీటీ రోడ్లుగా మార్చుతున్న ఘనత రాష్ట్ర ప్రభుత్వానికి దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో టెలికం అడ్వైజరీ కమిటీ డైరెక్టర్ ఉమ్మినేని కృష్ణ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బంధం నాగేశ్వరరావు. మధిర మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బంధం శ్రీనివాసరావు ఉప సర్పంచ్ అమరే సీతయ్య. గ్రామ శాఖ అధ్యక్షులు బోయినపల్లి వెంకటేశ్వర్లు. బోయినపల్లి మురళి. బండి వెంకటేశ్వర్లు. సైదా నాయక్. కస్నీటి సురేష్. హుస్సేన్ వార్డు సభ్యులు షేక్ షాన్ పాషా నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరు గ్యారెంటీల కొరకు ఇంటింటికి సిపిఐ

**బోనకల్, ప్రభాతవార్త:** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా బోనకల్లు మండల సమితి ఆధ్వర్యంలో సిపిఐ ఇంటింటి కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు చిరునవ్వుల క్రాస్ రోడ్ లో తిరగడం జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఐ బోనకల్లు



మండల కార్యదర్శి యంగల ఆనందరావు మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చినటువంటి ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని తక్షణమే బోనకల్ మండల కేంద్రంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని రెండువేల పెన్షన్ నుంచి 4 వేల పెన్షన్లు ఇవ్వాలని గ్రామంలో ఉన్నటువంటి మౌలిక సమస్యలు పరిష్కారం చేయాలని వృద్ధాప్య వితంతు పెన్షన్లు తక్షణమే ఇవ్వాలని వేసవి కాలంలో తాగునీరు సాగునీరు అందించాలని ప్రభుత్వ అధికారులు అలసత్వం వహించకుండా తక్షణమే మౌలిక సమస్యలు పరిష్కరించే వైపున అధికారులు పనిచేయాలని గ్రామాల్లో పారిశుద్ధ సమస్యలు అనేకచోట్ల కొట్టుమిట్లాడుతున్న ఉన్నాయని ప్రభుత్వం తక్షణం తగు చర్యలు తీసుకొని పలు సమస్యలను పరిష్కారం వైపున పనిచేయాలని గ్రామాల్లో అనేకచోట్ల అనేకమ సమస్యలు ఉన్న ఆ సమస్యల పరిష్కరించడంలో పాలకులు సిద్ధ శుద్ధి చూపాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు గుంపులు జయరాజు సోంపల్లి వంశీ వడ్డెబోయిన వంశీ దారిపల్లి కోటి జాలాది రవికుమార్ దారగానే సరోజిన మల్లాది వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## బోనకల్‌లో ఘనంగా శోభాయా

**బోనకల్, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని బోనకల్ గ్రామంలో హిందూ బంధువుల ఐక్యతతో శోభాయాత్రను ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని శివాలయం నుంచి ప్రారంభమైన ఈ యాత్ర సాయిబాబా గుడి వద్ద ఆంజనేయ స్వామి విగ్రహం వరకు భక్తి శ్రద్ధలతో కొనసాగింది.



ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని భజనలు, నినాదాలతో ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టించారు. శోభాయాత్ర హిందూ పండుగలలో భక్తి, ఐక్యత మరియు సాంస్కృతిక వారసత్వాన్ని ప్రతిబింబించే ముఖ్యమైన కార్యక్రమంగా నిలిచింది. ముఖ్యంగా శ్రీరామ నవమి, హనుమాన్ జయంతి వంటి సందర్భాల్లో నిర్వహించే ఈ యాత్రలు ధర్మ ప్రచారం, సామాజిక సామరస్యం మరియు భగవంతుని పట్ల కృతజ్ఞతను తెలియజేస్తాయి. ఈ సందర్భంగా భక్తులు తమ భక్తి, విశ్వాసాలను బహిరంగంగా వ్యక్తపరచడంతో పాటు, హిందూ సంప్రదాయాలను తదుపరి తరాలకు అందించాల్సిన అవసరాన్ని వివరించారు. వేలాది మంది ఒకే చోట చేరి ప్రార్థనలు చేయడం ద్వారా సమాజంలో ఐక్యత, సోదరభావం మరింత బలపడుతుందని పేర్కొన్నారు.

## లాల్య తండా గ్రామసభలో అధికారులకు సమస్యలను విన్నవించిన సిపిఎం నాయకులు

కామేపల్లి, ఏప్రిల్ 2 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం లాల్య తండా గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ మాలోత్ సౌజన్య అధ్యక్షతన గురువారం నిర్వహించిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక గ్రామ సభ లో సిపిఎం పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో స్పెషల్ ఆఫీసర్ ఎం.వెంకట రామారావు,కు సమస్యలతో కూడిన వినతి పత్రంను అందజేశారు.ఈ సంద ర్భంగా సిపిఎం డివిజన్



కమిటీ సభ్యులు, వార్డు మెంబర్ బాదావత్ శ్రీను,లావుడి యా రామ మాట్లాడుతూ గ్రామంలో అనే క సమస్యలు ఉన్నాయని వారు అధికా రుల దృష్టికి తీసుకువచ్చి వాటిని పరిష్క రించాలని కోరారు.సమస్యల పరిష్కారం కొరకు సభలో తీర్మానం చేయించారు.శీత ల భవాని దగ్గర నుండి చింతల బోడు వరకు,లాల్య తండా ఆర్ అండ్ బి రోడ్డు నుండి కెవి బంజర వరకు రోడ్లు నిర్మిం చాలని కోరారు.రైతులు నిత్యం వ్యవసా య పనులకు వెళ్లే రహదారులని ఈ రహ దారులను ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా నిర్మిం చాలని డిమాండ్ చేశారు.ఆంజనేయస్వా మి గుడి నుండి మంగళగండి చెరువు వ రకు రోడ్డు నిర్మించాలని కోరారు.రైతులకు 20 శాతం బ్యాంకు రుణాలు మాఫీ అ య్యాయని 80 శాతం రైతుల రుణాలు మాఫీ కాక ఇబ్బందులు పడుతున్నారనితెలిపారు.రైతుబంధు పట్టా పాస్ పుస్త కం ప్రకారం తక్షణమే ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఇంటి అవసరాల నిమిత్తం చేలల నుండి గులకరాళ్ల తీసుకొచ్చే వారిపై కూ డా ఫారెస్ట్ అధికారులు కేసులు పెడుతు న్నారని వాటిని అరికట్టాలని డిమాండ్ చేశారు.మద్దులపల్లి పెద్ద చెరువులో, మం గళగండి చెరువులో లాల్య తండాకు చేప ల సొసైటీలో అవకాశం కల్పించాలని,అ ర్హులైన వారందరికీ పెన్షన్ కొత్త పెన్షన్లు, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలనికోరారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో రాకముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్ర మంలో సిపిఎం నాయకులు లావుడియా రవి,అజ్మీర నవీన్,గ్రామస్తులు తదితరు లు పాల్గొని సమస్యలతో కూడిన వినతిప త్రాన్ని అధికారులకు అందజేయడం జరి గింది.

## సంక్షేమ పథకాలు అర్హత గల ప్రతి ఇంటికి చేరటమే ప్రభుత్వ లక్ష్యం

**నెమలిపురి ప్రజాపాలన గ్రామసభలో సర్పంచ్ భూక్య బలరాం నాయక్**

కామేపల్లి, ఏప్రిల్ 2 ప్రభాతవార్త:

ప్రజాపాలన ద్వారా ప్రభుత్వ పథకాల అమలులో ప్రజల భాగస్వామ్యం పెరిగిం దని నెమలిపురి సర్పంచ్ భూక్య బలరాం నాయక్ అన్నారు.కామేపల్లి



మండలం నెమలిపురి పంచాయతీ కార్యాలయంలో గురువారం ఖిప్రజాపాలనప్రగతి ప్రణాళికఖి గ్రామసభ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన పథకాలపై ప్రజలతో చర్చించి, లబ్ధిదారుల అభిప్రాయాలు సేకరించారు. సంక్షేమ పథకాలు అర్హత కలిగిన ప్రతి ఇంటికి చేరడమే ప్రభుత్వ లక్ష్యం అన్నా రు.ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్, పంచాయతీ కార్యదర్శి పి.రాజేందర్,ఉపాధ్యాయుల గుడిపూడి శ్రీనివాసరావు, దీవెల కోటేశ్వరరావు, వెంకన్న,మిషన్ భగీరథ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే

గూడూరు, ఏప్రిల్ 2, ప్రభాతవార్త

పిఏసిఎస్ ఆధ్వర్యంలో గూడూరులో ఏర్పాటు చేసిన మొక్కజొన్నల కొనుగోలు కేంద్రాన్ని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రైతులకు పెద్దపీట వేస్తూ పండించిన పంటకు గిట్టుబాటు ధరతో పాటు బోనస్ ను, రైతు భరోసా సాయాన్ని అందిస్తున్నదని, రైతు సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేస్తున్నదని అన్నారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## ఆంజనేయస్వామి ఆలయంలో కందాళ పూజలు

కూసుమంచి, ఏప్రిల్ 2 (ప్రభాతవార్త) :

గైగోళ్లపల్లి గ్రామపంచాయతీ హట్యాతండాలో శ్రీ ఆంజనేయస్వామి



ఆలయాన్ని పాలేరు మాజీ శాసన సభ్యుడు కందాళ ఉపేందర్ రెడ్డి సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయం దినదినాభివృద్ధి చెందాలని, ప్రతిఒక్కరు భక్తిభావంతో ఉండాలని కోరారు. అనంతరం ఆలయకమిటీ ఆధ్వర్యంలో తేనీటి విందు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బాధవత్ సైదులు, అనూష, గ్రామ బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## గట్టుసింగారంలో గ్రామసభ విజయవంతం..

కూసుమంచి, ఏప్రిల్ 2(ప్రభాతవార్త) :

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99రోజుల కార్యక్రమంలో భాగంగా కూసుమంచి మండలంలోని గట్టుసింగారం గ్రామంలో గురువారం



నిర్వహించిన గ్రామసభ విజయవంతం అయినట్లు పంచాయతీ కార్యదర్శి సాలె ఉపేందర్ తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మేడేపల్లి విజయ అధ్యక్షతన నిర్వహించిన గ్రామసభలో ప్రభుత్వం నుంచి అందిస్తున్న సంక్షేమ పథకాల లబ్ధిదారుల జాబితా చదివి వినిపించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతిఒక్కరికీ అందించేందుకు సంకల్పంతో పనిచేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారితో పాటు పాలకవర్గంనుంచి వైస్ సర్పంచ్ శీలం జానయ్య, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## భూధార్ కార్డు కోసం భూముల సర్వే

**రిజిస్ట్రేషన్ సమయంలోనే సర్వే మ్యాపు జత**

**మండలంలో నేటి నుండి అమలుకు శ్రీకారం**

కూసుమంచి, ఏప్రిల్ 2 (ప్రభాతవార్త) :

రాష్ట్రంలో ఇంటిగ్రేటెడ్ భూభారతి చట్టం అమలు చేసేందుకు కూసుమంచి మండలంను పైలెట్ ప్రాజెక్టు క్రింద ఎంపిక చేశారని తహశీల్దారు సైదులు తెలిపారు. గురువారం సర్వే పూర్తయిన తర్వాత సర్వే మ్యాప్ జనరేట్ చేసి భూభారతి పోర్టల్లో అప్లోడ్ చేస్తారని తెలిపారు. ఈ ప్రక్రియలో రిజిస్ట్రేషన్ దరఖాస్తు ప్రారంభమైనప్పటి నుంచి పూర్తయ్యేవరకు ప్రతి దశలో రిజిస్టర్డ్ మొబైల్ నెంబర్ ఎస్ఎంఎస్ అలర్ట్స్ పంపిస్తారని చెప్పారు. భూభారతి చట్టంలో పేర్కొన్న విధంగా వ్యవసాయ భూములకు సంబంధించి క్రయ, విక్రయ దారులకు ఇబ్బంది లేకుండా రిజిస్ట్రేషన్ సమయంలో సర్వే మ్యాపును జతపరిచే నిబంధనను అమలు చేస్తున్నామని తెలిపారు. ఇక్కడ ప్రతి సర్వే మ్యాప్ (ఎల్పీఎం) యూనిక్ నెంబర్తోపాటు ప్రతి సర్వే నెంబర్ కు ఆధార్ నెంబర్ మాదిరిగానే భూధార్ నెంబర్ కూడా ఇస్తామని వెల్లడించారు. రైతులు దరఖాస్తు చేసుకున్న తర్వాత సర్వే నిర్వహించడానికి అవసరమైన 16 మంది సర్వేయర్లను ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐలు రాము, జ్యోతి, సర్వేయర్ వెంకటేశ్వర్లు, ఇతర సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా నాయుడు చెన్నారావు మూడో వర్ధంతి

దమ్మపేట రూరల్ ఏప్రిల్ 2 ప్రభాతవార్త :

దమ్మపేట తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు, మాజీ సొసైటీ



ఉపాధ్యక్షులు నాయుడు చెన్నారావు మూడో వర్ధంతిని తెలుగుదేశం పార్టీ నాయకులు గురువారం ఘనంగా నిర్వహించారు. ముందుగా నాయుడు చెన్నారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ నాయుడు చెన్నారావు బడుగు బలహీన వర్గాల నాయకుడని వారి లేని లోటు తీర్చలేనిదని, చెన్నారావు పేద, మధ్యతరగతి, కుటుంబాలకు చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఎండి వలి పాషా, నాయుడు వీరస్వామి, నాయుడు సుబ్బారావు, బంధం శ్రీనివాసరావు, పానుగంటి చిట్టిబాబు, చిర్ర ధర్మారావు, నాయుడు బాబురావు, వార్డు నెంబర్ ఉయ్యాల లక్ష్మీ మ్మనారాయణ, మోలాలి తదితరులు పాల్గొన్నారు.

## పంటకు గిట్టుబాటు ధర ఎక్కడ?

కేసముద్రం, ఏప్రిల్ 2, ప్రభాతవార్త

రైతులు కష్టపడి అప్పులు తెచ్చి పండించిన పంటను మార్కెట్లో అమ్ముదామంటే దానికి ఒక రేటు. అహర్నిశలు కష్టపడి రైతులు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పంటలు పండించే క్రమంలో అకాల వర్షాలతో పంటలు నీటిపాలై అప్పుల కొరలలో చిక్కుకుంటున్నారు. రైతు కష్టం ఎవరు పట్టించుకోక పోవడం వల్ల తాను పండించిన ధాన్యానికి మాత్రం ఎలాంటి హక్కులు లేకుండా పోయింది. మార్కెట్లలో అమ్మే సరుకులకు మాత్రం ఒక్కొక్క వస్తువుకు ఒక్కొక్క రేటు ఉంటున్న రైతు కష్టపడి తాను పండించిన పంటకు మాత్రం రేటు నిర్ణయించే హక్కు లేకుండా పోయింది. ఇక నష్టపరిహారాల విషయానికొస్తే గత వానకాలం మండలంలో అకాల వర్షాలతో నష్టపోయిన 2010 ఎకరాలకు ఎకరానికి పదివేల చొప్పున అందాల్సిన రూ. 3 కోట్ల నష్టపరిహారం రైతులకు ఇంతవరకు అందలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంటలు చేతికి అందే సమయంలో అకాల వర్షాలతో నష్టపోయే పంటలకు భీమా సౌకర్యం కల్పించాల్సిన బాధ్యత, నష్టపరిహారం ఇచ్చి రైతులను ఆదుకోవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉంది. రైతుకు నష్టం జరిగితే ప్రభుత్వాలు ఎందుకు స్పందించడం లేదో అర్థం కాదు. పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక అప్పుల పాలై ఎంతో మంది రైతులు ఆత్మహత్యల పాలవుతున్నారు. రైతు పండించిన పంటకు తప్పనిసరిగా ఒక నిబద్ధతతో కూడిన రేటు ఉండాలని రైతులు కోరుకుంటున్నారు. దీనికి తోడు కొనుగోలు కేంద్రాల వద్ద కూడా రైతులకు ఇబ్బందులు తప్పడం లేదు. మొక్కజొన్న పంట కొనుగోలు కేంద్రం తీసుకువెళ్తే తేమశాతం పేరుతో కాంటాలు కాక, మళ్లీ ఒకవేళ ఆరబెడితే అకాల వర్షం భయంతో దళారులకు తక్కువ ధరకు అమ్ముకుంటున్నారు. ఇది అదునుగా దళారులు సొమ్ము చేసుకుంటున్నారు. ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించిన అప్పులు తీరక రైతుల ఆత్మహత్యలు మాత్రం తప్పడం లేదు. ఇలాంటి పరిస్థితులలో రైతులకు ప్రభుత్వాలు పెద్దపీట వేయకుంటే భవిష్యత్తులో వ్యవసాయం చేసేవాడే కరువైతాడు. రైతులు పండించే పంటలకు గిట్టుబాటు ధరలు రాక సమయానికి పెట్టుబడులు అందక దిక్కుతోచని పరిస్థితిలో కొట్టుమిట్టాడుతున్నప్పటికీ తాను నమ్ముకున్న వ్యవసాయాన్ని మాత్రం ఆపడం లేదు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వాలు రైతులను కాపాడుకుంటూ గిట్టుబాటు ధరలు కల్పిస్తూ రైతులను ఆదుకోవాల్సి న అవసరం ఎంతైనా ఉంది.

## ఆదివాసీ కుటుంబానికి అండగా నిలిచిన ఏ టీ ఎఫ్

కొత్తగూడ ఏప్రిల్ 02 ప్రభాత వార్త :

మండలంలోని దుర్గారం గ్రామానికి చెందిన చిడం రమేష్ ఆదిలక్ష్మి దంపతుల కుమార్తె చిడం హాసిని ఇటీవల అనారోగ్య కారణాలతో మరణించడం జరిగింది అందువలన ఆ బీద కుటుంబానికి చేదోడు వాదో డుగా ఉండడం కొరకు దశ దిన కర్మలకు గాను ఒక క్వింటా బియ్యం, 18 కి లోల మంచి నూనె పీపాను వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన ఆదివాసీ టీచర్స్ ఫెడరేషన్ మహబూబాబాద్ జిల్లా శాఖ అధ్యక్షులు సిద్దబోయిన బిక్షం, ఏ టి యఫ్ జిల్లా కార్యదర్శి గట్టి సమ్మయ్య, టి జి తుడుందెబ్బ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆగబోయిన రవి, మరియు వన ప్రేమి డాక్టర్ పులుసం సాంబయ్య వున్నారు